ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 353 పేజీలు: 14 వెల: 6.50

ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష 5లో

శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత



# ట్రంప్ 2.0 పట్టాభిషేకం

సోమవారం కేపిటల్ రొటుండాలో పదవీ ప్రమాణం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

### అమెరికా 47వ అధ్యక్షుడుగా పదవీప్రమాణం చేసిన ట్రంప్

### ఆయనతో ప్రమాణం చేయించిన సుప్రీం చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్

### ఉపాధ్యక్షుడుగా జెడివాన్స్ ప్రమాణం

### కేపిటల్ రొటుండాలో అట్టహాసంగా జరిగిన వేడుకకు హాజరైన మాజీ అధ్యక్షులు ఒబామా, క్లింటన్, జార్జిబుష్, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్ బర్గ్ తదితరులు

### భారత్ తరపున హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్‌డీసీ, జనవరి 20:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. డొనాల్డ్‌జాన్ ట్రంప్ అనునేను అమెరికా రాజ్యాంగం పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తానని, రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలను పాటిస్తూ అమలుకు చిత్తశుద్ధితోపనిచేస్తానంటూ తన ప్రమాణాన్ని చదివారు. అమెరికా సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్ట్రంప్ చేత ప్రమాణం చేయించారు. ఎడమచేతిని పైకి ఎత్తిచూపుతూ మరో చేతిని బైబిల్‌గ్రంథంపై ఉంచి ట్రంప్ తన ప్రమాణం కొనసాగించారు. 1861లో అబ్రహం లింకన్‌ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలోపట్టుకుని ట్రంప్ ప్రమాణస్వీకారంచేసి బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుప్రకటించారు. అంతకు ముందు ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌చేత సుప్రీం చీఫ్‌జస్టిస్‌ప్రమాణంచేసారు. క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో క్రిక్కిరిసిన అతిథులమధ్య డొనాల్డ్‌ట్రంప్‌ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో దేశవిదేశాలనుంచి వచ్చిన అతిథులు, సెనేటర్లు, రిపబ్లికన్ ప్రతినిధులు మొత్తం హాజరు అయ్యారు. అంతకుముందు సాంప్రదాయబద్ధంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసేందుకు శ్వేతసౌధానికి వెళ్లిన ట్రంప్‌కు బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. తేనీటివిందు అనంతరం వాషింగ్టన్‌డీసిలోని క్యాపిటల్‌హిల్ రోటుండా ఇండోర్‌కు ఒకే వాహనంలో బయలుదేరివెళ్లారు. ఈ కార్య క్రమంలో పలువురు మాజీ అధ్యక్షులు సతీసమేతంగా వచ్చారు. బిల్‌క్లింటన్,

>>2

## అమెరికాలో ఇక స్వర్ణయుగం

### 'అమెరికా ఫస్ట్' అనేదే మా నినాదం

### అక్రమ వలసదారుల కట్టడికి మెక్సికో సరిహద్దులో అత్యవసర పరిస్థితి

### అధ్యక్షునిగా తొలి ప్రసంగంలో ట్రంప్

**వాషింగ్టన్‌డీసి, జనవరి 20:** అమెరికాలో స్వర్ణయుగం మళ్లీప్రారంభం అయిందని, చరిత్రలో ఈరోజు ఎంతో ముఖ్యమైనదని ప్రజలకు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే

>>2



## భారీగా ఐపిఎస్‌ల బదలీ



### ఎపి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా ఆర్కే మీనా

### శాంతిభద్రతల అదనపు డిజిగా ఎన్. మధుసూదన్ రెడ్డి

### ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా పాల్‌రాజు, ఎపిఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రాజ్‌కుమారి నియామకం

### గ్రేహౌండ్స్ డిజిగా బాబ్జీ, ఎసిబి డైరెక్టర్‌గా రాజ్యలక్ష్మి

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదలీ చేసింది. మొత్తం 27 మంది ఐపిఎస్ అధికారులను బదలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మన్‌గా ఆర్కే మీనాను నియమించారు. శాంతి భద్రతల అదనపు డిజిగా ఎన్. మధుసూధన్ రెడ్డిని బదలీ చేశారు. ఆపరేషన్స్ ఐజిపిగా సిహెచ్ శ్రీకాంత్‌ను నియమించారు. ఆయనకు టెక్నికల్ సర్వీసెస్ ఐజిపిగా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా పాలరాజు, ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రాజ్ కుమారిని నియమించారు. ఇక తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్, కాకినాడ ఎస్పీగా బింధు మాధవ్, ఎర్రచందనం యాంటి టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడిని బదలీ చేశారు. మరోవైపు ఇటీవల తిరుపతిలో వైకుంఠ ద్వారా దర్శనం టోకెన్ల జారీ ముందు తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులు మరణించారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఎస్పీపై బదలీ వేటు పడింది. దాంతో సుబ్బారాయుడుని ఎర్రచందనం

>>2

# ఎపి అభివృద్ధికి కదలండి

### జ్యూరిచ్‌లోని ప్రవాసాంధ్రులను కోరిన సిఎం చంద్రబాబు

### దావోస్ వెళ్తూ జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో దిగిన సిఎం బృందం

### విమానాశ్రయంలోనే తెలంగాణ సిఎం, మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ

### రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపై చర్చించిన సిఎం చంద్రబాబు, సిఎం రేవంత్



సోమవారం జ్యూరిచ్ విమానాశ్రయంలో తెలుగు ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేష్, శ్రీధర్‌బాబు తదితరులు

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** 'బ్రాండ్ ఎపి ప్రమోషన్' నినాదంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారుల బృందం జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడ వారికి యూరప్ టిడిపి ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే విమానాశ్రయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై వారి మధ్య చర్చ జరిగింది. అనంతరం చంద్రబాబు బృందం విమానాశ్రయం నుంచి హిల్టర్ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. అనంతరం పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. తరువాత తెలుగు కమ్యూనిటీ వారితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో సిఎం పాల్గొననున్నారు. నాలుగు రోజుల పాటు చంద్రబాబు విదేశీ పర్యటన సాగనుంది.

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిఎం పర్యటన సాగనుంది. ఇప్పటికే ఏపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గూగుల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. కాసేపట్లో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం బృందం సమావేశం కానుంది. అనంతరం తెలుగువారితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్‌కి చంద్రబాబు వెళ్లనున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం, రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను తెలియజేయడంతో పాటు ఇటీవల తీసుకొచ్చిన పాలసీలను దావోస్ వేదికగా తెలియజేయాలని సిఎం భావించారు. అందులో భాగంగానే వరుస సమావేశాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రోజుకు సుమారు పది సమావేశాల్లో మాట్లాడే విధంగా షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. సోమవారం రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి మిట్టల్‌తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్‌కు చేరుకుంటారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్,

>>2

## కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి విస్తీర్ణం కుదింపు

### కేంద్రంతో అత్యవసర చర్చలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానికి అనుసంధానం చేసేందుకు నిర్దేశించిన రోడ్డును కుదించేందుకు జాతీయ రహదారి తాజాగా నిర్ణయం తీసుకుంది.ఒక రకంగా ఇది ఎపి ప్రభుత్వానికి షాక్ లాంటి నిర్ణయం. దీంతో ఎపి ప్రభుత్వం ఈ రహదారి విషయంలో కేంద్రంతో అత్యవసర సంప్రదింపులు ప్రారంభించింది. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిని 380.58 కి.మీ.మేర రెండు దశల్లో విస్తరించనున్నారు. ఇది నాలుగు, ఆరువరుసలుగా ఉంటుంది. తొలి దశలో కత్తిపూడి నుంచి మచిలీపట్నం బైపాస్ వరకు 229 కి.మీ. మేర విస్తరించనున్నారు. ఇందుకు సంబంధించిన డిపిఆర్ తయారీకి సలహా సంస్థ ఎంపిక కోసం ఇటీవల టెండర్లు సైతం పిలిచారు. తర్వాత రెండో దశలో మచిలీపట్నం నుంచి ఒంగోలు (త్రోవగుంట) వరకూ హైవే నిర్మించేందుకు టెండర్లు పిలవాలని భావించారు. అయితే మొత్తం ఒకేసారి రహదారికి సంబంధించిన డిపిఆర్ సిద్ధం చేయించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా ఆదేశాలిచ్చింది. దీంతో ఇప్పటికేపిలిచిన టెండరులో మార్పులు చేసి మొత్తం 380.58 కి.మీ.ల డిపిఆర్‌కు టెండరు ఆహ్వానించారు. ఈ నెల 30 వరకు బిడ్ల దాఖలుకు గడువిచ్చారు.బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం హార్బర్ నుంచి గుంటూరు వరకు నిర్మించాల్సిన హైవేలో కోతపెట్టేందుకు ఎన్‌హెచ్ఏఐ ప్రయత్నిస్తోంది. నిజాంపట్నం నుంచి గుంటూరు వద్ద కోల్‌కతా చెన్నై జాతీయరహదారి వరకు నిర్మించాల్సి ఉన్న హైవేను కేవలం చందోలు వద్ద కత్తిపూడి ఒంగోలు హైవేకి కలిపితే చాలనే కొత్త ప్రతిపాదన తెర మీదకు తెచ్చింది. దీనివల్ల నిజాంపట్నం హార్బర్‌కు కీలకమైన కోల్‌కతా చెన్నైహైవేతో లింక్ ఉండదు. అలాగే రాజధాని అమరావతికీ అనుసం

>>2



### గ్రామ పంచాయతీల క్లస్టర్ వ్యవస్థకు

# కొత్త రూపు

### ఆదాయ ప్రాతిపదికతో పాటు జనాభాను జోడించి కొత్త గ్రేడ్లు

### సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూస్తామని, ఇందుకోసం స్థిరమైన కార్యచరణతో వ్యవహరిస్తామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయంలో సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రి నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా

>>2

# వాట్సప్ గవర్నెన్స్ త్వరలో అమలు



### జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సహా అన్నిరకాల సమాచారం వాట్సప్ ద్వారానే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా ప్రజలకు త్వరలోనే జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సదపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కసరత్తులో భాగంగా ఈ నెలలోనే తెనాలీలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సేవలు కల్పించే ప్రక్రియపైన సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీలో

>>2



# సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

### మృతురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు

### కోల్‌కతా హత్యాచారం కేసులో నిందితునికి ఉరిశిక్ష వేయాలి పలువురి డిమాండ్

### అత్యంత అరుదైన కేసు కానందున జీవిత ఖైదుమాత్రమే విధిస్తున్నట్లు తెలిపిన జడ్జి

**కోల్‌కత్తా, జనవరి 20:** నగరంలోని రాధాగోవింద్‌కర్ ఆసుపత్రిలో గత ఏడాది జరిగిన పిజి వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసులో ఏకైక నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్‌కు స్థానికకోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రానందున నిందితుడికి మరణ

>>2

## చట్ట సభలు మెరుగుపడాలి

### పాట్నాలో జరిగిన సమావేశంలో లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా

**పాట్నా, జనవరి20:** శాసనసభల సమావేశాల సంఖ్య తగ్గుతుండడం పట్ల లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా స్పీకర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. బిహార్‌లోని పాట్నాలో సోమవారం 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ శాసనసభ తన పూర్తి ఐదు సంవత్సరాల హయాంలో కేవలం 74 సమావేశాలు నిర్వహించిందనే వార్తల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పార్లమెంట్,రాష్ట్ర శాసనసభల్లో అంతరాయాల యోచన పట్ల కూడా లోక్‌సభ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సభ గౌరవాన్ని

>>2



సోమవారం జ్యూరిచ్‌లో స్విస్ రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఎపి అభివృద్ధికి కదలండి

>> కోకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్ లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. యుఎఇ ఎకానమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్ తో సిఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్స్ట్ వేవ్ పైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమారో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఏపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజినెస్ లీడర్లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్ తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు. 4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఏపి ప్రమోషన్ తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్దరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు జ్యూరిచ్ విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికిన యూరప్‌కు చెందిన తెలుగువారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. దావోస్‌లో తనకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అంటూ సిఎం ట్వీట్ చేశారు.

**స్విస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలను ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. జ్యూరిచ్ లో స్విస్ పారిశ్రామికవేత్తలతో ఆయన సమావేశమయ్యారు. ఏపిలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని లోకేశ్ వెల్లడించారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. 1053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఎపి విశ్వవిద్యాలయాలతో కలిసి స్విస్ పరిశోధన సంస్థలు కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి లోకేశ్ అన్నారు. ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని లోకేశ్ పారిశ్రామికవేత్తలను కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో స్విస్ వెకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర యువత నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పుణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు.

# పట్టుదలే అస్త్రంగా రెండోసారి పదవిలోకి ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 20:** ఎన్నో ఆటుపోట్లు ఓటమి చవిచూసినా మళ్లీ ఓడినచోటే గెలవాలన్న ధైర్యం, కసి పట్టుదలతో రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్‌ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రచారంలోనూ వివాదాస్పద ప్రకటనలు, హామీలతో ట్రంప్ నిరంతరం వార్తల్లో నిలిచారు. మెక్సికో, కెనడాలపై 25శాతం సుంకాలు, మెక్సికోతో సరిహద్దు గోడనిర్మాణం, అక్రమ వలసలను కట్టడిచేస్తానని, గ్రీన్‌లాండ్‌ను కొనేస్తామని, కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగాచేరాలని ఇలా విభిన్న ప్రకటనలతో నిత్యం వార్తల్లో నిలిచిన ట్రంప్ ఎట్టకేలకు భారీ మెజార్టీతో గెలిచి రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. మంచి వ్యాపార వేత్తగా కూడా పేరున్న డొనాల్డ్ ట్రంప్ కుటుంబ నేపథ్యంకూడా విచిత్రంగానే ఉంది. న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో మేరీ, ఫ్రెడ్రిక్ దంపతులకు 1946 జూన్ 14వతేదీ ట్రంప్ జన్మించారు. తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ ఒక ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారి. ఐదుగురు సంతానంలో ట్రంప్ నాలుగో కుమారుడు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలోని వార్టన్‌స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్‌లో 1968లో పట్టా పొందారు. తండ్రికంపెనీలో 1971లో బాధ్యతలు స్వీకరించిన ట్రంప్ అనంతరం ట్రంప్ ఆర్గనైజేషన్‌గాపేరుమార్చారు. హోటల్స్, రిసార్టులు, నిర్మాణ రంగం, క్యాసినోలు, గోల్ఫ్‌కోర్సుల్లో ప్రవేశించి తన వ్యాపార సామ్రాజ్యం దశదిశలా విస్తరించారు. 2004లో ది అప్రెంటిస్ రియాల్టీ టీవీషోతో దేశంమొత్తం పాపులర్ అయిపోయారు. క్రీడాకారిణి మోడల్ ఇవానాజెలింకోవాను మొదట పెళ్లిచేసుకున్న ట్రంప్ 1990లో ఆమెకువిడాకులిచ్చారు. వీరికి డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్‌లు సంతానం. ఆ తర్వాత నటి మార్లా మాపుల్స్‌ను 1993లో పెళ్లిచేసుకున్న ట్రంప్ 1999లో ఆమెతో విడాకులు తీసుకున్నారు. వీరి కుమార్తె టిఫానీట్రంప్. స్లోవేనియాకు చెందిన మాజీ మోడల్ మెలానియాను 2005లో ట్రంప్ పెళ్లాడారు. వీరికుమారుడు బారన్ విలియమ్‌ట్రంప్. కాగారిపబ్లికన్ పార్టీ తరపున 2016 అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన ట్రంప్ డెమొక్రటిక్ నేత హిల్లరీ క్లింటన్‌పై విజయం సాధించారు. 2020 ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓటమి చెందిన ట్రంప్ 2024లోనూ బరిలోకి దిగారు. డెమొక్రట్ అభ్యర్థి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై విజయం సాధించి రెండోసారి అధ్యక్షపీఠం కైవసంచేసుకున్నారు.

## దిగిపోతూ కూడా క్షమాభిక్ష ప్రసాదించిన బైడెన్

**వాషింగ్టన్, జనవరి 20:** అమెరికా అధ్యక్షపదవీకాలం మరికొన్ని గంటల్లో ముగుస్తున్న వేళ జోబైడెన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రంప్ పదవిలోకి వచ్చిన తర్వాత బైడెన్ హయాంలోపనిచేసిన వారిపై కక్షసాధింపు చర్యలకు దిగకుండా పదవినుంచి దిగిపోతే కొన్ని గంటలముందుకూడా ఉత్తర్వులపై జోబైడెన్ సంతకాలుచేశారు. గతంలో ట్రంప్‌ను విమర్శించిన అమెరికా వైద్యనిపుణుడు డాక్టర్ ఆంథోని ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లీ తదితరులకు ముందస్తుక్షమాభిక్ష ఆదేశాలు జారీచేసారు. వీరితోపాటు క్యాపిటల్ హిల్ దాడులపై విచారణజరిపిన హౌస్‌కమిటీసభ్యులకూ ఉపశమనం కల్పించారు.

## అమెరికా అధ్యక్షుని వార్షిక వేతనం నాలుగు లక్షల డాలర్లు

**వాషింగ్టన్, జనవరి 20:** ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరిస్తున్న అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఇప్పుడు ఆయన జీతభత్యాలపై చర్చకూడా ఉత్కంఠరేకెత్తింది సోషల్‌మీడియా సెర్చింగ్‌లో కూడా వీటిపైనే ఎక్కువ సెర్చింగ్ కనిపిస్తోంది. అధ్యక్షుడికి వచ్చే జీతభత్యాలు, ఇతర అలవెన్సులపై నెటిజన్ సెర్చింగ్‌లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశాధ్యక్షపదవి చేపట్టిన వారికి ఏడాదికి నాలుగు లక్షల డాలర్ల జీతం వస్తుంది. అంటే భారత కరెన్సీలో రూ. 3.46 కోట్లరూపాయలు. నెలకు 28 లక్షలరూపాయలు వేతనంగా అధ్యక్షుడికి లభిస్తుంది. ఇతర ఖర్చులకింద మరో 50 వేల డాలర్లు అంటే రూ. 42 లక్షలరూపాయలు లభిస్తుంది. ప్రయాణ ఖర్చులుగా లక్షడాలర్లు అంటే సుమారు 84 లక్షల వినోదంకోసం 19 వేల డాలర్లు అంటే రూ. 16 లక్షలు దేశాధ్యక్షుడికి చెల్లిస్తారు. అధ్యక్షుడుగా ఎన్నికైన వెంటనే కొత్త అధ్యక్షుడు వైట్‌హౌస్ అధికారిక నివాసంలోకి మారతారు. వారికి నచ్చినవిధంగా మార్పులకోసంకూడా ప్రభుత్వం లక్షడాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 84 లక్షలుచెల్లిస్తుంది. ఇక అధ్యక్షుడి అధికారిక పర్యటనలకోసం ఆధునిక సాంకేతికత, భద్రత కలిగిన ది బీస్ట్‌కారు, మెరైన్‌వన్ హెలికాప్టర్, ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానాన్ని ఉపయోగిస్తారు. దేశాధ్యక్షుడికి వంటచేసి పెట్టేందుకు ఎగ్జిక్యూటివ్ చెఫ్ ఉంటారు. ఫ్లవర్, ఫ్లోరిస్ట్ హౌస్‌కీపింగ్ ఇలా ఇతర పనులుచేసేందుకు కనీసం 100 మందిసహాయకులు కూడా ఉంటారు. ఇక అధ్యక్షుడి పదవీకాలం పూర్తి అయినతర్వాత మాజీ అధ్యక్షులకు ఏటా 2.30 లక్షల డాలర్లు అంటే సుమారు రూ.1.93 కోట్లు భారత కరెన్సీలో వస్తుంది. అది కేవలం పింఛన్ మాత్రమే. దీనితోపాటు ఆరోగ్యబీమా, ప్రయాణసౌకర్యాలు లభిస్తాయి. ఇక దేశ ఉపాధ్యక్షుడుగా వచ్చిన నాయకుడికి 2.35 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.1.97 కోట్లు వార్షికవేతనం లభిస్తుంది.



అమెరికా అధ్యక్షుడిగా పదవీ విరమణ చేసిన బైడెన్ దంపతులతో కొత్త అధ్యక్షుడు ట్రంప్ దంపతులు

# అమెరికాలో ఇక స్వర్ణయుగం

>> రోజు వచ్చిందని రెండోసారి అధ్యక్షపదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికాను ప్రపంచ వేదికపై మరింత గొప్పదేశంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని, అమెరికా ఫస్ట్ మా నినాదం ఎప్పటికీ మారదని ట్రంప్ అన్నారు. తాను ప్రమాణస్వీకారంచేసిన రోజును జాతీయ విముక్తిదినోత్సవంగా ఆయన అభివర్ణించారు. అనేక ఆటుపోట్లను తట్టుకుని మనదేశం నిలిచిందని, సమస్యలు సవాళ్లు అనేకం ఎదురయినా తట్టుకుని ధైర్యంగా నిలిచామన్నారు. నేటినుంచి అమెరికా ప్రజలకుస్వర్ణయుగం ప్రారంభం అయిందన్నారు. అమెరికా ఇక ప్రపంచదేశాలనుంచి మరింత గౌరవం పొందుతుందని, ముందు దక్షిణ అమెరికా సరిహద్దుల్లో జాతీయ అత్యవసరపరిస్థితిని ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. అక్రమ వలసలను అరికట్టి పత్రాలు లేని అక్రమవలసదారులందరినీ ఎంతటి ఒత్తిడి వచ్చినా సరే వెనక్కి పంపించేస్తామని, పత్రాలు లేనివారు అమెరికాలో నేరస్తులేనని నేరస్తులకు ఇక్కడ తావులేదన్నారు. విద్యా ఆరోగ్యరంగాల్లో అనేకసంస్కరణలు తీసుకురావాల్సి ఉందన్నారు. నేరాలు చేస్తున్న ముఠాలతో మరింత కఠినంగా చర్యలుచేపడతామన్నారు. ఇకపై రెస్టారెంట్లలో కూడా కాల్పులు ఘటనలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలుంటాయన్నారు. ఉత్పత్తిరంగం ఏదేశ అభివృద్ధికి అయినా కీలకంగా ఉంటుందని, ద్రవ్యోల్బణంఅరికట్టి, దేశ ఆర్థికవృద్ధిని మరింతగాపెంపొందించేందుకు ఉత్పత్తి రంగానికి మరింత వెన్నుదన్నుగా నిలుస్తామని, దేశంలో విద్యుత్ వాహనాల తయారీని మరింతగా పెంచుతామన్నారు. ప్రతిభావంతులకు మాప్రోత్సాహం ఎంతోఉంటుందని, ఎలాంటి వివక్షను చూపించబోనన్నారు. పర్యావరక్షణ పరిరక్షణ, వాతావరణంలో కాలుష్యఉద్గారాలు తగ్గింపుదిశగానే వెళతామని, ఆదిశగానే విద్యుత్ వాహన తయారీని చేపడతామన్నారు. అలాగే దేశం ఇంధనరంగపరంగా స్వయంసమృద్ధిని సాధించడంతోపాటు ప్రపంచ దేశాలకు అమెరికానుంచే చమురు, సహజవాయు ఎగుమతులు సాగే విధంగా మన ప్రణాళికలు ఉంటాయని, దిగుమతులకు చెక్‌పెట్టి ఎగుమతిచేసే స్థాయికి మన ఉత్పత్తులు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా అందరూ ఊహించనట్లుగానే ప్రపంచస్థాయిలో పది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల జారీని ప్రస్తావించారు. అమెరికాలో కేవలం రెండేరెండు వర్గాలు కొనసాగుతాయని, పురుషులు, మహిళలని మరో లింగ ఉత్పత్తికి తావులేదన్నారు. క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లను మహిళా క్రీడలకు అనుమతించనన్నారు. దేశరక్షణరంగాన్ని మరింతగా బలోపేతంచేస్తానని శపథంచేసారు. న్యాయవ్యవస్థనుప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఆ వ్యవస్థను కొందరు దుర్వినియోగంచేసారన్నారు. అందరికీ సమన్యాయం పద్ధతిలో సంస్కరణలు తెస్తామనిచెప్పారు. ఆ భగవంతుడు, అమెరికాప్రజల ఆశీస్సులతోనే ప్రాణాలనుంచి బయట పడగలిగానని, అమెరికా ప్రజలమద్దతుతోమరిన్ని సంస్కరణల దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తానన్నారు. ముందు అత్యవసరంగా మెక్సికో సరిహద్దుల్లో జాతీయ అత్యవసరస్థితిని ప్రకటిస్తు న్నట్లు ట్రంప్ అన్నారు. ఆప్రాంతానికి సాయుధ బలగాలను పంపిస్తామని, కోర్టు విచారణ తేదీలకు వేచి ఉండాలని, ఆశ్రయం పొందేవారికి హుకుం జారీ అవుతుందని అన్నారు. అలాగే బర్త్‌రైట్ పౌరసత్వం కూడా రద్దుచేస్తామని, న్యాయనిపుణుల సలహాలు తీసుకుని ఈజన్మతహ పౌరసత్వ నిర్ధారణపై కార్యాచరణకు వెళతామన్నారు. ముందుగా అమెరికా పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి బయటకు వస్తామన్నారు. విదేశీ ఉత్పత్తులపై సుంకాలు తప్పవని అమెరికా పాలసీ ప్రకారం కేవలం రెండేరెండు లింగనిష్పత్తులకు గుర్తింపు ఉంటుందన్నారు. చమురు సహజవాయు ఉత్పత్తికిగాను జాతీయ ఇందన అత్యవసర స్థితిని కూడా అమలులోకి తెస్తామన్నారు. ఇప్పటికిప్పుడు గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్‌ఆఫ్ అమెరికాగా నామకరణంచేస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా పనామాకాలువ, గ్రీన్‌ల్యాండ్‌లను వెనక్కితీసుకుంటామని ప్రకటించారు. అభివృద్ధిలో అమెరికా క్షీణతకు ఇక కాలం చెల్లిందని అతివాద, అవినీతి వ్యవస్థలను పూర్తిగాప్రక్షాళన చేసి అభివృద్ధిలో ముందుకు నడిపిస్తామని ట్రంప్ ప్రకటించారు.

## ట్రంప్ 2.0 పట్టాభిషేకం

>> హిల్లరీ క్లింటన్, జార్జిడబ్ల్యుబుష్, లారాబుష్ తదితరులు హాజరుకాగా బరాక్ ఒబామా హాజరయినప్పటికీ మిషెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందేప్రకటించారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ముందుగా సంగీతకచేరిలు, మిలిటరీ పెరేడ్‌లు, ట్రంప్ మద్దతుదారుల ర్యాలీలతో క్యాపిటల్‌హిల్స్ మార్గాలన్నీనిండిపోయాయి.

# క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

>> కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై పవన్ అధికారులతో చర్చించారు. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారన్నారు. వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని పవన్ నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీల్లో సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు పవన్ ఆదేశాలు ఇచ్చారు. ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులపై పవన్ చర్చించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి విస్తీర్ణం కుదింపు

>> ధానం కూడా ఉండదు. రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లు, నౌకాశ్రయాలను జాతీయ రహదారులతో అనుసంధానించే ప్రాజెక్టులను ఎన్‌హెచ్‌ఏఐ మంజూరుచేస్తోంది. ఇందులోభాగంగానే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నుంచి చందోలు, నారాకోడూరు మీదుగా గుంటూరు శివారులో ఉన్న బుడంపాడు వద్ద కోల్‌కతా చెన్నై జాతీయరహదారి వరకు మొత్తం 53 కి.మీ. హైవే నిర్మించేందుకు సంబంధిత అధికారులు ఎలైన్‌మెంట్‌ను సైతం సిద్ధం చేశారు. ఇది నాలుగు వరుసల హైవేగా ఉంటుంది. ఇంతలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) కొత్త మెలికపెట్టింది. హార్బర్ నుంచి వీబీలకు కలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం దగ్గరలో ఉన్న కత్తిపూడి ఒంగోలు ఎన్‌హెచ్‌లోని చందోలు వరకు 18 కి.మీ. హైవే నిర్మిస్తే చాలని సూచించింది. దీంతో ప్రస్తుతం ఈ ఎలైన్‌మెంట్ ప్రతిపాదననూ సైతం అధికారులు సిద్ధం చేశారు. అయితే ఈ రెండింటిలో ఎన్‌హెచ్‌ఏఐ దేనికి మొగ్గుచూపుతుందనేది కీలకం కానుంది.

# ఐపిఎస్‌ల బదలీ

>> యాంటి టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా నియమించారు. గ్రేహౌండ్స్ డిజిగా బాబ్జీ, ఎసిబి డైరెక్టర్‌గా రాజ్యలక్ష్మి, అల్లూరి సీతారామరాజు అదనపు ఎస్పీగా ధీరజ్, సిఐడి ఎస్పీగా శ్రీదేవిరావు చక్రవర్తి, లీగల్, హ్యూమన్‌రైట్స్ కో ఆర్డినేషన్ ఎస్పీగా సుబ్బారెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రామ్మోహన్‌రావు, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ డీఐజీగా అంబురాజన్‌లను బదిలీ చేశారు.

# ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న బడే చొక్కారావు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకెర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత పార్టీ తెలంగాణ కార్యదర్శి బడే చొక్కారావు తప్పించుకున్నట్లు ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణ పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. మొదట ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు మరణించినట్లు వార్తలు రావడం తెలిసిందే. అయితే దీనిని తెలంగాణ పోలీసులు ధృవీకరించకపోగా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మౌనం వహించారు. కాగా ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నట్లు తాజాగా ఇరు రాష్ట్రాల పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చొక్కారావు మరణించాడన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది.

# చట్ట సభలు మెరుగుపడాలి

>> పరిరక్షించేందుకు మార్గదర్శక సూత్రాలు రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. స్టాండింగ్ కమిటీలు మినీ పార్లమెంట్‌లు. వాటి పని తీరును పటిష్ఠం చేయవలసిన ఆవశ్యకత ఉంద్ధి అని ఓమ్ బిర్లా సూచించారు. 85వ ఎఐపిఒసికి రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, దేశం అంతటి నుంచి రాష్ట్ర శాసనసభల అధిపతులు హాజరయ్యారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సోమవారం ఉదయం ఓమ్ బిర్లాతో భేటీ అయ్యారు. కానీ '75వ రాజ్యాంగ వార్షికోత్సవం' రాజ్యాంగ విలువల పటిష్ఠతలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల కృషి అంశంపై రెండు రోజుల సమ్మేళనానికి ఆయన విచిత్రంగా గైర్‌హాజరయ్యారు. పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ అధ్యయనం ప్రకారం, కాలపరిమితి ముగుస్తున్న ఢిల్లీ శాసనసభ తన ఐదు సంవత్సరాల హయాంలో 74 సమావేశాలు నిర్వహించింది. అంటే సగటున ఏడాదికి 15 రోజుల సమావేశం అయిందని చెప్పారు. సభ సమావేశమైన రోజుల్లో అది సగటున మూడు గంటలు భేటీ అయింది. సభ తన హయాంలో కేవలం 14 బిల్లులు ఆమోదించింది. పూర్తి కాలం పనిచేసిన గత ఏ అసెంబ్లీకైనా అది అత్యల్ప సంఖ్య అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఎఐపిఒసి)లో తెలంగాణ శాసన బృందంపాల్గొంటున్నది. అఖిల భారత సభాపతుల సమ్మేళనంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహాచార్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ప్రారంభానికి ముందు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాసన బృందాలు మర్యాదపూర్వకంగా కలిశాయి.

# సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

>> శిక్ష వర్తించదని న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ అన్నారు. అలాగే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం రూ.17 లక్షలరూపాయలు మృతురాలి తల్లితండ్రులకు ఇవ్వాలని ఆదేశించింది. అయితే కోర్టురూమ్‌లోనే ఉన్న ఆమె తల్లితండ్రులు ముకుళిత హస్తాలతో తమకు పరిహారం వద్దని న్యాయం కావాలని కోరారు. చట్టప్రకారం ఉన్న అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఆదేశాలిచ్చామని ఎప్పుడు అవసరం అనిపించినా ఆ సొమ్ము వాడుకోవచ్చన్నారు. అయితే జడ్జి మరోవివరణ ఇస్తూ మృతురాలి కుటుంబం ఈ మొత్తం తమ కుమార్తె హత్యాచారానికి పరిహారంగా ఇస్తున్న సొమ్ముగా భావించవద్దనిసూచించారు. భారతీయ న్యాయసంహిత పరిధిలో అత్యాచారం హత్య సెక్షన్లకింద విచారణజరిపి శిక్ష విధించారు. అంతకుముందు కోర్టులో రాయ్ తరపున తుదివిడత వాదనలు విన్నారు. తానీ నేరం చేయలేదని, తనను ఈ కేసులో ఇరికించారని, అనేక అంశాలను, సాక్ష్యాలను ధ్వంసంచేసారని, తానేకనుక ఈ నేరం చేసి ఉన్నట్లయితే నా రుద్రాక్షమాల తెగిపోయి ఉండేదని, నన్ను ఇరికించింది లేనిదీ మీరే నిర్ణయించాలని కోర్టుకు రాయ్ నివేదించాడు. తనతో బలవంతంగా సంతకాలుచేయించుకున్నారని కూడా చెప్పాడు. నాకు వచ్చిన సాక్ష్యాధారాల ఆధారంగా నేను ఇపుడు తీర్పు ఇవ్వడానికి సిద్ధం అయ్యానని, నేను మీ వాదనను మూడు గంటలపాటు విన్నానని, మీన్యాయవాది మీకేసును వాదించారని, మీపై అభియోగాలు రుజువయ్యాయని, శిక్షపై మీ అభిప్రాయం మాత్రమే నేను వింటానని న్యాయమూర్తి అన్నారు. కోల్‌కత్తా పోలీసులనుంచి కేసును స్వీకరించి దర్యాప్తుచేపట్టిన తర్వాత సిబిఐ రాయ్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేసింది. ఆసుపత్రికి తరచూ వస్తూపోతూ ఉండే సివిక్ వలంటీర్ అని సిబిఐ తరపున వాదించిన న్యాయవాది తన వాదనల్లో ఇది అత్యంత అరుదైన కేసుల్లోనే అరుదైనదని అందువల్ల రాయ్‌కి మరణశిక్ష వేయాలనికోరారు. డాక్టర్లు, సిబ్బంది, మానవహక్కుల సంఘాల ప్రతినిధులు ఇతర అనేకమంది అన్నివర్గాలకు చెందినవారితో కోర్టు ఆవరణ మొత్తం నిండిపోయింది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసారు. కోర్టు హాలులో మృతురాలి తల్లితండ్రులు మాట్లాడుతూ సిబిఐ దర్యాప్తుతో తమకు సంతృప్తిలేదని మరికొందరు కుట్రదారులను వెలికితీయలేదని న్యాయంముందుకు వారుసైతం రావాల్సిందేనని అన్నారు. కేవలం ఒకే ఒక్క వ్యక్తి ఈసంఘటనలో పాల్గొనలేదని సిబిఐ ఇతరులను పట్టుకోవడంలో విఫలం అయిందని అన్నారు. ఇలాంటి నేరస్తులకు జీవించే హక్కులేదని, అందువల్లనే ఇలాంటినేరాలు సొసైటీలో పునరావృతం కాకుండా మనం నిరోధించాలని మృతురాలి తల్లి అన్నారు. 34 ఏళ్ల పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో విగత జీవిగా అర్ధనగ్నంగా పడింది. ఈసంఘటన దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. వైద్యులు, సిబ్బంది నిరవధిక సమ్మెలకు సైతం దిగారు. కాగా ఈకేసులో అరెస్టు అయిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పాండే, కళాశాల వద్ద ఉన్న పోలీస్ ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌ను పోలీసులు అరెస్టుచేసినా తర్వాత 90 రోజుల్లోపు ఛార్జిషీటు దాఖలుచేయకపోవడంతో వారికి బెయిల్ మంజూరయింది.

## వారం - వర్జ్యం

తేది : 21-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.40
చిత్త రా.11.36
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.ఉ.9.04-9.49, 2) రా.10.34-11.19
శుభసమయం: ఉ.7.45-8.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వారాఫలం

**మేషం :** గృహప్రవేశాది శుభకార్యాలను అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతారు. వస్తులాభం.

**వృషభం:** ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. మిత్రుల కలయిక.

**మిథునం:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం :** కొన్ని సందర్భాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నా యి. ధనలాభం.

**సింహం:** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ అభిలాష ప్రయత్నం మీద సానుకూల పడుతుంది.

**కన్య :** వృథా ఖర్చులను సూచిస్తోంది. సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. వాహన సౌఖ్యం

**తుల :** క్లిష్టతరమైన కార్యక్రమాలు మినహా తేలికగా సాగేటటువంటి వ్యవహారాల పైన దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** వ్యాపారస్థులకు మధ్యస్థ ఫలితాలు గోచరిస్తున్నాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** కీలకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోండి.

**కుంభం:** అగ్రిమెంట్లు ముఖ్యమైన సంతకాలు చేసేటప్పుడు సాంకేతిక లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడండి.

**మీనం :** కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనా శైలి ఉంటుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వాట్సప్ గవర్నెన్స్ త్వరలో అమలు

>> సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత సులభతరం చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా జనన మరణ ధృవీకరణ పత్రాల సేవలు కల్పించడమనేది కీలకమైందని, దీనికి సంబంధించిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సేవలను పగడ్బందీగా ప్రజలకు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలిలో ముందుగా దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించాలని సూచించారు. అక్కడ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతికంగా ఎదురయ్యే ఇబ్బందులను సునిశితంగా పరిశీలించి అధ్యయనం చేసి తదనుగుణంగా ఈ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. దీనికి కావాల్సిన అన్ని విధాల సహకారాన్ని పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, పురపాలక శాఖలు ఆర్టీజీఎస్ అధికారులకు అందించాలని సూచించారు. ఆర్టీజీ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేయడానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ ఆర్టీజీఎస్ సిద్ధం చేసిందన్నారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారా జారీ చేసే ప్రక్రియ కూడా క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలోనే తెనాలీ మండలంలోని మొత్తం పంచాయతీల్లో, తెనాలీ పురపాలక సంఘంలో వాట్సాప్ ద్వారా జనన మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన సాంకేతిక ప్రక్రియను ప్రయోగాత్మకంగా పరిశీలించి చూస్తామన్నారు. వాట్సాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ల జారీ కొరకు ఆర్టీజీఎస్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ పేరిట ఒక పోర్టల్‌ను రూపొందించామన్నారు. ఇందులో జనన మరణ నమోదు డేటా మొత్తం అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. డాటా లేక్ ఏర్పాటు పనులు కూడా చురుగ్గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకసారి జనన, మరణ ధృవీకరణ పత్రం జనరేట్ అయితే ఆ వెంటనే సంబంధిత పౌరుల వాట్సాప్‌కు సందేశం పంపడంతో పాటు, ఆ వెంటనే వాట్సాప్ ద్వారానే ఈ పత్రాలు డౌనులోడు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్యకుమారి, పంచాయతీరాజ్ శాఖ సంచాలకులు కృష్ణ తేజ, గ్రామవార్డు సచివాలయ శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణలో 'రెడ్ రన్'

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి నుండి హెచ్ఐవి నివారణలో భాగంగా అందరికీ అవగాహన కల్పించాలని గత అక్టోబరు నెలలో రెడ్ రన్ కార్యక్రమం నిర్వహించారు అందులో గెలుపొందిన విజేతలను గోవాలో నిన్న 18 న జరిగిన జాతీయస్థాయి రెడ్ రన్ పోటీలకు పంపించడం జరిగింది. అందులో ఎం.నరేష్ రెండవ బహుమతిని టి/జి కేటగిరీలో గెలుపొందడం జరిగింది. డాక్టర్. ఎ.సిరి ఐఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి చేతుల మీదుగా 35000. బహుమతి నీ మెమోంటో ను అందించడం జరిగింది. డాక్టర్. సరస్వతీ దేవి. ఎపిడి, డాక్టర్ టి.మంజుల జెడి ఐఇసి డాక్టర్. కామేశ్వర ప్రసాద్ జెడి బిఎస్‌డి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

## జనసేన కార్యాలయంపై డ్రోన్ అది ప్రభుత్వానిదే!

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంపై ఎగిరిన డ్రోన్ కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ డ్రోన్‌ను పోలీసులు గుర్తించారు. అది ఏపీ ఫైబర్ నెట్ సంస్థదిగా తేల్చారు. రెండ్రోజులుగా ఈ కేసులో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ట్రాఫిక్, పారిశుద్ధ్య కాల్వల నిర్వహణ, రహదారుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేపడుతోంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మంగళగిరిలో అధ్యయనం చేస్తోంది. పలు రకాల సర్వేలకు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగానే డ్రోన్ ఎగిరినట్లు గుర్తించారు.


పశువైద్యశిబిరంలో మంత్రి అచ్చెన్ననాయుడు

# పశుసంవర్ధకాభివృద్ధికి కృషి
## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పశువుల సంక్లిష్ట వ్యాధులకు గురి కాకుండా వాటి కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావురు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు వెల్లడించిన మంత్రి అచ్చెన్నా యుడు. నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాది నిర్ధారణ పరీక్షలు వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నా యుడు. పేర్కొన్నారు. పశువుల సంరక్షణ పూర్తి స్థాయిలో చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు.

వ్యవసాయం. పశు సంవర్ధకంశాలపై సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. పశువుల మంచి బ్రిడింగ్‌కు ప్రోత్సాహం ఇస్తామన్నారు. సంచార పశు వైద్యశాలలను పెంచుతున్నామన్నారు. రైతు సేవా సంస్థల ద్వారా అన్నదాతలకు అండగా ఉంటామన్నారు.

# తిరుమల సమాచారం

## ఉత్తరాదిభక్తులకు శ్రీవారి దర్శనం
### - ధర్మప్రచారం ఏర్పాట్లు అభినందనీయం -టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జనవరి 20ప్రభాత వార్త ప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా సందర్భంగా అక్కడ శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటుచేసి,భక్తులకు స్వామివారి దర్శనంతోబాటు సేవలు వీక్షించే భాగ్యం కల్పించడం ఆనందంగా ఉందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాలో భక్తులు స్వామివారిని దర్శించుకునేలా 250మంది టిటిడి సిబ్బంది సేవలందించడం బావుందన్నారు. ఉత్తరాదిలో ధర్మప్రచారం కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన హెచ్‌డిపిపి సిబ్బంది పనితీరు అద్భుతమన్నారు. సరయూనదీతీరంలో స్వామివారికి స్నప నతిరుమంజనం నిర్వహించారన్నారు. సోమవారం ఉదయం ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు నమూనా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఏర్పాట్లుపై సంతోషం వ్యక్తం చేశారు.

# జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్..

## సుప్రీంకోర్టులో విచారణ..

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైకాపా అధ్యక్షుడు జగన్ బెయిల్ రద్దు , కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని కోరుతూ ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు రిజిస్ట్రీ నిర్ణయం తీసుకుంది. గతంలో విచారించిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం నుంచి జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనానికి రిజిస్ట్రీ మార్చింది. ఈ నేపథ్యంలో జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందు రఘురామ జగన్, సీబీఐ తరపున వాదనలు జరిగాయి. గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదని ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ కూడా డిస్పోజ్ చేయలేదని రఘురామ తరపు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంలో సీబీఐ, నిందితులు కుమ్మక్కయారని పేర్కొన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలు విని వాటిపై ఎలాంటి నిర్ణయం వెలువరించకుండానే ఐదుగురు జడ్జీలు బదిలీ అయ్యారని తెలిపారు. ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్‌పైనా తుది నిర్ణయం వెలువడకుండా బదిలీ అవ్వడంలో కుట్రకోణం దాగి ఉందన్నారు. ఆ ఉద్దేశంతోనే తాము ట్రయల్ బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని తాము ఇప్పుడు కేసు మానిటరింగ్ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని తెలిపారు. సీబీఐ కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేసిందని దర్యాప్తు సంస్థ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని ఇంకా కేసు అక్కడ పెండింగ్‌లో ఉందని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని సుప్రీంకోర్టు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా ట్రయల్‌లో జాప్యం కొనసాగుతూనే ఉందని రఘురామ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపు న్యాయవాది కోరారు. అదనపు సొలిసిటర్ జనరల్ మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వచ్చే సోమవారం విచారణ చేపడతామని జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనం తెలిపింది.

## లోకేష్‌కు డిప్యూటీ సీఎం అంశంపై చర్చలొద్దు - ఆదేశించిన టిడిపి అధిష్టానం

**విజయవాడ,జనవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ మధ్య డిప్యూటీ సీఎం అంశం ప్రధాన రాజకీయ చర్చాంశంగా మారింది.పవన్‌కు ప్రత్యామ్నాయంగా మంత్రి లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి ఇవ్వాలనే వాదన తెరమీదకు వచ్చింది.మహాసేన రాజేష్ ఈ అంశాన్ని తెరపైకి తీసుకుని వచ్చారు.సామాజిక మాధ్యమాల్లో టీడీపీ, జెఎస్పీ కేడర్లు నడుమ సామాజిక మాధ్యమాల్లో ప్రచ్ఛన్న యుద్దానికి దారి తీసింది.ఇది క్రమంలో సామాజిక వర్గీయుల నడుమ సున్నిత పరిస్దితులకు ఆజ్యం వేసే దిశగా మారింది.సామాజిక మాధ్యమాలు కొన్ని పవన్ ఏకంగా టీడీపీపై అలిగి తన పదవికి రాజీనామా చేసారనే వార్తలువచ్చాయి.దీనికి తోడుగా మంత్రి నారా లోకేశ్ కి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్ తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. వీరిలో అత్యధికులు నామినేటెడ్ పోస్టులు,ఇతర పదవులు ఆశించి భంగపడిన వారు కావడం విశేషం,ఈ క్రమంలో లోకేష్ డిప్యూటీ సీఎం అంశంపై ఇప్పటికే పలువురు నాయకులు స్పందించారు. ఈ విషయంపై టీడీపీ హైకమాండ్ దృష్టి సారించింది. ఈ అంశంపై ఇక ఎవరూ మాట్లాడవద్దని అధిష్ఠానం నేతలకు ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి అధ్యక్షులు కూర్చొని మాట్లాడుకుంటారని వెల్లడించింది. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని హైకమాండ్ సీరియస్ గా చెప్పింది. ముఖ్యంగా ఇలా ప్రచారాన్ని చేయడాన్ని సీఎం చంద్రబాబు తీవ్రంగా పరిగణించారంటున్నారు.

# ప్రజలకు వాస్తవాలు తెలుసు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి

### టిడిపి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరై వివరణను ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి



**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 11న జరిగిన ఘటనపై తెదేపా క్రమశిక్షణ కమిటీ సభ్యులకు నేరుగా రాతపూర్వకంగా తన వివరణ ఇచ్చానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపైడి శ్రీనివాసరావు తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చేది వేరు. జరిగిన వాస్తవం వేరు. కంచె తొలగింపు ఘటన యాదృచ్ఛికంగా జరిగింది. కంచె ఉన్న విషయం అక్కడికి వెళ్లే వరకు తెలియదు. నాపై ఫిర్యాదు చేసిన వాళ్లే ఇవాళ నాతో కలిసి పనిచేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లను ఎవరూ దూరం పెట్టరు. తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు అని కొలికపూడి అన్నారు. ఈ నెల 11న కొలికపూడి ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని తెదేపా గ్రామ కార్యదర్శి భూక్యా రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ గ్రామంలో రాంబాబుకి ఆయనకు వరుసకు సోదరుడయ్యే వైకాపా నాయుకుడు భూక్యా కృష్ణకు ఎప్పటి నుంచో ఆస్తి తగాదా ఉంది ఇటీవల గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డు తన స్థలంలోనే వేశారని వివాదం తేలేవరకు రోడ్డుని ఎవరూ వినియోగించడానికి వీల్లేదని కృష్ణ దానిపై కంచె వేశారు. రాంబాబు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ రోడ్డు దగ్గరకు వెళ్లి కృష్ణ, ఆయన భార్య భూక్యా చంటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ,ఆయన అనుచరులు తమ ఇంట్లోకి వచ్చి తన భర్తను తనను కొట్టారంటూ భూక్యా చంటి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తెదేపాలోని మెజార్టీ వర్గాలు కూడా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్నాయి. దీంతో నేడు ఎమ్మెల్యేను క్రమశిక్షణ సంఘం ముందుకు పిలిపించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ న ల వ ా ద ా ర ు ఎంప షరీఫ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్యే పంచుమర్తి అనురాధ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు కొలికపూడి వివరణ ఇచ్చారు. తెదేపాలో ఎవరైనా క్రమశిక్షణ పాటించాల్సిందేనని పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. పార్టీలో కార్యకర్త ఎమ్మెల్యే ఎవరైనా ఒకటేనని చెప్పారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి పార్టీ లైన్ దాటుతున్నట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# కూటమి నిర్ణయం నా నిర్ణయం
## ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**ఉమ్మడితూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 20, ప్రభాతవార్త..** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతు తెలిపు మెదటి శాసనసభ్యుడు తానేనని రాజమహేంద్రవరం శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. నగరంలో ఒకిటొవ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి సోమవారం పర్యటించారు. తారక రామా నగర్, బాలాజీ నగర్ సీసీ రోడ్లు, డ్రైనేజీ, కల్వర్టులను పనులపై ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలను అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుండి నగరాభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. నగరంలో మేజర్ డ్రైన్లపై దృష్టి పెట్టి సిల్టును తొలగించామని, దీంతో వర్షం డ్రైనేజీల్లో ప్రవహించి నగరంలో రోడ్డు నీట మునగలేదన్నారు. గత పాలకులు నిధులు దోచుకొని పైపై మెరుగులతో నగరాన్ని రాళ్ల ముక్కలను అంటించారు ఈ పనుల వల్ల నగర ప్రజలు ఎంత ఇబ్బంది పెడుతున్నారంటూ కనీస అవగాహన లేకుండా అభివృద్ధి పనులు చేశారని మండిపడ్డారు.

## నెయ్యినాణ్యత పరీక్షించే అధునాతన యంత్రాలు వచ్చాయ్!

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో వినియోగించే కిలోలకొద్దీ నెయ్యి నాణ్యత పరీక్షిం చేందుకు 80లక్షలు రూపాయలు విలువైన అధునాతన పరీక్షించే యంత్రాలు టిటిడికి చేరాయి. ఈ యంత్రాలు నెయ్యినాణ్యతను కొన్ని నిమిషాల్లోనే తేల్చేసి ఏమేరకు స్వచ్ఛమైన నెయ్యిఅనేది తెలియజేస్తుంది. ఈ మేరకు తిరుమలలో అవసరమైన అధునాతన పరిశోధనశాలను కూడా టిటిడి సిద్ధం చేసింది. గుజరాత్‌లోని ఎన్‌డిడిబి నుండి గ్యాస్‌క్రోమోటోగ్రఫీ, హైఫర్ఫామెన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రఫీ రెండు యంత్రాలు చేరాయి. వీటిద్వారా నెయ్యిలోని నాణ్యత, నిత్యావసరసరుకుల నాణ్యత ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ నిబంధనల ప్రకారం ఉన్నాయో లేదో తెలిసిపోతుంది. ఇప్పటికే తిరుమలలో నెయ్యినాణ్యత ప్రాదమికంగా పరీక్షించే పాతల్యాబ్ ఉన్నా గతంలో చోటుచేసుకున్న వివాదాలు, ఆరోపణల నేపథ్యంలో టిటిడి అధునాతన పరిశోధనశాల ఏర్పాటుచేసి అవసరమైన ఆదునిక సాంకేతిక యంత్రాలను తెప్పించుకుంది.

# అమిత్ షా వ్యాఖ్యలకు ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది
### - ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి



**విజయవాడ, జనవరి20, ప్రభాత వార్తప్రతినిధి:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలన ఓ విపత్తు అని అమిత్ షా అన్నారని, మరి ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఏం చేశారని షర్మిల మండిపడ్డారు. ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది ఎన్డీయేనే కదా మరి ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అంటూ ధ్వజ మెత్తారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారా? అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ఐదేళ్లపాటు పాలిస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? అని షర్మిల మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? అని విమర్శించారు. సొంత బాబాయి హత్యకేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే కేంద్ర హోంశాఖ మంత్రిగా ఎందుకు మౌనంగా ఉన్నారంటూ అమిత్ షాను ఆమె ప్రశ్నించారు. భారీస్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయట పెట్టారా? అంటూ అమిత్ షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా అమిత్ షాపై షర్మిల ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల వ్యాఖ్యానిస్తూ ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు. ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ. పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్. ఏపీలో సహజ వనరులను ఖిమోదానీఖికి దోచిపెట్టే ఏజెంట్. మీ ఇష్టారాజ్యంగా ఐదేళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపద దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారు. 20192024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్.

# కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయండి

### కృష్ణా జలాల కేటాయింపుల్లో ఆంధ్రా నీటి హక్కులను కాపాడాలి
### ఎపి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని వైసిపి ప్రభుత్వం విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలన్న అసంబద్ధ నిర్ణయాన్ని పునఃసమీక్షించి కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యుడు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్ జలసౌధలోని కెఆర్‌ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో అన్ని రకాల మానిటరింగ్ చేయటానికి ఏర్పాటు చేయగానే 2018 జనవరిలో విజయవాడలోని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భవనాలను కూడా పరిశీలించారని ఆయన వివరించారు. 2020 అక్టోబరులో కేంద్ర జలశక్తి శాఖ అధ్యర్యంలో జరిగిన 2వ ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కె.ఆర్. ఎం.బి కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటుపై తెలుగు రాష్ట్రాల అధికారులు చర్చించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కృష్ణా నదిపై నిర్మించిన బహుళార్థ సాధక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజిపై ఆధారపడి ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో 30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని కృష్ణానది ఒడ్డున ఉండే విజయవాడ కెఆర్‌ఎంబికి సరైన స్థలం అని ఆయన తెలిపారు. విజయవాడకు రైలు, రోడ్డు, విమాన సౌకర్యం కలిగి ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఆయకట్టుదారులు, నీటి సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కె.ఆర్.ఎం.బి దృష్టికి తీసుకురావటానికి అనుకూలంగా విజయవాడ ఉంటుందన్నారు. ఇన్ని సానుకూల అంశాలు ఉన్న విజయవాడలో కాకుండా కృష్ణా డెల్టాకు 400 కి.మీ, ఎన్.ఎస్.పికి 700 కి.మీ, శ్రీశైలంకు 800 కి.మీ లకు దూరంగా గోదావరి బేసిన్ అవతల వున్న విశాఖపట్నంలో మూడు రాజధా నుల్లో భాగంగా కార్య నిర్వాహక రాజధాని నెపంతో కె.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గత వై.సి.పి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో కేంద్ర జలశక్తి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014-2019, 2019-2024 మధ్య జరిగిన నిర్ణయాలను పరిగణనలోనికి తీసుకుని విజయవాడలోనే కార్యా లయాన్ని ఏర్పాటు చేయటానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి ఛైర్మన్ అతుల్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు.


హైదరాబాద్ జలసౌధలోని కెఆర్‌ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు తదితరులు

## ప్రభుత్వ ప్రతిపాదిత సెక్రటేరియట్ నమూనా రాష్ట్ర హైకోర్టు భవనం ఆకృతి

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధాని నిర్మాణంలో కూటమి సర్కార్ రాకెట్ వేగంతో దూసుకు వెళుతోంది. రాష్ట్ర రాజధానికి మణిహారంగా నిలిచే సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ నిర్మాణాలకు ఒకేరోజు టెండర్లు పిలిచారు. 4865.09 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు సోమవారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తూ ఏపీ సి ఆర్ డి ఏ ఉత్తర్వులు జారీ చేసింది. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు చంద్రబాబునాయుడు ఈ కీలక పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి వెళ్లారు. దీంతో వెంటనే సిఆర్డిఏ టెండర్లు పిలిచేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సెక్రటేరియట్ నిర్మాణంతో పాటు వివిధ శాఖల హెచ్ఓడీల భవనాలను కూడా 3527 కోట్ల వ్యయంతో చేపడతారు. అదేవిధంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం (హైకోర్టు)ను 745.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం పనులు చేపట్టనున్నారు. అలాగే 592.14 కోట్ల వ్యయంతో అసెంబ్లీ భవనాలను నిర్మించనున్నారు. చివరి గడువు ఫిబ్రవరి 10 వరకు అని ఏపీ సిఆర్డిఏ నిర్ణయించింది. దీంతో ఇప్పటివరకు సిఆర్డిఏ ప్రపంచ బ్యాంక్,ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో చేపట్టిన పనుల విలువ 20,066 కోట్లకు చేరింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
పత్రికా ప్రకటన
లేఖ సంఖ్య : 21/2024/ఎస్2, తేది: 09.01.2025
విశాఖపట్నం అటవీ డివిజన్ యందు జీడిమామిడి (Cashew) తోట నుండి జీడిపిక్కలు సేకరించి, నిల్వ చేసుకొని తీసుకొని పోవుటకు విశాఖపట్నం జిల్లా అటవీశాఖాధికారి లేదా వారి అనుమతించిన ఇతర అధికారిచే వేలం నిర్వహించబడును. తేది: 25.01.2025న ఉ.11.00గం.లకు TDC కంబాలకొండ, పోతిన మల్లయ్యపాలెం దగ్గర, విశాఖపట్నంలో బహిరంగ వేలం నిర్వహించబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్ నెం. 9440810194.
సం/-, జిల్లా అటవీశాఖాధికారి, విశాఖపట్నం.
DIPR.NO. 15167/CL/ADVT/1/1/2022-23 తేది: 20.01.2025

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
డిమాండ్ నోటీసు
(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)
ఓ.ఎ.నెం.2014 యొక్క 570 లోని ఆర్.పి.నెం.2017 యొక్క 594
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్), మెయిన్ బ్రాంచ్, శ్రీకాకుళం
వర్సస్
శ్రీ ఎర్రంపల్లి ఆనంద రాజన్ బాబు & వేరొకరు
టు
(సిడిఆర్ 1) శ్రీ ఎర్రంపల్లి ఆనంద రాజన్ బాబు, తండ్రి : ఇ.పి. ఆనందం, డి.నెం. 47-9-33, ఫ్లాట్ నెం.301, సత్యం ప్లాజా, ద్వారకా నగర్, విశాఖపట్నం.
(సిడిఆర్ 2) శ్రీమతి ఎర్రంపల్లి వాసవీ దత్త, భర్త : శ్రీ ఎర్రంపల్లి ఆనంద రాజన్ బాబు, డి.నెం. 47-9-33, ఫ్లాట్ నెం.301, సత్యం ప్లాజా, ద్వారకా నగర్, విశాఖపట్నం.
1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ/570/2014 లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.12,35,057.80 పై (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై ఐదు వేల యాభై ఏడు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 11.50% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది: 05-09-2024 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 25-02-2025 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 10వ రోజు డిసెంబరు, 2024న జారీచేయబడినది).
సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ హౌసింగ్ సంస్థ
(హౌసింగ్ & పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం క్రింద భారత ప్రభుత్వం యొక్క స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ)
9వ అంతస్తు, 'B' వింగ్, జన్‌పథ్ భవన్, జన్‌పథ్, న్యూఢిల్లీ-110 001.
ఫోన్: 23717249/23355408/23322192, ఇ-మెయిల్: cgewho@nic.in, వెబ్‌సైట్: www.cgewho.in
భువనేశ్వర్‌లో టర్న్‌కీ హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం ముందస్తు అర్హత-కం-ఆసక్తి వ్యక్తీకరణ కోసం అభ్యర్థన
CGEWHO భువనేశ్వర్‌లో దాదాపు 250 DUల కోసం 5 నుండి 6 ఎకరాల స్థలంలో అన్ని మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలతో కూడిన టర్న్‌కీ / PPP పద్ధతిపై కాంపోజిట్ హౌసింగ్ ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం నిర్మాణ ఏజెన్సీల నుండి ఆఫర్‌లను ఆహ్వానిస్తుంది. CGEWHO పేరిట భూమిని బదిలీ చేయడం, రిజిస్ట్రేషన్ చేయడం, ప్లాన్‌ల ఆమోదం మరియు అన్ని అవసరమైన సేవలు మరియు సౌకర్యాలతో పేర్కొన్న హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఏజెన్సీ బాధ్యత వహిస్తుంది. భూమి భువనేశ్వర్‌లోని సివి రామన్ కళాశాల నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఉండాలి. నిర్మించడానికి ప్రతిపాదించబడిన హౌసింగ్ ప్రాజెక్ట్, (3 BHK & 4 BHK) రకాల లిఫ్టుతో కూడిన నివాస యూనిట్లు, సుమారుగా 100-120 చదరపు మీటర్ల కార్పెట్ ఏరియాలను ప్రాధాన్యంగా కలిగి ఉంటాయి (లేదా RERAలో నిర్వచించినట్లు). సౌకర్యాలలో కమ్యూనిటీ సెంటర్, ఈత కొలను వంటివి ఉంటాయి. చట్టబద్ధమైన అధికారుల నిబంధనల ప్రకారం పూల్, బ్యాడ్మింటన్ కోర్టులు ప్రతిపాదనను అందజేసేటప్పుడు, అన్నింటిని తప్పనిసరిగా ఏజెన్సీ నిర్ధారిస్తుంది. రాష్ట్రంలోని స్థానిక ఉప-చట్టాలు మరియు RERA మార్గదర్శకాల ప్రకారం చట్టబద్ధమైన అవసరాలు ఖచ్చితంగా పాటించాలి, నిర్మాణ సంస్థ ఒకటి లేదా అంతకంటే అనువైన భూమి యొక్క ఎక్కువ స్థలాలను గుర్తించవచ్చు.
2. CGEWHO వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన "ల్యాండ్ ప్రొఫార్మా" ప్రకారం లేదా టెండర్ డాక్యుమెంట్‌తో పాటు అప్‌లోడ్ చేసిన విధంగా భూమి వివరాలు ఇవ్వాలి. CGEWHO ముందుగా నిర్వచించబడిన "వెయిటేజీ చార్ట్" ప్రకారం 200 పాయింట్ల స్కేల్‌పై పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్‌లు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్ మొదలైన వాటికి సమీపంలో భూమి యొక్క అనుకూలతను అంచనా వేయాలి. "వెయిటేజీ చార్ట్"లో 80% మరియు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన భూములు మాత్రమే ప్రీక్వాలిఫై చేయబడతాయి. CGEWHO యొక్క ప్రామాణిక ప్రీక్వాలిఫికేషన్ ప్రమాణాల ప్రకారం భూమి యొక్క అనుకూలతను మరియు ఏజెన్సీల నిర్మాణ సామర్థ్యాన్ని అంచనా వేసిన తర్వాత, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికతో పాటు ప్రైస్ బిడ్‌ను సమర్పించడం కోసం డిజైన్ పారామీటర్లు మరియు ముసాయిదా కాంట్రాక్ట్ ఒప్పందాన్ని ప్రీక్వాలిఫైడ్ ఏజెన్సీలకు సవివర ప్రాజెక్ట్ నివేదికలతోసహా పంపాలి. సాంకేతిక ప్రదర్శన. ముసాయిదా ఒప్పంద ఒప్పందం మరియు డిజైన్ పారామీటర్‌లో అందించిన ముందుగా నిర్వచించిన లక్షణాలు, చెల్లింపు నిబంధనలు మరియు ఇతర వివరాల ఆధారంగా ధర బిడ్‌ను సిద్ధం చేయాలి. ప్రతి నివాస యూనిట్‌కు ఒక కవర్డ్ కార్ పార్కింగ్‌తో సహా కార్పెట్ ఏరియా (RERAలో నిర్వచించబడిన మరియు బాల్కనీ ప్రాంతం మినహాయించి) ప్రతి చదరపు అడుగులకు ఒకే మొత్తం ధరగా కోట్ చేయబడిన ఖర్చు ఉంటుంది. ఆసక్తి గల ఏజెన్సీ క్రింది వివరాలను అందించి ప్రతిపాదనలను పంపవచ్చు:
3. ఈ EOI కోసం వివరణాత్మక కనీస అర్హత ప్రమాణాలతో పాటు దరఖాస్తు ఫారమ్‌ను 20-01-2025 నుండి www.tenderwizard.com/CGEWHO లేదా www.cgewho.in లేదా CPP పోర్టల్ (eprocure.gov.in) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. EOIని సమర్పించడానికి చివరి తేదీ ప్రకటన విడుదలైన 30 రోజులలోపు. సీఈఓ, CGEWHOకి పేరిట న్యూఢిల్లీలో చెల్లించాల్సిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా EOI డాక్యుమెంట్‌ల ధరకు రూ. 10000-+GST% @ 18% నాన్-రీఫండబుల్ ఫీజును భౌతికంగా H.O.కి ప్రీక్వాలిఫికేషన్ డాక్యుమెంట్లలో పేర్కొన్నట్లు సమర్పించాలి. **టెండర్ యొక్క ఆఫ్‌లైన్ దాఖలు ఆమోదించబడదు మరియు సారాంశంగా తిరస్కరించబడుతుంది.**
4. EOI మార్గదర్శకాలకు అనుగుణంగా లేని ఏదైనా ప్రతిపాదన సాంకేతికంగా నాన్-కాంప్లైంట్‌గా పరిగణించబడుతుంది మరియు తిరస్కరించబడటానికి బాధ్యత వహిస్తుంది. కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ అప్లికేషన్ ఫారమ్‌లతో అందుబాటులో ఉంచబడుతుంది.
5. CGEWHO ఏదైనా లేదా అన్ని అప్లికేషన్‌లకు ఎటువంటి కారణాన్ని కేటాయించకుండానే ముందస్తు అర్హత లేదా అనర్హులను చేసే హక్కును కలిగి ఉంది. ఈ విషయంలో ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు పరిగణించబడవు.
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
CGEWHO
CBC 20105/12/0015/2425

వార్త

స్నేహం నిదానంగా వికసించేది. నెమ్మదిగా వర్ధిల్లేది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల, త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది.

న-నెపోలియన్

# ట్రంప్ తొలి అడుగులపై ఉత్కంఠ!

ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. అమెరికా 47వ అధ్యక్షుడుగా రిపబ్లికన్‌నేత డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. అందులో కొత్తేమీ లేదు. ఎన్నికైన అధ్యక్షుడు ప్రమాణంచేసి శ్వేతసౌధంలోకి అధికార లాంఛనాలతో అడుగుపెడతారు. అయితే ఎటొచ్చీ పదవీబాధ్యతలు తీసుకున్న మరుక్షణంలోనే కొత్త అధ్యక్షుడు చేసే సంతకాలపైనే ఇపుడు అన్ని వర్గాల ఫోకస్ అంతా. అందులోనూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తీసుకునే నిర్ణయాలపైనే ఇపుడు ప్రపంచదేశాలు దృష్టి సారిస్తున్నాయి. అన్నింటికంటే వీటిలో అక్రమవలసల కట్టడి అంశం చర్చకు వస్తోంది. వీటితోపాటు తనముందున్న అధినేత జో బైడెన్ జారీచేసిన ఉత్తర్వులన్నింటినీ రద్దుచేస్తానని ప్రకటించిన ట్రంప్ అధ్యక్షుడుగా తొలి సంతకం చేసిన తర్వాత సుమారు 200కిపైగా ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేస్తారని అంచనా. వీటిలో ముందుగా పది ఉత్తర్వులు ఇపుడు ప్రజల్లో నలుగుతున్నాయి. అన్నింటి కంటే అత్యంత విస్తృత స్థాయిలో ప్రచారంలోకి వచ్చింది సామూహిక అక్రమ వలసదారుల కట్టడి. అక్రమ పత్రాలతో అమెరికాలో నివసించే అర్హతలేని వారందరినీ వెనక్కి పంపించేస్తామని, అవసరమైతే ఇందుకు ప్రత్యేక బలగాలను నియమించి కూడా అక్రమవలసలు నిర్మూలిస్తామని తెగేసి చెపుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు స్పష్టం చేసిన ట్రంప్ ఇపుడు ఈ సామూహిక అక్రమ వలసల కట్టడి నిర్ణయం ఏకపక్షంగా చేస్తున్నారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడుగా కొనసాగిన సమయంలో కూడా అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో భారీ మెజార్టీతో గెలిచారు. అలాగే ఇపుడు రెండోసారి కూడా మేడిన్ అమెరికా నినాదాన్ని కూడా ప్రచారంలోకి తెస్తున్నారు. అక్రమవలసల నిరోధం పేరిట కఠిన చర్యలు ప్రారంభిస్తే ముందుగా మెక్సికో, కెనడా, చైనా, ఇతర గల్ఫ్‌దేశాలకు చెందిన వారిపై ప్రభావం పడుతుందని అంచనా. ఈకోవలో భారతీయులపైనా ఈ ప్రభావం పడుతుంది. ఇక అక్రమ వలసలతోపాటు జన్మతహ పౌరసత్వ విధానాన్ని కూడా రద్దు చేస్తామని ప్రకటించారు. దీనివల్ల అమెరికాలో పుట్టిన విదేశీ పిల్లల తల్లితండ్రులకు ఇపుడు చిక్కులు ఎదురయ్యే ప్రమాదాలు మెండుగా ఉన్నాయి. వీటితోపాటు ట్రాన్స్ జెండర్లను మహిళా క్రీడల్లో అనుమతించే ప్రశ్నేలేదని, వారిని కేవలం పురుషులకు సంబంధించిన క్రీడల్లోనే అనుమతించేవిధంగా రూపొందించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తామని ప్రమాణస్వీకారానికి ముందు నుంచే ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అంతటితో ఆగలేదు. అమెరికన్లలో విశ్వాసం మరింత పెంచుకునే దిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు జాన్‌ఎఫ్ కెనడీ, రాబర్ట్ ఎఫ్‌కెడనీ, మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌ల హత్యకేసు ఫైళ్లను బహిర్గతం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వంలో పారదర్శకత పేరిట ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం భారీ ప్రయోజనాలే చేకూరుస్తుందని అంచనా. మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు తప్పవని అదే దిశగా మరికొన్ని దేశాలపైనా సుంకాల విధింపు ఉంటుందని ముందుగానే హెచ్చరించిన ట్రంప్ కచ్చితంగా అమలు చేస్తారన్న భయాలు కూడా పెరిగాయి. వీటితోపాటుగా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకట్ట వేస్తానన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ జారీచేసిన ఉత్తర్వులు అమలుకాకుండా చూస్తామన్నారు. రెండోసారి ఎన్నికల్లో తన ఓటమిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మద్దతుదారులు క్యాపిటల్ హిల్స్‌పై దాడులు చేసారు. ఈ దాడుల్లో ఇప్పటికీ నిందితులుగా ట్రంప్ మద్దతుదారులు జైళ్లలో ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ముందు 1500 మందికిపైగా మద్దతుదారులకు క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించారు. విదేశీ కంపెనీలు ఏవైనా సరే కనీసం 50శాతం వాటా అమెరికా ఇన్వెస్టర్ల చేతుల్లో ఉండాలన్న షరతులు విధిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు తీసుకువస్తున్నారు. అలాగైనా కూడా కొన్ని విదేశీ కంపెనీలు అమెరికాలో సేవలకు ముందుకు వస్తున్నాయి. వాటిలో చైనాకు సంబంధించి టిక్‌టాక్ ప్రధానంగా నిలిచింది. వీటితోపాటు ట్రంప్ తన తొలి విడత హయాం నుంచి కూడా క్రిప్టోకరెన్సీపై మక్కువ చూపించారు. అందుకు అనుగుణంగా ఆయన సతీమణి మెలానియా ట్రంప్ సొంతంగా మీమ్ కాయిన్‌ను విడుదల చేస్తున్నారు. అప్పటికే ట్రంప్‌కు సొంత మీమ్ కాయిన్ ఉంది. అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన తరుణంలో ఈ బిట్‌కాయిన్ విలువలు గణనీయంగా పెరిగాయి. అలాగే ఇంధన దిగుమతులకు చెక్‌పెట్టాలని నిర్ణయించిన ట్రంప్ స్వదేశంలో చమురు వెలికితీతను మరింత విస్తృతంచేయాలని నిర్ణయించారు. సొంతంగానే చమురు నిల్వలను పెంచుకుంటే దిగుమతి వ్యయం తగ్గుతుందని, వృధా ఖర్చును తగ్గించుకోగలుగుతామని ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అన్నీ సవ్యంగా జరిగితే ట్రంప్ అనుకున్నట్లుగా కేవలం 100 మాత్రమే కాదు బైడెన్ పాలనలో జారీ అయిన కార్యనిర్వాహక ఉత్తర్వులన్నీ కలుపుకుంటే సుమారు 200కిపైగా ఉత్తర్వులపై సంతకాలు చేయవచ్చని శ్వేతసౌధం అధికారులే పేర్కొంటున్నారు. పదవి చేపట్టకముందే ఏడాదిగా జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయగలిగారు. ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధకాండకు తెరపడింది. అదేవిధంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను కూడా నిలిపివేయగలిగితే ట్రంప్‌పై ప్రపంచదేశాల్లో కూడా గౌరవం మరింత పెరుగుతుంది. బాధ్యతలు చేపట్టిన తొలివారంలోనే ట్రంప్ ఈ రెండుదేశాలపై దృష్టిసారిస్తే మరో మారణహోమానికి ఫుల్‌స్టాప్ పెట్టిన వారవుతారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జీవితం అంతకంతకూ తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.



సెనెకా

# ఇజ్రాయెల్-గాజా కాల్పుల ఒడంబడిక ఫలించేనా?

అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపు లా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరంపెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశం ఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు.



రావులపాటి సీతారాంరావు

పాలస్తీనీయన్లు గాజాలో పండుగ సంరంభాలు జరుపుకోవడానికి కారణం ఇజ్రాయిల్-హమాస్ మధ్య సీజ్‌ఫైర్ ఒడంబడిక జరగడం వల్ల. గాజా ప్రాంతంలో కనీసం కొన్నాళ్లయినా శాంతితో సుఖంగా బాంబులూ, రాకెట్ల గొడవ లేకుండా ప్రాణాలు క్షణాల్లో గాలిలో కలిసిపోకుండా బతకొచ్చని! బతుకు విలువ తెలిసిన గాజా ప్రాంత వాసులకు అంతకంటెగొప్పవరం ఏముంటుంది? అమెరికా ప్రసిడెంట్ ట్రంప్, అధ్యక్ష పీఠాన్ని అలంకరించబోయే ముందు అంటే జనవరి 15, 2025 నాడు ఈ ఒడంబడిక సాధ్యపడేలా చేశారు. పదవి నుంచి దిగబోతున్న జోబైడెన్ పూర్తి సహకారం అందించడం వల్లనే ఈసంధి కుదిరిందని అభిజ్ఞుల భోగట్టా! ఖతార్ స్టేట్ మధ్యవర్తిత్వంతో చర్చలు ఒక రకంగా ఫలవంతమయ్యాయి. అందుకనే జనవరి 19 నుంచి ఈ ఒడంబడిక అమలులోకి వస్తుందని ఖతార్ ప్రకటించింది. పట్టుబడ్డ ఇజ్రాయిలీ వాసులనూ, పాలస్తీనీ ఖైదీలను ఇచ్చి పుచ్చుకోవటాలు జరగటమే ఈ ఒడంబడిక మరొక ముఖ్యాంశంగా భావించాలి. 2023 సంవత్సరంలో మొదలైన ఇజ్రాయిల్ దాడి-హమాస్ దాడులకు ప్రతిగా, దాదాపు 15 నెలల తర్వాత ఆగిపోయే సూచనలు ఈ ఒడంబడిక ద్వారా కనపడుతున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజిమెన్ నెతన్యాహు ఒక విధంగా ట్రంప్ ధోరణి వల్ల ఆశాభంగం పొందక తప్పలేదు. ట్రంప్ అధికారంలోకి వస్తే హమాస్‌పై దాడులను వ్యతిరేకించడని నెతన్యాహూ ఆశించాడు. కానీ ట్రంప్ తన రాజకీయ అవసరాల దృష్ట్యా నెతన్యాహు ఆశించిన విధంగా ఈ దాడులను కొనసాగించడానికి ఒప్పుకున్నట్లు లేదు. బైడెన్ బలహీన ధోరణి వల్ల ఇజ్రాయిల్ ఈ దాడులను కొనసాగించిందని రాజకీయ వర్గాలు నమ్మాయి. తర్వాత ట్రంప్ నిర్ణయం ఒక విధంగా ఈ ప్రాంతంలో శాంతికి దారితీసిందిగా భావించవచ్చు. ఎన్నాళ్లు ఈ ప్రశాంతత పాలస్తీనీయులకు దక్కుతుందో కాలమే నిర్ణయిస్తుంది. నెతన్యాహూ రాజకీయంగా నష్టాన్ని ఎదుర్కొన్నాడనే చెప్పాలి. హమాస్‌ను పూర్తిగా అణచివేయడంలో ట్రంప్ సహకరిస్తాడని ఆశించాడు. కానీ అలా జరగకపోవడం వల్ల అతని దేశంలో తీవ్ర వ్యతిరేకతను కొద్ది రోజుల్లో ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు కూడా ఉండొచ్చు. ఇజ్రాయిల్ చిన్నదేశమైనా, అమెరికా లాంటి రాజ్యాల అండతో మదమతిప్పని విధంగా పాలస్తీనీయుల పట్ల, గాజా పట్ల దాడులతో బాంబులతో, ఆధునిక ఆయుధ సంపత్తితో విపరీత నష్టాన్ని కలగచేసింది. పూర్తిగా అణిచివేసే ప్రయత్నం ట్రంప్ రాజకీయ ఎత్తుగడతో ప్రస్తుతానికి భగ్నమయింది. అయితే లెబనాన్‌లోని హెజబొల్లా, హమాస్ బలం,బలగాలు పెద్దఎత్తున ఈసంవత్సర కాలంలో ఇజ్రాయిల్ చేతిలో చాలావరకు దెబ్బతిన్నాయి. కానీ ఇజ్రాయిల్ ఈ సీజ్‌ఫైర్ ఒడంబడికతో పూర్తిగా శత్రువులను రాజకీయంగా మట్టుపెట్టలేకపోయింది. దీనివల్ల ఏనాటికైనా గాజా కూడగట్టుకున్న బలగాలతో, సానుభూతి పరులతో హమాస్, పాలస్తీనా రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. శాంతి పూర్తిగా సాధ్యపడుతుందని నమ్మటం అందువల్ల కుదరకపోవచ్చు. రెండు రాజ్యాల ఏర్పాటుకు హమాస్, ఇజ్రాయిల్ ఒప్పుకొనే అవకాశాలు



చాలా తక్కువ. ప్రపంచ దేశాలు ఎంతగా ప్రయత్నించినా శాంతికోసం ఎన్నిపాట్లు పడ్డా ఈ పరిస్థితి ప్రస్తుత పరిస్థితులలో సుగమం కాకపోవచ్చు. ఒకవేళ హమాస్ వైపు నుంచి దాడులు మొదలవుతే ఇజ్రాయిల్ ఆ నెపంతో సీజ్‌ఫైర్‌ను కాదని తెగింపు ధోరణితో ప్రతిదాడులు పెద్దఎత్తున చేయొచ్చు. హమాస్ దాడుల సాకుతో ట్రంప్ సపోర్టును ఇజ్రాయిల్ సాధించి, ప్రతీకారం తీసుకొనే అవకాశాలు కూడా ఉన్నాయి. హమాస్ పట్టుబడ్డ ఇజ్రాయిలీలను (అందులో ఎక్కువ మంది అమెరికన్లు ఉన్నారు) వదలకపోతే ప్రసిడెంట్‌కాక ముందు ట్రంప్, హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరిక చేయడం అంత తేలిగ్గా మర్చిపోవడం కష్టం. హమాస్ (హరకత్ అల్-ముఖ్వామా అల్ ఇస్లామియా) పాలస్తీనా ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూప్. గాజా ప్రాంతంలోని పడమర భాగాన్ని హస్తగతం చేసుకొని ఇజ్రాయిల్‌తో పాలస్తీనీయుల తరపున దాడులు చేస్తున్న మిలిటెంట్ సంస్థగా భావించవచ్చు. ఇజ్రాయిల్ రాజ్యాన్ని డిఫాక్టోగా గుర్తిస్తుందని కొందరు చెబుతున్నా పాలస్తీనీయులను, గాజాను పూర్తిగా విముక్తి చేయడానికే తీవ్రంగా పాటుపడుతున్నది. ఖతార్ ఆర్థిక సహకారాన్ని హమాస్‌కు అందిస్తుందనే సమాచారం నమ్ముతున్నారు. అంతేగాదు ఎంతవరకు నిజమోకానీ ఖతార్‌కు అమెరికా గుట్టుచప్పుడు కాకుండా ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని కూడా అంటారు. విదేశాంగ విధానాలూ, ఎత్తుగడలూ దౌత్యసంబంధాలు సామాన్యులకు ఒకపట్టాన అంతుపట్టవు. అందుకనే ఎవరు ఏ దేశానికి సహకారం అందిస్తున్నారో ఎవరు ఎవరికోసం పోరాడుతున్నారో మామూలు జనానికి అర్థంకావు. అయితే ఒకటి మాత్రం నిజం. ఇస్లామిక్ దేశాలతో ఇజ్రాయిల్‌కూ- ఇజ్రాయిల్‌తో - ఇస్లామిక్ దేశాలకూ ఏళ్లతరబడి శత్రుత్వం ఉన్న మాటవాస్తవం. అమెరికా యూరప్ దేశాలు ప్రపంచ శాంతి పేరుతో కొన్నాళ్లు తటస్థంగా, యుద్ధాల నివారణకు జోక్యం అవసరమని మరి కొన్నాళ్లు ఇలాంటి దేశాల మధ్య పొగరాజేస్తుంటారు. సీజ్‌ఫైర్ పేరిట సంధి ఒడంబడికలు కొన్నాళ్లు నిప్పును ఆర్పేస్తూనే ఉంటారు. రాజకీయాలు శాశ్వతం కానీ శత్రుత్వాలు శాశ్వతం కావని అంతర్జాతీయ వ్యవహారాలలో నమ్మక తప్పదు. హమాస్ ఇజ్రాయిల్ కనుక రెండు దేశాల ఏర్పాటులో సహకరిస్తేనే శాశ్వతంగా ఈ పోరాటాలకు విముక్తి కలుగుతుంది. రాజకీయ అవసరాలూ, దేశాలమధ్య ఏర్పడుతున్న అనేక ఇబ్బందులు ప్రక్కనపెట్టి నిజాయితీతో ఈ దురదృష్ట ప్రజల అవస్థలు, రెండువైపుల నుంచీ గమనిస్తే హృదయ విదారకమైన దారుణాలతోపాటు, కన్నీరు తెప్పించే వాస్తవాలు బయటకు వస్తాయి. గాజా ప్రాంతంలోని ప్రజలు తిండికి మొహం వాచి అల్లలాడుతున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడ్తున్నారు. రోగాల బారిన పడి దేవుడా మాకెవరు దిక్కు అని విలపిస్తున్నారు. పాలస్తీనా ప్రాంతంలోని ప్రజలకు ఏదో ఒక విధంగా ప్రపంచ దేశాలు దారి చూపించకపోతే ఈ సీజ్‌ఫైర్‌లూ, శాంతిమాటలు కల్లిబొల్లి కబుర్లుగానే మిగిలిపోతాయి. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ బలమైన దేశాలమాటకు కట్టుబడిన సంస్థగానే మిగిలిపోతుంది. ఎప్పుడో ఏమూలనో యు.యన్ తరపున వ్యవహరించే యు.యన్ పీస్ కీపింగ్ ఫోర్స్ నామమాత్రంగానే సహాయపడ్తుంది. అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపులా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరం పెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశంఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు. ●

# వ్యాపార ప్రయోజనాలు..ఉద్యోగుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం

మహమ్మద్ ఆరిఫ్

ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా డ్యూటీకి వెళ్లాలని ఎల్ అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఎంతసేపు ఇంట్లో కూర్చుంటారు? ఎంతసేపు భార్యలను చూస్తూ ఉండగలరు? అని ప్రశ్నించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ సైతంఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వారానికి 70గంటలు పనిచేయాలనిచెప్పుకొచ్చారు. అంతేకాకుండా 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం అవుతున్నది. ఉద్యోగుల ఆరోగ్యాల గురించి పట్టించుకోకుండా కేవలం లాభాన్నే పరమావధిగా భావించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే 55 గంటలకంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతిచెందుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత 90గంటలు పని చేయాలన్న సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని బాలివుడ్ కథనాయిక దీపిక పదుకొణె పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను, కంపెనీ వివరణను తప్పుపట్టారు. 90 గంటలు పని చేయాలనే ఆలోచన మాత్రం ఆమోదయోగ్యం కాదని పారిశ్రామిక వేత్త హర్ష్ గోయెంకా స్పందించారు. పనిని,వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయాల్సిన అవసరముందన్నారు. ఎక్కువ గంటలు పని చేసినంత మాత్రాన ఉత్పాదకత ఏమీపెరగదని, కుటుంబం, మానసిక ఆరోగ్యం ప్రతీ వ్యక్తికి ముఖ్యమని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ,ఎండీ రాధికా గుప్తా అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ స్పందిస్తూ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ విషయంలో అనుసరిస్తున్న విధానాలను ఇతరులపైకి రుద్దొద్దని ప్రముఖులకు సూచించారు. ఎక్కువ సేపుపనిలో నిమగ్నమైతే భార్యకూడా పారిపోతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదని, ఈ విషయం అర్థమైనప్పుడు మన జీవితం సరళంగా మారుతుందన్నారు. కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాల కోసం కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎన్ని గంటలు పని చేశామనేది కాదు. ఎంత క్వాలిటీగా పని చేశామనేది ముఖ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అభిప్రాయపడ్డారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీయే ముఖ్యమని, ఆదివారాలుతనను చూస్తూ ఉండడమే తన భార్యకు ఇష్టమని సీరమ్ ఇనిస్టిట్యూట్ సీఈఓ అదర్ పూనావాలా పేర్కొన్నారు. పనితో పాటు జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విద్యావంతులు, ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవ్యక్తులే ఇలా మాట్లాడడం సబబు కాదని మాజీ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా పేర్కొన్నారు. వారానికి 90 గంటలు అంటే ప్రతి రోజు 12 గంటల పాటు పని చేయాల్సిందే. ఒక్కరోజు కూడా సెలవుకూడా ఉండదు. అదే సండే లాంటి రోజుల్లో సెలవుతీసుకొని 90గంటలు భర్తీ చేయాలంటే ఆరురోజుల పాటు13గంటలు పనిచేయాలి. వారానికి 70గంటలు పని చేయాలంటే ఏడు రోజులపాటుసెలవు తీసుకోకుండా రోజుకు పదిగంటలపాటు పనిచేయాల్సి ఉంటుంది. ఆరు రోజుల్లో 70 గంటలు పనిచేస్తే రోజుకు దాదాపు 12 గంటలు పని చేయాల్సిఉంటుంది. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చఉన్నది. వారానికి 70 గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు పెరుగుతుందని న్యూరా లజిస్టులు హెచ్చరిస్తున్నారు. 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా అధికబరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహంవంటి ప్రమాదంకూడా ఉంటుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా అధిక పని గంటలు అమలు చేస్తే మహిళా కార్మికులపై ఇంకా తీవ్ర ఒత్తిడి పెరిగే అవకాశముంది. ●

# ఉద్యోగ అవకాశాలపై సంక్షోభాల ప్రభావం

డి జె మోహన రావు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉందని కార్మిక మార్కెట్లు పూర్తిగా కోలుకోవడం కష్టమని జనవరి 16వ తేదీనాడు విడుదల చేసిన ప్రపంచ ఉపాధి సామాజిక దృక్పథం పోకడలు 2025 నివేదిక తెలిపింది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలను అతివ్యాప్తి చేయడం వల్ల ఏర్పడే కార్మిక మార్కెట్ అంతరాయ పరిధి పరిణామాలను నివేదిక కవర్ చేస్తుంది. కార్మికుల సమూహాలలో ప్రపంచ నమూనాలు, ప్రాంతీయ వ్యత్యాసాలు ఫలితాలను విశ్లేషిస్తుంది. ఉత్పాదకత,ఉద్యోగ నాణ్యత, ఉద్యోగ అవకాశాలపై వివిధ సంక్షోభాల ప్రభావం ఈ పోకడలు ప్రపంచవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని ఎలా దెబ్బతీస్తాయనే దానిపై నివేదిక ప్రత్యేక శ్రద్ధచూపుతుంది. 2024లో శ్రామిక శక్తికి అనుగుణంగా ప్రపంచ ఉపాధివృద్ధి చెందిందని,నిరుద్యోగ రేటును 5శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. యువత నిరుద్యోగం స్వల్పంగా మెరుగుపడి 12.6 శాతంగా ఉంది. అనధికారిక పని, పని పేదరికం మహమ్మారి పూర్వ స్థాయికి తిరిగి వచ్చాయి. తక్కువ ఆదాయ దేశాలు మంచి ఉద్యోగాలను సృష్టించడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాతావరణ మార్పుల వ్యయాలు, అపరిష్కృత రుణసమస్యలు వంటి సవాళ్లను నివేదిక ఎత్తి చూపింది, ఇవి కార్మిక మార్కెట్లను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. 2023, 2022లో వరుసగా 3.3, 3.6 శాతంగా ఉన్న ఆర్థికవృద్ధి 2024లో 3.2శాతానికి పడిపోయింది. 2025లో కూడా ఇదే స్థాయిలో వృద్ధి నమోదవుతుందని మధ్యకాలికంగా క్రమంగా క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉంది. వేతనాల విలువను తగ్గిస్తుంది, నివేదిక కనుగొంటుంది. వాస్తవ వేతనాలు కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు ఇప్పటికీ మహమ్మారి ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి కోలుకుంటున్నాయి. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉందని ఇది వేతనాల విలువను తగ్గిస్తుందని నివేదిక పేర్కొంది. కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో నిజమైన వేతనాలు మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు మహమ్మారి, ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి ఇంకా కోలుకుంటున్నాయి. తక్కువ ఆదాయ దేశాలలో కార్మిక శక్తి భాగస్వామ్య రేట్లు తగ్గాయని, అధిక ఆదాయ దేశాలలో, ప్రధానంగా వృద్ధ కార్మికులు, మహిళల్లో పెరుగుతున్నాయని నివేదిక కనుగొంది. ఏదేమైనా, లింగ అంతరాలు విస్తృతంగా ఉన్నాయి. శ్రామిక శక్తిలో తక్కువ మంది మహిళలు ఉన్నారు. ఇది జీవన ప్రమాణాలలో పురోగతిని పరిమితం




చేస్తుంది. యువతలో భాగస్వామ్యం గణనీయంగా పడిపోయింది. చాలా మంది విద్య, ఉపాధి,శిక్షణ (నీట్)లో లేరు. ఈ ధోరణి ముఖ్యంగా అల్పాదాయ దేశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ యువకుల నీట్ రేట్లు మహమ్మారికి ముందు చారిత్రక సగటు కంటే దాదాపు 4శాతం పాయింట్లు పెరిగాయి. ఇది వారిని ఆర్థిక సవాళ్లకు గురిచేస్తుంది. తక్కువ ఆదాయ దేశాలలో నీట్ రేట్లు 2024లో పెరిగాయి. యువకులు 15.8 మిలియన్లు (20.4 శాతం), యువతులు 28.2మిలియన్లు (37.0 శాతం) చేరుకున్నారు. ఇది 2023 నుండి వరుసగా 5 లక్షలు,7లక్షలు, పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 2024లో 8.58 కోట్ల యువకులు (13.1 శాతం), 17.33 కోట్ల యువతులు (28.2 శాతం) నీట్‌కు హాజరయ్యారు. పని చేయాలనుకుని ఉన్నా కానీ ఉద్యోగం లేని వ్యక్తుల అంచనా సంఖ్య 2024లో 40.2 కోట్లకు చేరుకుంది. వీరిలో 18.6 కోట్ల మంది నిరుద్యోగులు, 13.7 కోట్ల మంది తాత్కాలికంగా పనికి అందుబాటులో లేనివారు,7.9 కోట్ల మంది నిరుత్సాహపరులైన కార్మికులు ఉద్యోగాల కోసం వెతకడం మానేశారు. మహమ్మారి తర్వాత ఈ అంతరం క్రమంగా తగ్గుతున్నప్పటికీ వచ్చే రెండేళ్లలో ఇది స్థిరపడుతుందని భావిస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ,డిజిటల్ టెక్నాలజీల్లో ఉద్యోగ వృద్ధికి ఉన్న అవకాశాలను ఈ అధ్యయనం గుర్తించింది. సోలార్, హైడ్రోజన్ విద్యుత్ పెట్టుబడులతో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ఉద్యోగాలు 1.62కోట్లకు పెరిగాయి. ఏదేమైనా ఈ ఉద్యోగాలు అసమానంగా పంపిణీ చేయబడ్డాయి. దాదాపు సగం తూర్పు ఆసియాలో ఉన్నారు. డిజిటల్ టెక్నాలజీలు కూడా అవకాశాలను అందిస్తున్నాయని,అయితే ఈ పురోగతి నుండి పూర్తిగా ప్రయోజనం పొందడానికి చాలా దేశాలకు మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు లేవని నివేదిక పేర్కొంది.సామాజిక న్యాయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గౌరవప్రదమైన పని, ఉత్పాదక ఉపాధి అవసరమనిఐఎల్వో పేర్కొంది. ఇప్పటికే దెబ్బతిన్న సామాజిక ఐక్యత, పెరుగుతున్న వాతావరణ ప్రభావాలు, పెరుగుతున్న అప్పులను నివారించడానికి, కార్మికమార్కెట్ సవాళ్లను ఎదుర్కోవడానికి, న్యాయమైన, మరింత సుస్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి ఇప్పుడు చర్యలు తీసుకోవాలి అని తెలిపింది. ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనకు తోడ్పడేందుకు నైపుణ్య శిక్షణ, విద్య, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టాలి. అసమానతలను తగ్గించడానికి సామాజిక భద్రత, సురక్షితమైన పని పరిస్థితులకు మెరుగైన ప్రాప్యతను అందించాలి. తక్కువ ఆదాయ దేశాలు స్థానిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి రెమిటెన్స్‌లు, దయాస్పోరా నిధులనుఉపయోగించుకోవచ్చు. దక్షిణాసియాలో సాపేక్షంగా అధిక వృద్ధి రేట్లను సూచిస్తూ నివేదిక భారతదేశవృద్ధి పనితీరు ద్వారా నడపబడుతుందని పేర్కొంది. 2024లో జీడీపీ 6.2శాతం, 2025లో 5.8 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసిన దక్షిణాసియాలో జీడీపీ పనితీరుకు భారత్ వృద్ధి ఊతమిస్తోంది అని తెలిపింది.2024లో 6.9శాతంగా, 2025లో 6.4 శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. మానిటరీ పాలసీ సడలింపు, బలమైన దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులే భారత్ వృద్ధికి కారణమని అంతర్జాతీయ మానిటరింగ్ ఫండ్ వంటి అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. ●

# ప్రజావాక్కు



## పరిస్థితి చేయి దాటిపోతుంది!

తెలుగు దేశంపార్టీ సభ్యత్వనమోదు కోటిమందికి చేరుకున్న సందర్భంగా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, కార్యకర్తే అధినేత, కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారుఅని కీర్తించారు. అయితే ఇదే సందర్భంలో కొంతమంది ఎమ్మెల్యేలు తప్పులు చేస్తున్నారు అనికూడా చెప్పటం జరిగింది. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కార్యకర్తల పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్యంగా ఎన్నికల ముందు,తర్వాత పార్టీ కండువా కప్పుకున్న ఇతర పార్టీలనేతలు కార్యకర్తలతో సఖ్యతగా ఉండకపోగా వారినే వేధింపులకు గురి చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరల 2019 ఫలితాలు పునరావృతం అవుతుంది! కనీసం మండల స్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి వాస్తవాలు తెలుసుకుంటే నష్ట నివారణకు అవకాశం ఉంటుంది!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## యుద్ధానికి ముగింపెప్పుడు?

ఇజ్రాయెల్ పాలన , రష్యా ఉక్రెయిన్ యుద్ధాలు ముగిసి శాంతి నెలకొంటున్ననేపథ్యంలో ఒకశాంతి రేఖ వీస్తుంది. అది ప్రపంచ ఆహార సరఫరా గొలుసులు పైన పాజిటివ్ లైన్‌లో ప్రయాణంచేయాలి. ఈశాంతి రేఖలువల్లఇండియా మిడిల్ ఈస్ట్ ఎకనామిక్ కారిడార్ అభివృద్ధిలోకి రావచ్చు. అయితే యుద్ధం వల్ల ఇండియా ఆడిబుల్ ఆయిల్ మిషన్ ప్రారంభించింది. కానీ యుద్ధం మూలంగా ఆ నాలుగు దేశాలు కోల్పోయిన మానవ వనరులు అపారం అయినవి. ఆయిల్‌కొరతతో ఆఫ్రికా యూరప్‌దేశాలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఇప్పటికైన శాంతి వెల్లివిరియాలి.

- భారత అవినాష్, జనగామ

## రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇవ్వబోయే రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి. గత 10 సంవత్సరాల క్రితంనుండి దరఖాస్తు చేసిన పిల్లలపేర్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. పిల్లల పేర్లు రేషన్‌కార్డులలో లేకపోవడం వలన కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, నివాసం సర్టిఫికెట్,ఇతర స్టడీఅవసరాల నిమిత్తం చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. పెండింగ్‌లోఉన్న పిల్లలపేర్లు చేర్చి నూతన రేషన్ కార్డులను ఇవ్వాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## మూడో శనివారం హాలిడే?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి మూడవ శనివారం అన్ని ఆఫీసులకూ నోవర్కింగ్ డేఅని స్కూల్స్ కూడా నో టీచింగ్ డే అని పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని అందరూ ఉద్యోగులు కూడా పరిశుభ్రతను పాటించాలని, మొత్తం చెత్తను తీసివేయాలని, ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు. ఇది చాలా సంతోషించదగ్గవిషయం. అయితే ప్రైవేటు పాఠశాలలో ఈఅంశాన్ని పాటించరు. ఎందుకంటే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలు పరిశుభ్రంగా ఉంటారు. వారు డబ్బున్నవారు.చెత్తనితీయడానికి అక్కడ యాజమాన్యం ఆయాలను పని మనుషులని పెడతారు.ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న పిల్లలు చేత చెత్తను ఎత్తడం, చదువు చెప్పకుండా వారి చేత ఈ పనులు చేయించడం కొంచెం బాధాకరంగా అనిపిస్తుంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## ఉరే సరి

గత కొన్ని నెలల కిందట కోలకత్తాలో జూనియర్ వైద్యురాలు దారుణ హత్యాచారానికి గురై మరణించింది. ఆమె మరణానికి కారకుడైన నిందితుడికి కోర్టు తీర్పు ఇవ్వబోతుంది. దేశ ప్రజలు ఈ తీర్పు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిందితుడికి ఉరి శిక్ష విధించాలని దేశం మొత్తం కోరుతుంది. మహిళలపై ఎక్కడ మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కోర్టు తీర్పు ఇవ్వాలని దేశంలో మహిళలంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. తీర్పు కాస్త ఆలస్యమైనా కానీ నిందితుడు కచ్చితంగా చట్టం చేసిన శిక్షలను తప్పించుకోలేదు. అని ఈ తీర్పు నేరస్తులకు భయం కలిగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

## సోమరులను తయారు చేయకూడదు

ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో జరగబోయే ఎన్నికలలో ఇటు ఆప్ పార్టీ, అటు బి.జె.పి, కాంగ్రెసు పార్టీలు పోటా పోటీగా విచక్షణారహితంగా ఉచితాల మీద ఉచితాలను,ఇతర సదుపాయాలను యిస్తామని వాగ్దానాలను ప్రవహింపజేస్తున్నారు.ఇవి పూర్తిగా లంచాల వంటివే. ఇవి పన్నుల రూపేణా చెల్లించే ప్రజల సొమ్ము. ఈ ఉచితాలను నిత్యం విమర్శించే బి.జె.పి. కూడా ఈ రొంపిలోకి దిగిపోయింది. ఏంచేస్తాం? ఈ ఉచితాల వాగ్దానాల మీదనే కదా రాజకీయ నాయకులు తమ ప్రభుత్వాలను నిర్మించుకొనిఆపైప్రజలను లంచాలతో పీడించుకుతినేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: tpage@vaartha.com)

# కుమారుడు పోషణ బాధ్యత తల్లికే సొంతం

## అతుల్ సుభాష్ ఆత్మహత్య కేసులో సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 20:** తన భార్య తనను మానసిక వేధింపులకు గురిచేస్తోందని 40 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ ఏకైక కుమారుడు ఆతనిభార్య నిఖితా సింఘానియతోనే ఉంటాడని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎస్సీ శర్మల బెంచ్ ఈకేసును విచారించి సోమవారం తీర్పు వెలువరించింది. సుభాష్ తల్లి అంజుదేవి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించారు. తమ మనవడిని తమకు అప్పగించాలని, వారు ఎక్కడ దాచి ఉంచిందీ కూడా చెప్పడంలేదని, గోప్యంగా ఉంచుతున్నారని కోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. అలాగే చిన్నారితో విడియోల లింక్‌లో మాట్లాడిన తర్వాత కోర్టు సింఘానియా న్యాయవాదిని ఈ బాలుడిని తమముందు హాజరుపరచాలని చెప్పారు. ఇదిలా ఉండగా పిటిషనర్లు ఒక వారం రోజులు వ్యవధి ఇస్తే సమగ్ర అఫిడవిట్ దాఖలు చేస్తామని కోరారు. అయితే జస్టిస్ నాగరత్న ఆ విజ్ఞప్తిని తిరస్కరించారు. ఇదొక హెబియస్‌కార్పస్ పిటిషన్ అని మేం పిల్లాడినిచూడాలనుకుంటున్నామని, ముందు ఆతడిని కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించి మరో తేదీన ఈ కోర్టు విచారణచేస్తుందని అన్నారు. అనేకసార్లు విచారణల్లో బెంచ్ ఆ బాలుడిని చూపించాలని ఆదేశించింది. అంతకుముందు ఇదే నెలలో సింఘానియా కోర్టుకు పిటిషన్ చెపుతూ బోర్డింగ్ స్కూలు విద్యార్థి తనకుమారుడుని హర్యానాలోని ఫరీదాబాద్ స్కూలులో చదువుకుంటున్నాడని తెలిపింది. అతుల్‌భార్య సింఘానియా అరెస్టు తర్వాత అతుల్ తల్లితండ్రులు అంజుదేవి, పవన్‌కుమార్‌లు తమ మనవడిని తమకు అప్పగించాలని డిమాండ్‌చేసారు. సింఘానియాకు కానీ ఆమె కుటుంబీకులు కానీ తమ మనవడి వివరాలు తెలియకుండా గోప్యంగా ఉంచుతున్నారని వాదించారు. అయితే సింఘానియా మాత్రం తన కుమారుడు తన మేనమామ సుశీల్ సింఘానియా వద్ద ఉన్నా డని తెలిపింది. ఆతర్వాత ఎక్కడ ఉన్నాడో కూడా చెప్పకపోవడంతో కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల పోలీస్‌శాఖలనుబాలుడి ఆచూకీతో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తన బామ్మతో బాలుడు కనీససమయం కూడా గడపలేదని కోర్టు అంగీకరించింది. అయితే ఈకేసులో బాలుడు పిటిషనర్ నానమ్మ చెంతనే ఉండాలని లేదని జస్టిస్ నాగరత్న చెప్పారు. అంతేకాకుండా సరైన దిగువకోర్టులో బాలుడి కస్టడీ కోసం పిటిషన్ వేసుకోవాలని సూచించారు. 2019లో అతుల్ సుభాష్, నికితా సింఘానియాల పెళ్లి అయింది. 2020లో కుమారుడు జన్మించాడు. 2021లో సింఘానియా దంపతులు బెంగళూరుకు మారిపోయారు. 2022లో సుభాష్‌పై ఆమె కుటుంబ కలహాల కోర్టులో కేసులు నమోదు చేసారు. రెండేళ్ల తర్వాత సుభాష్ తన బెంగళూరు ఫ్లాట్‌లోనే గత ఏడాది డిసెంబరు 9న చనిపోయాడు. 81నిమిషాల విడియో, 24 పేజీల స్యూసైడ్‌నోట్ రాసి చనిపోయిన అతుల్ సింఘానియా ఆమె కుటుంబం తనపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, తనపైనా, తన తల్లిదండ్రులపైన కేసులు వేసి మూడు కోట్లు డిమాండ్ చేస్తోందని వాదించారు. ఇలాంట ి కేసుల్లో న్యాయవ్యవస్థ కూడా మహిళల పక్షపా తిగా మారుతోందని, చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని, మహిళల రక్షణకున్న చట్టాలను ఇతర మార్గాల్లో దుర్వినియోగపరుస్తున్నారని వాదించారు.

## పరిహారం సొమ్ము వద్దన్న ఆర్జీకర్ మృతురాలి తల్లిదండ్రులు



**కోల్‌కత్తా, జనవరి 20:** ఆర్జీకర్ ఆసుపత్రిలో పిజివైద్యవిద్యార్థిని హత్యాచారంకేసులో ఏకైక నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు శిక్ష విదించిన న్యాయస్థానం హతురాలి కుటుంబానికి 17 లక్షలరూపాయలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. అయితే మృతురాలి తల్లితండ్రులు తమకు ఎలాంటి పరిహారం వద్దని కోర్టుకు నివేదించారు. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ ఈ కేసును విచారించి సీల్దాకోర్టులో సోమవారం తీర్పును వెలువరించారు. యావజ్జీవఖైదు శిక్షను విధించడంతోపాటు మృతురాలి కుటుంబానికి రూ.17లక్షలు చెల్లించాలని ఆదేశించారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసులు వంటి కోవలోకిరాదని అందువల్లనే మరణశిక్షను విధించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. తీర్పు వెలువరించే సమయంలో కోర్టుహాలులో ఉన్న మృతురాలి తల్లితండ్రులు తమకు ఎలాంటిపరిహారం వద్దని న్యాయం కావాలని అన్నారు. జడ్జి స్పందిస్తూ తాను ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసానని, వారికి ఇష్టమైన సమయంలో ఈ సొమ్మును వినియోగించుకోవచ్చని, అయితే ఈ పరిహారం హత్యాచారం జరిగినందుకు ఇచ్చింది కాదని, న్యాయపరంగా ఉన్న అంశాలను పరిగణనలోనికి ఇచ్చినదని అన్నారు. అయితే నిందితుడిపై నమోదయిన అభియోగాలు రుజువు అయ్యాయని అందువల్లనే ఆతడిని సాక్ష్యాల ఆధారంగానే దోషిగా తేల్చినట్లు తెలిపారు. ప్రాసిక్యూషన్ నిందితుడికి మరణశిక్షే సరైనదని వాదించింది. సమాజంలో న్యాయంపై ఉన్న విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి నిందితులకు మరణశిక్ష వేయాలని కోరారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రాదని అలాంటి కేసులకు మరణశిక్ష విధించడం జరుగుతుందని జడ్జి తిరస్కరించారు.

# ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష

### కేరళ కోర్టు సంచలన తీర్పు



**తిరువనంతపురం, జనవరి 20:** తన చెలికాడికి కూల్‌డ్రింక్‌లో విషం ఇచ్చి హత్యచేసిన నేరం రుజువుకావడంతో 24 ఏళ్ల మహిళకు కేరళ కోర్టు సోమవారం మరణశిక్ష విధించింది. గ్రీష్మ అనే మహిళ తనతో ఉన్న 23 ఏళ్ల ప్రియుడు షారోన్‌రాజ్‌ను అంతంచేయాలనినిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడింది. వారి మధ్యఉన్న బంధం తెంచుకోడానికి ప్రియుడిని అంతమొందించడమే ఏకైకమార్గంగా ఆమె భావించింది. స్థానిక కోర్టు గ్రీష్మ ఆమె మేనమామలను దోషులుగా నిర్ధారించింది. ఈకేసులో నిందితురాలి వయసును చూసి క్షమించాల్సిన అవసరం లేదని నేర తీవ్రత దృష్ట్యా వారికి మరణశిక్ష విదించాల్సి వస్తోందని అలాగే ఆమె విద్యాపరమైన ఉన్న తలక్ష్యాలను కూడా పరిగణనలోనికి తీసుకోలేమని వెల్లడించింది. అయితే అంతకుముందు ఎలాంటి నేరచరిత్రలేకపోయినా ఆమె తల్లితండ్రులకు ఒక్కతే కుమార్తె అని చూసినా కూడా నేర తీవ్రతముందు అవన్నీ పరిగణనలోనికి తీసుకోలేమని న్యాయమూర్తి అన్నారు. క్రమానుగతంగా సాక్ష్యాలు, శాస్త్రీయ ఆధారాలను చూపించి నేరం రుజువుపరిచింది. కేరళలో అతిపిన్న వయసులో మరణశిక్ష పడిన మొట్టమొదటి ఖైదీగా గ్రీష్మ నిలిచింది. బాధితురాలి న్యాయవాది మాట్లాడుతూ సాక్ష్యాలను కోర్టు అంగీకరించిందని తాను కోర్టులో వాదనలు వినిపిస్తున్న సమయంలోనే గుర్తించానని, కోర్టు సాక్ష్యాలను విశ్వసించిందని, అయితే ఈ తీర్పు అత్యంత అరుదైన కేసుగా పరిగణించి శిక్షను తగ్గించాలని కోరామన్నారు. అంత తీవ్రస్థాయి తీర్పు బాధితురాలికి అవసరంలేదని మరణశిక్షను జీవితఖైదుగా మార్చాలని కోరినట్లు తెలిపారు. అయితే నేరం చేసిన తీరును పరిగణనలోనికి తీసుకుంటే నిందితురాలికి మరణశిక్షే కరెక్టని ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ విఎస్ వినీత్‌కుమార్ తెలిపారు. 2022లో గ్రీష్మ తన బాయ్‌ఫ్రెండ్‌కు ఒక ఆయుర్వేదిక్ టానిక్‌లో విషం కలిపి తాగించింది. 11రోజుల తర్వాత అన్ని అవయవాలు దెబ్బతిని చనిపోయినట్లు తేలింది. రాజ్ తనతో ఉన్న బంధాన్ని తెంచుకునేందుకు ఇష్టపడకపోవడంతోనే ఈదుశ్చర్యకు పాల్పడింది. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తితో తన పెళ్లి కుదిరిందని అయినా కూడా రాజ్ తన వెంటపడుతుండటంతో ఈ దురాగతానికి పాల్పడింది. పారాసిటమాల్ మాత్రలు పండ్లరసంలో కలిపి తాగించేందుకు ప్రయత్నించింది. అయితే ప్రియుడు ఆ రసం రుచి లేకపోవడంతో తాగడానికి నిరాకరించాడు. తిరువనంతపురం జిల్లాలోని పరస్సల గ్రామానికి చెందిన రాజ్ బిఎస్సీ రేడియాలజీ విద్యార్థి. ఈకేసులో గ్రీష్మ ఐపిసిలోని హత్య, హత్యకు కుట్ర, నమ్మకద్రోహం వంటి అభియోగాల కింద శిక్షార్హురాలని ప్రాసిక్యూషన్ వాదించింది. సాక్ష్యాలు ధ్వంసం చేసేందుకు కూడా యత్నించిందని మరో సెక్షన్ పెట్టారు. నిందితురాలి తల్లిని కూడా కస్టడీలోకి తీసుకున్నప్పటికీ ఆధారాలు సాక్ష్యాలు లేనందున ఆమెను విడుదల చేసారు.

## డొనాల్డ్ ట్రంప్ డిన్నర్‌లో నీతా అంబానీ చీరె ప్రత్యేకతలు!



**వాషింగ్టన్, జనవరి 20:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యేం దుకు దేశవిదేశాల నుంచి అతిరథమహారథులు వాషింగ్టన్‌కు తరలివచ్చారు. వారికోసం ట్రంప్ ప్రత్యేక డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ విందుకు రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీతోపాటు ఆయన భార్య నీతా అంబానీ హాజరయ్యారు. అయితే ఈ డిన్నర్‌లో నీతా అంబానీ ధరించిన చీరె అందరినీ ఆకర్షించింది.

కాంచీపురం నేతతో నలుపు రంగు చీరలో నీతా అంబానీ మెరిసిపోయారు. అలాగే బ్లాక్ కలర్ ఫ్లవర్ బ్లౌజ్‌తోపాటు శతాబ్దాల నాటి ఆభరణాలను సైతం ఆమె ధరించారు. ప్రముఖ కళాకారుడు బి.కృష్ణమూర్తి ఈ చీరెను నేశారు. అలాగే బ్లౌజ్‌ను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్‌మల్హోత్రా డిజైన్ చేశారు. చెవులు, మెడ, చేతికి పచ్చని పూసలు, రాళ్లతో పొదిగిన ఆభరణాలను ఆమె ధరించారు.

అలాగే చేతి మణికట్టుకు సైతం పచ్చని రాయితో చేసిన ఆభరణాన్ని ధరించి.. ఈ డిన్నర్‌లోనే నీతా అంబానీ మెరిసిపోయారు. మొత్తం స్వదేశీ వస్తువులను ఇలా ధరించడం ద్వారా నీతా అంబానీ భారత్‌పై ఉన్న తన అనుబంధాన్ని మరింత దృఢపరుచుకొన్నారు.

ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఈ నెల 18న ముకేష్ అంబానీ దంపతులు అమెరికాకు చేరుకున్నారు. తర్వాత ట్రంప్‌ను కలిసి.. ఈ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. అందుకు సంబం ధించిన ఫొటోలు, విడియోలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ట్రంప్ సారథ్యంలో భారత్, అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతాయన ముకేష్ అంబానీ ఆశాభావం వ్యక్తం చేశారు.



## శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత!

### వెల్లడించిన ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు

**తిరువనంతపురం, జనవరి 20:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకరవిళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండునెలల పాటు జరిగే మండల, మకరవిళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండలపూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజుల పాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టిడిపి తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని, ఆ తర్వాత మేల్శాంతి అరుణ్‌కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. హరివరాసనం పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

## జెఎంఎం ఉపాధ్యక్షురాలిగా కల్పనా సోరెన్



**గాండీ(జార్ఖండ్), జనవరి 20:** గాండీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ సతీమణి కల్పనాసోరెన్‌ను పార్టీ ఉపాధ్యపదవికి నియమితులవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోజరిగే పార్టీ జాతీయ కన్వెన్షన్‌లోనే సోరెన్ ఈనిర్ణయం ప్రకటిస్తారని అంచనా. కల్పన కూడా పార్టీ బాధ్యతలు స్వీకరించి మరింత పటిష్టం చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. ఈ కన్వెన్షన్‌లో జెఎంఎం ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన రికార్డుస్థాయి మెజార్టీని మరింతపెంచేదిశగా చర్చలు కూడా జరపాలని నిర్ణయించింది. జెఎంఎం 34స్థానాలను గెలిచిన సంగతి తెలిసిందే. బీహార్,అసోం, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌ఘర్, తమిళనాడునుంచి వచ్చే ప్రతినిధులు కూడా ఈసారి కన్వెన్షన్‌లో పాల్గొంటారని పార్టీప్రతినిది ఒకరు తెలిపారు. జెఎంఎం గతంలో 2021లో కన్వెన్షన్ నిర్వహించింది. కొవిడ్‌కారణంగా నామమాత్రంగానే ఈ సదస్సును పూర్తిచేసుకుంది. అయితే ఈసారి భారీస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించింది. దీనివల్ల పార్టీ ఇతర రాష్ట్రాల్లో విస్తరించే అవకాశంకూడా ఉంటుందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే పార్టీ కన్వెన్షన్ రాంచీలోనా లేక దుంకాలోనా అన్నది నిర్ధారణకాలేదు. స్టార్ క్యాంపెయి నర్‌గా కల్పనా సోరెన్ ఈసారి ఎన్నికల్లో వందకుపైగా ర్యాలీల్లో ప్రసంగించారు. ఇండియా కూటమి విజయంలో ఆమె కూడా కీలకపాత్రపోషించారు. పార్టీ వెల్లువలాంటి విజయానికి ఆమె కీలకంగా నిలిచారు. అందుకోసమే ఇపుడు పార్టీలో ఆమెకు క్రియాశీలక భూమిక ఇవ్వాలని నిర్ణయించారు. పార్టీ ఉపాధ్యక్షపదవికి ఆమెను నామినేట్ చేస్తారని అంచనా. అంతకుముందే కల్పనా సోరెన్ రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధిసంక్షేమకమిటీకి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. స్పీకర్ రవీంద్ర నాథ్ ఆధ్వర్యంలో మొత్తం 25 హౌస్‌కమిటీలు కూడా ఏర్పాటుచేసారు. ఇండియాకూటమి ప్రచారంలో కూడా జార్ఖండ్ ఝుకేగానహీ ఇండియా రుకేగా నహీ అన్ననినాదాన్ని బహుముఖ ప్రచారంలోకి తెచ్చారు.

# భారత్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు..



**న్యూఢిల్లీ, జనవరి 20:** ఈ నెల 26న జరిగే 76వ గణతంత్రదినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతో పాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పనితీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ వన్యప్రాణి సంరక్షులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిధులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎతైన మానవ పిరమిడ్‌ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈటీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్‌రికార్డ్స్ సహా 33ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1934 నుంచి ఇప్పటి వరకు డేర్‌డెవిల్స్ టీమ్ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీడే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## భయపెడుతోన్న మౌంట్‌ఇబు అగ్నిపర్వతం 20 రోజుల వ్యవధిలో 1000 సార్లు విస్ఫోటం!



**జకార్తా, జనవరి 20:** ఇండోనేసియా ప్రజలను మౌంట్ ఇబు అగ్నిపర్వతం వణికిస్తోంది. ఒక్క జనవరి నెలలోనే వెయ్యిసార్లు విస్ఫోటం చెందిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నార్త్ మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపంలోని మౌంట్ ఇబు జనవరి నుంచి విస్ఫోటం చెందుతూనే ఉంది. ఇప్పటివరకు దాని నుంచి గాలిలోకి 0.3 కి.మీ. వరకు బూడిద ఎగసిపడింది. తాజాగా ఆదివారం 1.5కి.మీ. మేర పైవరకు బూడిద కనిపించింది. మౌంట్ ఇబు అబ్జర్వేషన్ పోస్ట్ వరకు శబ్దం వినిపించిందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఇక ఒక్క ఆదివారమే 17సార్లు అగ్నిపర్వతం బద్ధలైందని తెలిపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చుట్టుపక్కల ఆరు గ్రామాల్లోని మూడు వేల మంది గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు అధికారుల హెచ్చరికలను పాటించేందుకు నిరాకరిస్తున్నారు. తమ పంటలను మధ్యలో వదిలి వచ్చేయడానికి వారు సిద్ధంగా లేరు. అయితే అధికారులు మాత్రం వారికి నచ్చజెబుతున్నారు. ఇండోనేసియాలోని క్రియాశీలక అగ్నిపర్వతాల్లో మౌంట్ ఇబు కూడా ఒకటి. అది గత జూన్ నుంచి మరింత క్రియాశీలకంగా మారింది.

## ఐకమత్యం, లౌకికవాదం వైపే ఎన్సీపి

### మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్



**ముంబయి, జనవరి 20:** లౌకిక రాజకీయాలకు తమ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్రంలో మతపరమైన విద్వేషాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలను సహించబోమని మహారాష్ట్ర డిప్యూటీ సిఎం, ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్ అన్నారు. సోమవారం ఆయన జల్నాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సారథ్యంలోని ఎన్సీపిలో కళంకిత వ్యక్తులకు చోటు ఉండదని తేల్చి చెప్పారు. మహారాష్ట్ర ఎప్పుడూ ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక సామరస్యానికి నిలయం. ఎన్సీపి ఐక్యమత్యం, లౌకికవాదం వైపే నిలబడుతుంది. వివిధ వర్గాల్లో విద్వేష బీజాలను నాటే వారిని, విభజన రాజకీయాల్లో పాల్గొఏవారిని మేం సహించం, కళంకిత వ్యక్తులను మన పార్టీలో చేర్చుకోవద్దు అని పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మాఝీ లడ్కీ బెహన్ యోజన ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసమే. ఆదాయపు పన్ను చెల్లించే వారు సైతం నెలవారీ నగదు బదిలీ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. తమకు తాముగా వారంతా ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలి. అర్హులైన లబ్దిదారులు వచ్చే నెల నుంచి రూ.1500 చొప్పున అందుకుంటారు అని అన్నారు. ఇవిఎంలపై విపక్షాల ఆరోపణలు అర్ధంలేనివని కొట్టిపారేసిన అజిత్ పవార్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

## తెరపైకి మాయావతి రెండో మేనల్లుడు



**లక్నో, జనవరి 20:** బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు, యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన రెండో మేనల్లుడు ఇషాన్ ఆనంద్ (26)ను రాజకీయ తెరపైకి తెచ్చారు. రెండు రోజుల కిందట లక్నోలో జరిగిన బిఎస్పీ సమావేశంలో ఇషాన్‌ను ఆమె లాంఛనంగా పార్టీ నాయకులకు పరిచయం చేశారు. దీంతో పార్టీలో ఇషాన్ క్రియాశీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకొన్నాయి. తన 69వ పుట్టిన రోజు వేడుకల మరుసటిరోజు జనవరి 16న మాయావతి పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిచయం చేసిన ఇషాన్ లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్మినిస్టర్‌నుంచి న్యాయవిద్య అభ్యసించారు. ఇషాన్ అన్న ఆకాశ్ ఆనంద్ ఇప్పటికే బిఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్నారు. ఇటీవలి హర్యానా అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను పర్యవేక్షించిన ఆకాశ్ ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆకాశ్, ఇషాన్ ఇద్దరూ మాయావతి సోదరుడైన ఆనంద్‌కుమార్ సంతానం.

## నిర్లక్ష్య డ్రైవింగ్‌తో 35 మంది బలి

# చైనా వృద్ధుడికి మరణశిక్ష అమలు

**బీజింగ్, జనవరి 20:** చైనాలో ఇటీవల ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారు నడిపి 35 మంది ప్రాణాలు పొట్టన బెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడికి మరణశిక్ష పడగా న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి శిక్ష అమలు చేశారు. మరో కేసులో ఓ యువకుడికీ ఇదే విధంగా మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా సిసిటివి వెల్లడించింది. చైనాకు చెందిన ఫాన్ వీకియూ (62) అనే వ్యక్తి గతేడాది నవంబరు 11న ఝుహాయ్ నగరంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ బయట నిర్లక్ష్యంగా కారు నడిపాడు. అక్కడ వ్యాయామం చేస్తున్న వారిపై దూసుకెళ్లిన ఘటనలో 35 మంది మరణించగా మరో 43 మంది గాయపడ్డారు. తర్వాత కారులో తనను తాను కత్తితో పొడుచుకుని ప్రాణాలు తీసుకునేందుకు యత్నించాడు. కోమాలోకి వెళ్లిన అతడిని ఆస్పత్రిలో చేర్చారు. ఇటీవలే విడాకులు తీసుకున్నాడని, భార్యతో జరిగిన ఆస్తి పంపకంలో అసంతృప్తికి గురవడంతోనే అతడు ఈ ఘోరానికి పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో తేలింది.

ఈ కేసుపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఘటన అత్యంత ఘోరమైనదిగా పేర్కొంటూ నిందితుడికి మరణశిక్ష విధించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. చైనాలో ఇటువంటి దారుణాలు అరుదే అయినప్పటికీ గతేడాది అక్కడ ఈ తరహా ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం గమనార్హం. జియాంగ్సు ప్రావిన్సులో గత నవంబరులో ఓ యువకుడు కత్తులతో దాడికి పాల్పడిన ఘటనలో 8 మంది మృతి చెందగా 17 మంది గాయపడ్డారు. ఈ కేసులో స్థానిక న్యాయస్థానం నిందితుడికి మరణశిక్ష విధించింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఈ 21 యేళ్ల యువకుడికి కూడా మరణశిక్ష అమలు చేశారు.

## 'ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు' మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 20:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సిబిఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు అని విలేకరుల ఎదుట సిఎం మమతా పేర్కొన్నారు. కాగా గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసు బెంగాల్ పోలీసుల నుంచి సిబిఐకి బదిలీ అయింది. దీనిలో భాగంగా విచారణ అనంతరం ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌పేరును మాత్రమే చార్జిషీట్‌లో చేర్చింది. ఆసుపత్రి ఆవరణలోని సిసిటివిలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. శిక్ష ఖరారు చేయడానికి ముందు సంజయ్ తన వాదనలు వినిపించాడు. తాను ఏ నేరం చేయలేదని ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించారని అన్నాడు. తాజాగాకోర్టు అతడికి జీవిత ఖైదును విధించింది.

## సైఫ్‌పై దాడి కేసు..కోర్టులో ఇద్దరు న్యాయవాదుల గొడవ



**ముంబై, జనవరి 20:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవ పడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి నిందితుడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలో మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యంచేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒకటీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు న్యాయవాదులు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీసు కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ పనులు చేసేవాడు. ఆ ఇల్లు సైఫ్‌అలీ ఖాన్‌దని తనకు తెలియదని, కేవలంచోరీ కోసమే వచ్చినట్లు పోలీసువర్గాలు వెల్లడించాయి.

21-1Pg6exHMNWJQE.qxd:21-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1



# మామండూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి.. మరో నలుగురికి గాయాలు..

**రేణిగుంట జనవరి 20 ప్రభాతవార్త** తిరుమల శ్రీవారిని దర్శించుకుని కారులో ఆనందంగా తమ ఊరికి తిరిగి వెళుతున్న ఓ కుటుంబం పై విధి చిన్నచూపు చూసింది. ట్రావెల్స్ బస్సు రూపంలో మృత్యువు వెంటాడింది. వారు ప్రయాణిస్తున్న



రోడ్డు ప్రమాద దృశ్యం

కారు ట్రావెల్స్ బస్సు ను ఢీకొంది ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం రేణిగుంట కోడూరు హైవే మార్గంలో మామండూరు కుక్కల దొడ్డి మధ్య చోటుచేసుకుంది. వివరాలు ఇలా తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు కు చెందిన సందీప్ షా (35), అతని భార్య అంజలీదేవి (31), కుమార్తెలు లిఖితాషా(12), సోనాలిషా(9), కుమారుడు రుద్ర ప్రతాప్ షా (6) సందీప్ షా స్నేహితుడు నరేష్ లు కారులో గురువారం తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. శ్రీవారి దర్శనం ముగించుకొని అదే కారులో సోమవారం పటాన్ చెరువుకు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు మామండూరు దాటి కుక్కల దొడ్డి సమీపిస్తుండగా దారిపై ఉన్న కోతులను తప్పించబోయి ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సు ను కారు ఢీకొంది. ఈ సంఘటనలో కారు ముందు భాగం నుజ్జయింది.

కారు డ్రైవ్ చేస్తున్న సందీప్ షా, అతని భార్య అంజలీదేవి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న

రేణిగుంట అర్బన్ పోలీసులు సంఘటన స్థలం చేరుకున్నారు. అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సంఘటన స్థలం చేరుకొని ప్రమాదం జరిగిన స్థితిగతులను పరిశీలించారు.

# మహాశివరాత్రికి లేజర్ అందాలు: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి





**శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అలంకారాలతో పాటు ప్రత్యేకంగా లేజర్ లైటింగ్ అందాలతో నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. గతం కన్నా భిన్నంగా శివరాత్రి నిర్వహించాలన్నది లక్ష్యంగా వివరించారు. గతంలో మహాశివరాత్రి పర్వదినాన వాయులింగేశ్వరుని కన్నా ఓ నాయకుడే స్వామిగా వ్యవహరించారన్నారు. ఈ ఏడాది స్వామి దర్శనానికి ప్రాధాన్యత ఇవ్వటానికి అధికారులకు ఆదేశించామన్నారు. ఇక మహాశివరాత్రి పర్వదినాన వచ్చిన ప్రతిభక్తుడు సత్వర , సుదర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాశివరాత్రి తరువాత మాస్టర్‌ప్లాన్‌కు ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ నెల 22న కలెక్టర్,ఎస్‌పిలతో సమావేశం ఏర్పాటు చేసామని సుధీర్‌రెడ్డి వివరించారు. లేజర్ అందాలు ప్రత్యేకం: మహాశివరాత్రి సందర్భంగా 13 రోజుల పాటు భక్తులకు కనువిందు చేయటానికి అత్యాధునికి సంకేతిక పరిజ్ఞానంతో పట్టణమంతా ఆకట్టుకునే రీతిలో లైజర్ లైటింగ్ అందాలను రూపకల్పన చేస్తున్నట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ఆదివారం రాత్రి ప్రయోగాత్మకంగా పట్టణంలో పరిశీలించామన్నారు. రాజగోపురం పైన శివపార్వతుల ప్రతిష్టలా, అలాగే కైలాసగిరి పర్వత పంక్తుల్లో ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలపై ప్రత్యేక లైటింగ్‌ను పరిశీలించామన్నారు. చాలా అద్భుతంగా ఉందని ఎంఎల్‌ఏ అభిప్రాయపడ్డారు. ఇక ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు. ఉమ్మడి రాష్ట్రాల నుంచి పేరెన్నిక గన్న కళాకారుల కార్యక్రమాలను ఏర్పాటు చేసామన్నారు. అంతేకాక తెలంగాణ,కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆహ్వానించనున్నట్లు వివరించారు. రాష్ట్రం నుంచి నారాలోకేష్;డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాజగోపురం పక్కనే ఆకట్టుకునేటట్లు సాంస్కృతిక వేదికను ఏర్పాటుకు ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించినట్లు వివరించారు.

# సామాన్యభక్తులకు సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం

## - పదిరోజులు 6.83 లక్షల మంది భక్తులకు అవకాశం

**తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల మోక్షమార్గం వైకుంఠద్వారాన్ని పదిరోజులపాటు 6,83,304 మంది భక్తులకు సంతృప్తికరంగా టిటిడి అధికారులు దర్శనం చేయించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అనంతరం ఆదివారం అర్ధరాత్రి ద్వారాలను మూసివేశారు. రాజ్యాంగహో దాలోని ప్రముఖులతోబాటు విఐపిలు, సామాన్యభక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా వారికి నిర్ధేశించిన సమయంలో ప్రశాంతంగా...తక్కువ సమయంలో వెంకన్న వైకుంఠద్వార దర్శనం కల్పించడంలో ఈ ఏడాది టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధ, ఆలయ వర్గాలు కంకణబద్దులై అంకితభావంతో పనిచేశారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి పరిమితంగానే జారీచేశారు. ఆన్‌లైన్‌లో 19,500 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు(మహాలఘు దర్శనమే) ,1.40లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు,ఆఫ్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదింోజులకు 4.50లక్షల ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు ,దాతలు 8వేల టిక్కెట్లతో దర్శనం చేయించారు. పదిరోజులపాటు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం కల్పించిన సౌకర్యాలు భక్తులను సంతోషం కలిగించాయి. పదిరోజులు తిరుమలకు వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కుబడుల రూపంలో హుండీ కానుకలు ఆదాయంవచ్చింది.

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను ప్రారంభించిన డిజిపి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 5, ప్రభాతవార్త** రాష్ట్ర డి.జి.పి సిహెచ్. ద్వారకాతిరుమలరావు పోలీస్ క్వార్టర్స్ శ్రీరాంపురం రోడ్డులో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్, జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ సోమవారం ప్రారంభించారు. అనంతరం పోలీసు గ్రౌండ్ పరిశీలించారు. ఆయనకు ఏలూరు రేంజ్ ఐ.జి వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ స్వాగతం పలికారు. ప్రజలకు రక్షణ కల్పించాలని అధికాలకు డిజిపి సూచించారు. దీనిలో అడిషనల్ ఎస్‌పి న్ బి ఎం మురళీకృష్ణ , లా అండ్ ఆర్డర్ ఆడిషనల్ ఎస్పి అల్లూరి వెంకట సుబ్బరాజు, క్రైమ్స్ అడిషనల్ ఎస్పి ఎల్. అర్జున్, ఎల్ చెంచి రెడ్డి, బి. రామకృష్ణ, ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# అద్భుతరీతిలో దుర్గమ్మకు నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, జనవరి 20, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి సోమవారం తణుకుకు చెందిన నండూరి రాధిక, రాగరవళి కూచిపూడి నృత్యకళాక్షేత్రంకు చెందిన కళాకారులు త్రితిక, క్యాతి, రోషిణి, సహస్ర, హిమజ, తేజస్విని, హిరణ్మయ్, ఉతిస్తా, చంద్రిక, శ్రుతిక, నవీనా, అపూర్వ, పూజ, ప్రజ్ఞ, నరేష్, అంజలిలు మీనాక్షి పంచరత్నం, కంజదళాయతాక్ష, శివాష్టకం, కాలభైరవాష్టకం, తక్కువేమి మనకు, శ్యామలేమీనాఓఇ, బాగ్యదలక్ష్మి బారమ్మ, నమఃశివాయతే, శివతాండవసో్త్రం, అయిగిరి నందిని, దుర్గాచాలీసా, భోశంభో, చంద్రచూడ, బ్రహ్మాంజలి, గరుడగమన, కూచిపూడి నృత్యం అందించి ఆహుతల మన్ననలందుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను, సర్టిఫికెట్లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించి సత్కరించారు.

# యంగ్ ఇండియా ప్రాజెక్ట్ ఆర్కిటెక్ట్ నరీందర్ సింగ్ బేడి కన్నుమూత

**అనంతపురం, జనవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించిన యంగ్ ఇండియా ప్రాజెక్ట్ ఆర్కిటెక్ట్ నరీందర్ సింగ్ బేడి (85) సోమవారం పెనుకొండలోని (శ్రీ సత్యసాయి జిల్లా) తన ఇంట్లో తుది శ్వాస విడిచారు. ఆయన భార్య సోంజా తో పాటు కుమారులు రాజీవ్, సంజయ్, వారి భార్యలు ఆస్ట్రిడ్ , షెల్లీ, కుమార్తె తారా, ఆమె కుటుంబం డొమినిక్, లూకాస్ , బుల్బుల్ మనవరాళ్ళు అర్జున్, మలిక, రోహన్ ఉన్నారు అని నరేంద్ర సింగ్ బీడీ భార్య సోంజా మేరీ పై విధంగా తెలియజేశారు.. అదేవిధంగా అసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లా రెడ్డి ఒక సందేశంలో మృతుల కుటుంబానికి సంతాపం తెలిపారు. నరీందర్ సింగ్‌ను ఎన్జీఓ రంగానికి మార్గదర్శకులలో ఒకరిగా మల్లారెడ్డి అభివర్ణించారు. "దివంగత నరీందర్ బేడి పెనుకొండ సమీపంలో కొత్త చొరవను ప్రారంభించడానికి ముందు కొంతకాలం టిదీగి వ్యవస్థాపకుడు విసెంట్ ఫెర్రర్‌తో కలిసి పనిచేశారు" అని ఆయన తెలిపారు. ఒక సందేశంలో నరేంద్ర సింగ్ బీడీ సతీమణి సోంజా ఇలా అన్నారు: "బుల్బుల్ అని ప్రేమగా పిలువబడే నరీందర్ సింగ్ బేడి మరణానికి సంబంధించిన హృదయ విదారక వార్తను మేము తీవ్ర దుఃఖంతో పంచుకుంటున్నాము". బుల్బుల్ జూలై 19, 1939న జన్మించారని , సోమవారం (ఈరోజు) జనవరి 20 తేది ఉదయం 8:30 గంటలకు మరణించారని ఆమె చెప్పారు. ఆయన ఇంట్లోనే ఉన్నారని, నిద్రలోనే ప్రశాంతంగా మరణించారని ఆమె చెప్పారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని, అందువల్ల నివాళులు అర్పించాలనుకునే వారు జనవరి 21 మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల మధ్య బేడి ఇంటికి రావచ్చని ఆమె చెప్పారు.

# దేశంలోనే మొదటిసారి డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసన్ సెంటర్ ఏర్పాటు అపోలో యూనివర్సిటీ ఘనత



డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసన్ సెంటర్ ఏర్పాటుపై ఒప్పందాలు చేసుకుంటున్న అపోలో, లీసెస్టర్ యూనివర్సిటీ ఛాన్సలర్లు, వైస్ ఛాన్సలర్లు

**చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:** చిత్తూరు అపోలో యూనివర్సిటీ, అపోలో హాస్పిటల్స్ దేశంలోనే ప్రత్యేక ఘనత సాధించింది. అపోలో యూనివర్సిటీ, అపోలో హాస్పిటల్స్ లీసెస్టర్ విశ్వవిద్యా లయం చిత్తూరు అపోలో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసన్ సెంటర్(సిడిహెచ్‌పిఎం) ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం కుదుర్చుకుంది. డిజిటల్ హెల్త్, ప్రెసిషన్ మెడిసిన్ కోసం ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఈ ఆధునాతన పరిశోధనా కేంద్రం రెండు సంస్థల నైపుణ్యం, వనరులను ఒకే ప్రదేశానికి తీసుకురానుంది. సిడిహెచ్‌పిఎం సెంటర్ దేశంలోనే చిత్తూరు కేంద్రంగా విధులు నిర్వహిస్తుంది. అలాగే లీసెస్టర్ విశ్వవిద్యాలయంలోని కేంద్రం లీసెస్టర్‌లోని గ్లెన్‌ఫీల్డ్ హాస్పిటల్‌లోని బిహెచ్‌ఎఫ్ కార్డియోవాస్కులర్ రీసెర్చ్ సెంటర్‌లో ఏర్పాటు కానుంది. ఈ కేంద్రం సహ డైరెక్టర్లుగా లీసెస్టర్ విశ్వవిద్యాలయంలోని కార్డియాలజీ ప్రొఫెసర్, ప్రొఫెసర్ సర్ నీలేష్ జె.సమాని, అపోలో విశ్వవిద్యాలయంలోని అనుబంధ ఫ్యాకల్టీ, అపోలో హాస్పిటల్స్ చీఫ్ మెడికల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డాక్టర్ సుజోయ్ కర్ వ్యవహరిస్తారు. అపోలో యూనివర్సిటీ ఛాన్సలర్, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి సోమవారం లీసెస్టర్ విశ్వవిద్యాలయం, అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల సమక్షంలో డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసన్ సెంటర్‌ను చిత్తూరు అపోలో యూనివర్సిటీ వేదికగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి మాట్లాడుతూ అపోలో యూనివర్సిటీ ఆరోగ్యానికి ఎల్లప్పుడు అనుకూలంగా వుంటుందని, సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసన్ ఆ నమ్మకంపై ఆధారపడి రూపుదిద్దుకుందన్నారు. ఈ విధానంతో తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులకు తగినట్లుగా వ్యాధి అంచనా, నివారణ, రోగ నిర్ధారణ, నిర్వహణను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణ డెలివరీని మార్చాలని తాము కోరుకుంటున్నట్లు వివరించారు.

# త్వరలో రైల్వే గార్డు నియామకాలకై నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 20,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న గార్డు(ట్రైన్ మేనేజర్)పోస్టులను పదోన్నతుల కోటాకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జోన్ పరిధిలోని హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లలో పదోన్నతుల కోటాలోని 250గార్డు పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో తగ్గిన నేరాలు, ఆధునిక టెక్నాలజీ డ్రోన్స్ తో నియంత్రణ

### ఆయుధ భాండాగారన్ని ప్రారంభించిన డిజిపి ద్వారక తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 20(ప్రభాతవార్త):** వార్షిక తనిఖీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు సోమవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గిందని, నేరాలు అదుపులో ఉన్నాయని అన్నారు. ఆధునిక టెక్నాలజీ డ్రోన్స్ కెమెరాలతో నేరాలను నియంత్రించగలుగుతున్నామని చెప్పారు. అనంతరం జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయుధ భాండాగారము ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం కాకినాడ ఆర్టీసీ డిపో ను సందర్శించారు. గ్యారేజ్ లో ఏర్పాటుచేసిన సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్స్ ఎన్ జే రావు, విఎన్ మూర్తి లకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డుల్లో 85 లక్షల టన్నుల వ్యర్థాల తొలగింపు: కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**విజయవాడ జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం డంపింగ్ యార్డుల్లో వదిలేసిన 85 లక్షల టన్నుల వ్యర్థాలను శుభ్రం చేయించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని సాకారం చేస్తామని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర సంస్థ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. చెత్తపై పన్ను వేసిన గత వైకాపా ప్రభుత్వం డంపింగ్ యార్డులను గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఆ మేరకు ఆయన సమాచార పత్రికను విడుదల చేసారు. సీఎం చంద్రబాబు మైదుకూరులో ప్రారంభించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజున 9557 మెట్రిక్ టన్నుల చెత్త తొలగించాం. నెలలో మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని 474427 మంది ప్రతిజ్ఞ చేశారు అని వివరించారు. గత ఆరు నెలల్లో డంపింగ్ యార్డుల్లో 54% వ్యర్థాలను శుభ్రం చేయించాం. మిగిలిన 46.59 లక్షల టన్నులను అక్టోబరు 2 నాటికి పూర్తి చేయిస్తాం. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెలకో అంశం ఎంపిక చేసి 12 నెలల్లో 12 కార్యక్రమాలు అమలు చేయనున్నాం. అన్ని పట్టణాల్లోనూ 1406 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఘన వ్యర్థాల సమస్య పరిష్కారానికి రాజమహేంద్రవరం నెల్లూరు రాయలసీమలో మూడు విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. అని పట్టాభిరామ్ వివరించారు. నేను నివాసం ఉంటున్న కాలనీ నుంచే జీరో వేస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తా. ఎక్కడికక్కడే తడి, పొడిగా విభజించి యాజమాన్య కార్యక్రమాలు చేపడతాం. ఆ తరువాత ఇదే విధానాన్ని మిగిలిన కాలనీల్లోనూ అమలు చేయిస్తాం. పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై పర్యవేక్షణ కోసం త్వరలో కమాండ్ కంట్రోల్ కేంద్రం ప్రారంభిస్తాం. సమస్యలపై ప్రజల నుంచి సమాచారం తెలుసుకోడానికి యాప్ కూడా సిద్ధం చేస్తున్నాం. డ్రోన్లను వినియోగిస్తాం. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఎలక్ట్రికల్ ఆటోలు ప్రవేశపెడుతున్నాం. ప్రజారోగ్యం , పారిశుద్ధ్య సమస్యపై పిల్లలకు విద్యార్థి దశలోనే అవగాహన కల్పించేందుకు మంత్రి లోకేశ్ సహకారంతో విద్యా సంస్థల్లో ప్రతి వారం బోధించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని పట్టాభిరామ్ తెలిపారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న టిడిపి

## వైఎస్సార్సీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ కూటమి ప్రభుత్వం మంత్రి లోకేష్ రచించిన రెడ్ బుక్ పేరుతో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరు జిల్లా కేంద్రంలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం వాళ్ల దాడిలో గాయాలపాలై చికిత్స పొందుతున్న ముత్తుకూరు మండల బిట్-2 ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గోవర్ధన్‌రెడ్డి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాకాణి గోవర్ధన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిత్యం దాడులు, విధ్వంసాలు ప్రజలని అన్ని రకాల ఇబ్బందులకు గురి చేస్తూ, విధ్వంస పాలనకి శ్రీకారం చుట్టడం జరిగిందని మండిపడ్డారు. రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మీద దాడులు చేయడం, వాళ్ల ఆస్తులు ధ్వంసం చేయడం, వాళ్ల భూములను ఆక్రమించడం ప్రశించిన వారి మీద గౌర్జన్యం చేయడం అరాచకాలను అడ్డుకున్న వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. దాడిలో వెంకటేశ్వర్లుకు తల మీద నాలుగు కుట్లు పడ్డాయి. తీవ్రమైనటువంటి రక్తస్రావం జరిగిందని, తొంటె విరిగిపోయిందని, రోజు డాక్టర్లు దానికి సర్జరీ చేయాలని చెప్పడం బాధాకరంగా ఉందన్నారు. ఆదివారం సాయంకాలం దాడి జరిగితే ఉదయం వచ్చి పోలీసులు విచారించారు తప్ప, ఇంత వరకు నిందితుడ్ని అదుపులోకి తీసుకోలేదని విమర్శించారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం చెప్తే అది చేస్తున్నారు తప్ప చట్టబద్దంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రజా దర్బార్

## - రోడ్లు భవనాల మంత్రి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,జనవరి 20,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తుందని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లోపాల్గొన్న మంత్రి పై విధంగా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి, ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన మహిళలు, బాలమ్మ, లక్ష్మీదేవీలకు చెందిన వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో రెవెన్యూరికార్డుల నుంచి తొలగించడంపై మంత్రి దృష్టికి తీసుకురాగా కర్నూల్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించాలి ్ందిగా ఆదేశించిన మంత్రి తిరుపతి అర్బన్ రెవెన్యూ మండలం మంగళం రెవెన్యూగ్రామంలో ఎస్ శ్యామలాదేవి కి చెందిన స్థలంలో ప్రహరీ గోడను వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయగా బాధితుడు కోర్టుకెళ్ళి ఇంజక్షన్ ఆర ్డర్ తెచ్చుకున్న తర్వాత కూడా వారి ఆగడాలు ఆపకపోవడంతో బాదితులు మంత్రి దృష్టికి తీసుకురాగా...తిరుపతి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి..దౌర్జన్యానికి పాల్పడిన వారిపై కేసు నమోద చేయాల్సి ందిగా ఆదేశించిన మంత్రి... అనంతపురం అర్బన్ లో ఎం సునీత కు చెందిన స్థలంలో కొంతమంది అక్రమంగా గుడిసెలు నిర్మించుకోగా వాటిని తొలగించాలి ్ందిగా సదరు మహిళ మంత్రి దృష్టికి సమస్యను తీసుకువచ్చారన్నారు.

# అనంతపురంలో పర్యటించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రా



రాజీవ్‌రంజన్‌మిశ్రాకు పూలమొక్క అందచేస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 20 ప్రభాతవార్త** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్‌సిల ఉప వర్గీకరణ ఏకసభ్య కమీషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్) అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఎస్‌సిల ఉపవర్గీకరణ ఏకసభ్య కమీషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రాను అనంతపురం కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జిల్లా ఎస్‌పి జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్‌సి ఉప కులాల వర్గీకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారులతో ఎస్‌సిల ఉప వర్గీకరణ ఏకసభ్య కమీషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమీషన్ రాజీవ్‌రంజన్‌మిశ్రా మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించి ఆయా శాఖల వారిగా పూర్తి సమాచారాన్ని త్వరితగతిన కమీషన్‌కు సమర్పించాలన్నారు. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని పూర్తి సమాచారాన్ని సకాలంలో సమర్పించాలన్నారు.

# కుటుంబం గౌరవంగా బతకాలంటే ఆర్థిక సమస్యలు ఉండకూడదు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి20ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబం గౌరవంగా బతకాలంటే ఆర్థిక సమస్యలు ఉండకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇక్కడ కుటుంబమంటే తెలుగువారమంతా అనే అంశాన్ని నొక్కి చెబుతున్నానన్నారు. యువత ఎప్పుడూ భవిష్యత్ దిశగా ఆలోచించాలని చెప్పారు. సంపద సృష్టించడం కష్టం కాదన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా తెలుగు పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి తెలుగువాళ్లు గొప్పగా ఉండాలనేదే తన లక్ష్యమని అదేవిధంగా ప్రత్యేక గుర్తింపు రావాలని తెలిపారు. తెలుగువాళ్లు అనేక కష్టాలుపడి ఈ స్థాయికి వచ్చారని ఉక్రెయిన్‌లో సమస్య వచ్చినప్పుడు ప్రవాసాంధ్రులు బాగా పని చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎక్కడికి వెళ్లినా మీరు మూలాలు మరిచిపోకూడదు. ఆరోజు ఇంజినీరింగ్ కాలేజీలు తేవడం వల్లే మీరంతా చదువుకున్నారు. ఎంతో పోరాడి మైక్రోసాఫ్ట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో పెట్టించా. మనరాష్ట్ర యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రవాసాంధ్రులను ఎలా ప్రోత్సహించాలో అనే దిశగా ఆలోచన. నిరంతర శ్రమ వల్లే తెలుగువాళ్లు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారు. 2004లో కొత్త ప్రభుత్వం వచ్చినా ఐటీ భవనాలు కూల్చలేదు. గత ఐదేళ్లలో మాత్రం అన్ని రంగాలనూ ధ్వంసం చేశారు. వర్క్ ఫ్రం హోమ్ కల్చర్ వేగంగా పెరుగుతోందిఖి అని చంద్రబాబు వెల్లడించారు.

# తిరుపతిలో టిటిడి హృదయాలయం ఏర్పాటుచేయాలి

## - కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్




**తిరుపతి,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలో గుండెజబ్బుల (హృదయాలయం)ఆస్పత్రి ఏర్పాటు చేయాలని మాజీకేంద్రమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. వయసుతో సంబంధం లేకుండా పలురకాలుగా గుండెజబ్బులతో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అధికంగా ఉందన్నారు. అంతేగాక క్యాన్సర్ ఆస్పత్రిని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో ఉన్న క్యాన్సర్ ఆస్పత్రి తెలంగాణకు పోయిందని, తమిళనాడు అడయార్‌లో ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతిలో ఎందుకు ఏర్పాటుచేయరని ఆయన ప్రశ్నించారు. స్విమ్స్ ఆస్పత్రిని టిటిడి ధార్మికసంస్థ నిర్వహిస్తోందని, అక్కడ పేదరోడుల నుండి ఓపిలకు, వైద్యానికి డబ్బులు వసూలుచేయడం మంచిదికాదన్నారు. ధార్మిసంస్థలో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకూడదని, ధర్మానికి ప్రాధన్యాతనివ్వాలని ఆయన సూచించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనం వద్ద టిటిడి ఉద్యోగుల ఇళ్ళస్థలాలు, వారి సమస్యలు, స్విమ్స్ ఆస్పత్రి నిర్వహణ తదితరచ వాటిపై కాంగ్రెస్ శ్రేణులతోకలసి నిరసన తెలిపారు.

# తొలిరోజే పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు

## - స్విస్ కంపెనీలతో భేటీ - పెట్టుబడులకు ఆహ్వానం

**విజయవాడ, జనవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తొలిరోజు పర్యటనలో వరుసగా వివిధ దేశాల. స్విస్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశంలో చర్చించిన అంశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వారు నిశితంగా యోచన చేసారు. ఈ క్రమంలో నెస్లే, ఏబీబీ, నోవార్టిస్ వంటి దిగ్గజ కంపెనీలతో సహా ఇప్పటివరకు 350కు పైగా స్విట్జర్లాండ్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని మృధుల్ కుమార్ సీఎం చంద్రబాబుకు వివరించారు. , ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు ముఖ్యమంత్రి చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంలో స్విట్జర్లాండ్‌కు కావాల్సిన సేవలను అందించేందుకు అన్నిరంగాలకు చెందిన నైపుణ్య యువత ఏపీలో ఉన్నారని తెలిపారు. స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ తమ భేటీ అనంతరం మృధుల్ కుమార్ స్విట్జర్లాండ్‌కు చెందిన నాలుగు ప్రముఖ సంస్థల సీఈవోలు, ఇతర ముఖ్యులను సీఎం చంద్రబాబుతో సమావేశపరిచారు. మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అయిన "స్విస్‌మెన్" సెక్రటరీ జనరల్ రౌల్ కెల్లర్, పాలిమర్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన "ఓర్లికాన్" సీఈవో మార్కస్ టకే, హై క్వాలిటీ ఇండిస్ట్రియల్ కాంపోనెంట్స్ అండ్ కస్టమ్ ఇంజినీర్డ్ సొల్యూషన్స్ సంస్థ అయిన "ఆంగ్స్ట్ ఫిస్టర్" సీఈవో ఎరిచ్ స్మిడ్, టెక్స్‌టైల్స్ రంగానికి చెందిన "స్విస్ టెక్స్‌టైల్స్" హెడ్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఎక్స్‌టెర్నల్ ఎఫైర్స్ జార్న్ వాన్ డెర్ క్రోన్‌కు రాష్ట్రంలో పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకునేందుకు ఏపీకి రావాలని ఆహ్వానించారు.





శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్సను కలిసిన దేవన్ రెడ్డి

తరువాయి 8లో..



## ఎమ్మెల్యే... టీచర్ అయితే ...

విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

వివరాలు 8లో..

# స్టీల్ ప్లాంట్‌పై ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాం

**వెంటిలేటర్ మీద ఉన్న ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోశాం.**

**గత ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను అమ్మేయాలనుకుంది**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానాలకు బలై వెంటిలేటర్ దశకు చేరుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో జీవం పోసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్ర బీజేపీ నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఎంపీ శ్రీ భరత్ అందరినీ సమన్వయం చేస్తూ, విశాఖ ఉక్కును కాపాడేందుకు శ్రమించారని పల్లా చెప్పారు. కూటమి ప్రభుత్వం సమిష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైంది. కొనఊపిరితో ఉన్న

వివరాలు 8లో..

# శాసనసభ స్పీకర్ల సమావేశానికి హాజరైన చింతకాయల అయ్యన్నపాత్రుడు

**లోక్ సభ స్పీకర్ కి స్వాగతం పలికిన అయ్యన్న**





విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: పాట్నాలో జరుగుతున్న 85వ అఖిలభారత సభాపతుల మహాసభలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఈనెల 20 21 తేదీలలో పాట్నాలో ఈ మహాసభ జరుగుతోంది. ఈ సందర్భంగా మహాసభకు హాజరైన లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు,తెలంగాణ శాసనసభ స్పీకర్ గెడ్డం ప్రసాద్ కుమార్ కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో పాటు ఆయన సతీమణి చింతకాయల పద్మావతి హాజరుకాగా, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, ఆయన సతీమణి, అలాగే ఏపీ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ కూడా పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో గీతం వైద్య శిబిరాలు



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: కోవిడ్ అనంతరం ప్రజలలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, విపత్కర పరిస్థితులలో మానసిక ఆందోళనలకు గురి కాకుండా వ్యవహరించాల్సిన పద్ధతులపై వివరించేందుకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటి రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్‌ఆర్‌సి)లను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగుల, చీడికాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జి.మాడుగుల, పాడేరు మండలాలలో గిరిజన గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు గీతం ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ డాక్టర్ స్వాతి చిక్కాల తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగుల మండలం గడబూరు, రామచంద్రపురం గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. కోవిడ్

తరువాయి 8లో..

# లక్ష దాటిన టీడీపీ సభ్యత్వాలు

**అభినందనలు తెలిపిన భీమిలి ఎమ్మెల్యే గంటా**



భీమిలి, జనవరి 20, ప్రభాతవార్త: భీమిలి నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వాల సంఖ్య సోమవారం లక్ష మార్కును దాటింది. పార్టీకి కంచుకోటగా ఉన్న భీమిలి నుంచి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు 92,401 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించిన విషయం విదితమే. ఇది రాష్ట్రంలో రెండో అతిపెద్ద మెజారిటీ కాగా, 1,76,230 ఓట్లతో ఓట్ల పరంగా గంటా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచారు. ఈసారి సభ్యత్వాల నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సభ్యత్వాలతో రికార్డులను తిరగ రాశారు. భీమిలిలో లక్ష సభ్యత్వాలను లక్ష్యంగా నిర్దేశించగా, ఆ మార్కు దాటి ఇంకా సభ్యత్వాలు జరుగుతున్నాయి. గంటా

తరువాయి 8లో..

**గ్యాస్ సిలిండర్‌లపై అదనపు ఛార్జీలు వసూలు చేస్తే..**

# కఠిన చర్యలు..

**జాయింటు కలెక్టరు జాహ్నవి**



అనకాపల్లి, జనవరి 20, ప్రభాత వార్త : దీపం-2 ఉచిత గ్యాస్ పథకం కింద లబ్దిదారులకు అందిస్తున్న గ్యాస్ సిలెండర్లకు చెల్లించాల్సిన అసలు బిల్లుకు అదనంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి తెలిపారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులు అయిన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి మూడు (3) గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. నిర్దేశించిన ధరల ప్రకారం 15కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ డెలివరీ ఉచితంగాను, 15 కిలోమీటర్ల పరిధిదాటినచో ముప్పది రూపాయలు మాత్రమే వినియోగదారులు చార్జి చెల్లించాలన్నారు. అదేవిధముగా లబ్దిదారులు దీపం-2 ఉచిత గ్యాస్ పథకం

# అర్జీలపై సకాలంలో చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



అనకాపల్లి, జనవరి 20, ప్రభాత వార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీలు తిరిగి ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అధికారులు అర్జీదారునితో మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం

తరువాయి 8లో..

**పునరావృతం అయిన అర్జీలపై**

# అధికారులదే బాధ్యత



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై సత్కర్ చర్యలు తీసుకొని వాటికి పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ .ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.

తరువాయి 8లో..



## జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ బదిలీ

మిగతా 8 లో..

# పశు మాంసం రోల్స్‌తో కంటైనర్ పట్టివేత..!



(నక్కపల్లి, ప్రభాతవార్త) చూడడానికి విచిత్రం పశు మాంసం కూడా ఈ విధంగా ఈ విధంగా ఎగుమతి చేస్తారా ఆలోచింపజేసే విధంగా పసుమాంసం రోల్స్ రూపంలో ప్రత్యేకమైన ప్యాకెట్లతో తయారుచేసి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుండగా నక్కపల్లి వద్ద పట్టుబడిన వైనం వివరాల్లోకి... పశ్చిమబెంగాల్ ,రాణిగంజ్ సమీపంలో ఉన్న జిల్పగిరి ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు ఈ పసుమాంసం రోల్స్ తరలించేందుకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన 15 హెచ్పి 53 12 నెంబర్ కలిగిన అశోక్ లీల కంటైనర్ లో 1400 బాక్సులు లో ప్యాక్ చేసిన 23 200 కేజీలు ఈ పసుమాంసం

తరువాయి 8లో..

# నిర్దిష్ట కాలవ్యవధిలో సమస్యలను పరిష్కరించాలి

**అప్పుడే ప్రజల్లో మనపై విశ్వాసం పెరుగుతుంది**

**వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రజా సమస్యలను పరిష్కరించగలిగితేనే వారికి తమ సంస్థ పట్ల విశ్వాసం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్గోపాల్ అన్నారు.

తరువాయి 8లో..

# 'రాజ్యాంగ' సవరణ ప్రజాస్వామ్య బలానికి సూచన

**పాట్నా సభలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి**

**అందరిని ఆకట్టుకున్న అయిన ప్రసంగం**



విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త: మన రాజ్యాంగాన్ని 100సార్లకు పైగా సవరించడం ప్రజాస్వామ్య బలానికి సూచన అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్న 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం ప్రసంగించారు. ఈ సభలో అయినపాత్రుడు ప్రసంగించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన ప్రసంగం ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని, దాని చారిత్రక ప్రాధాన్యతను, ఆత్మగౌరవాన్ని

తరువాయి 8లో..



## ఎమ్మెల్యే వంశీని కలిసిన డీలర్స్ అసోసియేషన్ నాయకులు

8లో..



## సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

వివరాలు 8లో..

# శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు

## బొత్సను కలిసిన దేవన్ రెడ్డి

**విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త:**

గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా నియమితులైన తిప్పల దేవన్ రెడ్డి శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గాజువాక నియోజకవర్గ సమన్వయకర్తగా సమర్థవంతంగా పనిచేయాలని బొత్స ధావన్ రెడ్డికి సూచించారు. ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్న దేవన్ రెడ్డి పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఉండాలని చెప్పారు.

# ఎమ్మెల్యే... టీచర్ అయితే ...

## విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి జనవరి 20 ప్రభాతవార్త:**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినులతో సమావేశమయ్యారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పరీక్షల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులలోని ప్రతిభను పరిశీలించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆరు నెలల్లో ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకువస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పక్కా ప్రణాళికతో ప్రక్షాళన మొదలు పెట్టారని, విద్యార్థులకు ఉపాధ్యాయులు మధ్య అవినాభావ సంబంధం ఉండాలని, పిల్లలు యొక్క ఆరోగ్యం పై కూడా విద్యాశాఖ దృష్టి పెట్టిందని, మగ పిల్లలైనా,ఆడ పిల్లలైనా తొలి గురువు అమ్మ అని, ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి నైపుణ్యంతో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని అభిలషించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్ఫోన్ అధికంగా వినియోగిస్తున్నారని, దీని ప్రభావం చదువులపై కూడా పడుతుందని అన్నారు. విద్యార్థులకు చదువులు చెప్పడం ఒకటే ఉపాధ్యాయుల బాధ్యత కాకుండా వ్యవహార శైలిని కూడా పరిశీలించాలని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలని, మన పిల్లలను మనమే జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికో అన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు

# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి 20, ప్రభాత వార్త :**

సంపూర్ణ అక్షరాస్యతకు అందరూ కృషి చేయాలని విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరం లో వయోజన విద్యా వాచకములు, వాలంటరీ మార్గదర్శకాలు పుస్తకాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ద్వారా అమలుచేస్తున్న ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని తెలిపారు. జిల్లాలో మొదటి దశలో 11900 మంది అబ్యాసకులను, 1190 మంది వాలంటీర్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు, ఎపిఎం లకు రెండుదశల శిక్షణ పూర్తిచేయడం జరిగిందని, మండల స్థాయిలో వాలంటరీ టీచర్లకు ఒక దశ శిక్షణ పూర్తిచేసి, రెండవ దశ ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో గల మహిళా స్వయంశక్తి సంఘాలలో నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. వయోజన విద్యాతరగతులు నిర్వహించుటకు అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాలు, సామాజిక భవనాలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. అన్ని మండలాలకు పాఠ్యపుస్తకములు పంపిణీచేసి, వెంటనే తరగతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు డి. చిన్ని కృష్ణ, డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె. శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంశీని కలిసిన స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు

**విశాఖపట్నం,జనవరి 20, ప్రభాతవార్త:**

స్థానిక గాజుల వీధి లో గల విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్, స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యకలాపాలకు భవన నిర్మాణం కొరకు అవకాశం కల్పించాలని కోరారు .అదే విధంగా త్వరలో జరిగే యునియిన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యేని కోరారు. దీనిపై వంశీకృష్ణ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి యూనియన్ ఆఫీస్ ఏర్పాటుకు సహకరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రహ్మాన్, యూనియన్ కార్యదర్శి సలాం అబ్దుల్ సలాం, కార్యవర్గ సభ్యులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ బదిలీ

## పోలవరం పీవోగా ఐటీడీఏ పీవో అభిషేక్

### అల్లూరి జిల్లాలో పలు ఎఎస్పీలు నియామకం - విశాఖ డీసీపీగా కృష్ణకాంత్ పటేల్

**విశాఖపట్నం, జనవరి 20, ప్రభాతవార్త**

: రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజులోనే భారీగా ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. దీనిలో భాగంగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ రాష్ట్ర మున్సిపల్ అండ్ కంట్రీ ప్లానింగ్ కమిషనర్ (సీడీఎంఎ)గా బదిలీ చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా సుదీర్ఘకాలం పాటు ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహించిన వి. అభిషేక్ను పోలవరం ప్రాజెక్టు (అడ్మినిస్ట్రేటర్గా) నియమించింది. జీవీఎంసీ కమిషనర్ ఐటీడీఏ పీవోల స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. సంపత్ కుమార్ గతేడాది జూలై 23న జీవీఎంసీ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి నగరాభివృద్ధితో పాటు, ప్లాస్టిక్ నివారణ, ప్రాజెక్టులు, ఇతర అంశాలపై కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించారు. పవర్ఫుల్ కమిషనర్ అంటూ పేరు తెచ్చుకున్నారు. అదే విధంగా నగర సుందీకరణతో పాటు, జాతీయ, అంతర్జాతీయ సదస్సులు చేపట్టిన పలు కార్యక్రమాల్లో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించారు. ఓ వైపు పరిపాలన, మరో వైపు కొన్నిట్లోని సభ్యుల సమస్యలను ఏకకాలంలో పరిష్కరించడంలో సంపత్కుమార్ తనదైన శైలిలో పనిచేశారు. అలాగే ఐటీడీఏ పీవో అభిషేక్ కూడా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి విషయంలో ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ, గ్రీవెన్స్, గిరిజన సమస్యలపై స్పందించి అందరి మన్ననలు పొందారు. పోలీస్ శాఖలో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కృష్ణ కాంత్ పటేల్ను విశాఖ డీసీపీగా(అడ్మిన్)గా నియమించారు. ప్రస్తుతం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్లో ఎఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ధీరజ్ కునుబిలి అల్లూరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమించారు.పాడేరు ఎఎస్పీ జగదీష్ ను అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్)గా నియమించారు.

# స్టీల్ ప్లాంట్‌పై ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాం

విశాఖ ఉక్కును కాపాడుకున్నాం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు, నిర్వాసితుల మనోభావాలు, కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని అందరం సమిష్టి కృషితో విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. 1998లో ప్లాంట్ ను బీఐఎఫ్ఆర్కి రిఫర్ చేసిన సమయంలో ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితులు ఉన్నాయి. ప్లాంటులోని అన్ని శాఖలను సమన్వయం చేయడం, ఆర్థిక పరిస్థితులను అధిగమించడం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయి గారిని ఒప్పించి, ఈక్విటీ షేర్ క్రింద కన్వర్ట్ చేసి రూ.1,333కోట్లు తీసుకొచ్చారు. ఆ సమయంలో యాజమాన్యం, కార్మికుల సమిష్టి కృషితో ప్లాంటును లాభాల బాటలో నడిపించుకోవడంకు మార్గం ఏర్పడింది. రిజర్వ్ క్యాపిటల్ కూడా సుమారు రూ.10వేల కోట్లకు వెళ్లిపోయింది.. ఆ సమయంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.3 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు పెంచేందుకు లోన్లు తీసుకొచ్చి పనులు చేశారని శ్రీనివాసరావు వివరించారు. ఆ సమయంలో వచ్చిన కొన్ని విపత్తులు, నిర్వహణ లోపాలు, కార్మికులు, యాజమాన్యానికి మధ్య సమన్వయ లోపంతో మరోసారి విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లోకి వెళ్లిపోయిందని ఆయన చెప్పారు. నిర్వాసితులు, కార్మికుల పోరాటాలు, నిర్వాసితుల ఆలోచనలను అనుగుణంగా కేంద్రం రూ.11,440కోట్లను విశాఖ ఉక్కు ప్యాకేజీని ఇచ్చింది. ఈ ప్యాకేజీని కేంద్రం ప్రకటించే ముందు ముఖ్యమంత్రి, నాయకులు ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో రెండు సంవత్సరాలు పనిచేస్తే దీన్ని సెయిల్ లో విలీనం చేయడానికి అవకాశం ఉందన్నారు. అధికార పార్టీలో ఉన్న తమందరి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాం... ఇకపై యాజమాన్యం, కార్మికులు ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నిర్వహించే బాధ్యతను సక్రమంగా నిర్వహించుకోవాలని శ్రీనివాసరావు హితవు పలికారు. విశాఖ ఉక్కుకు వచ్చిన డబ్బులు ప్రజా ధనం...భవిష్యత్తు తరాలకు ఉద్యోగావకాశాలు పెంచాలనే ఉద్దేశంతో విశాఖ స్టీల్ ప్లాంటుకు కేంద్రం సహకరిస్తోంది. ప్లాంటును పరిరక్షించే బాధ్యతను మేమూ తీసుకుంటాం అని ఆయన భరోసా ఇచ్చారు.

**స్టీల్ ప్లాంట్ స్థానంలో రాజధాని కట్టాలనుకున్నారు**

వైజాగ్ స్టీల్ ప్లాంటు స్థానంలో రాజధాని కట్టాలని జగన్ రెడ్డి అన్న సందర్భంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం రాజీనామా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 7వేల ఎకరాల అమ్మేద్దామని, గంగవరం పోర్టు అమ్మేద్దామని ప్రయత్నాలు చేయలేదా? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ప్రజల మనోభావాలతో వైసీపీ నేతలు ఆటలాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.స్టీల్ ప్లాంట్ పరిరక్షణను తీసుకుంటామని ఎన్నికల సమయం తాం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# గిరిజన గ్రామాలలో గీతం వైద్య శిబిరాలు

అనంతరం ప్రజలలో చైతన్యం తేవడానికి డిఎస్‌టి నిపుణులు డాక్టర్ కొంగర గోపి కృష్ణ పర్యవేక్షణలో దేశ వ్యాప్తంగా కమ్యూనిటి రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్ఆర్సి)లు ఏర్పాటు అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతకి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ అభిప్రాయ పడ్డారు. గిరిజన గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం పట్ల అవగాహన కలిగించడంతో పాటు ఉచిత వైద్య శిభిరం ద్వారా ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో పాటు అరోహన్ ట్రైబల్ సొసైటి, కృషి విజ్ఞాన కేంద్ర, రోటరీ విశాఖ పెరల్ సిటి సంయుక్తంగా జిమ్‌సర్ ఆసుపత్రి వైద్యులతో కలసి ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి ఉచిత మందులు అందించాయి. అలాగే స్థానిక గిరిజనులకు తాగు నీటిని శుభ్ర పరుచుకునే విధానం, స్థానికంగా లభించే ఉత్పత్తులతో ఉపాధిని పెంచుకొనే పద్దతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సోకకుండా రక్షించుకొనే పద్దతులను వివరించారు. అలాగే గ్రామాలలోని యుక్త వయస్సుల్కైన బాలికలకు రుతుస్రావం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తులను వివరించారు. పోషకాహర లోపాల వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. వైద్య శిభిరం ఏర్పాటు పట్ల జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి సహకారం అందించారు.

# లక్ష దాటిన టీడీపీ సభ్యత్వాలు

శ్రీనివాసరావు తనయుడు యువనేత గంటా రవితేజ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుండి పార్టీ శ్రేణులను నడిపించడంతో లక్ష్యసాధన సాధ్యపడింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో లక్ష సభ్యత్వాలు సాధించిన నియోజకవర్గం ఒక్క భీమిలియే కావడం విశేషం. సభ్యత్వాల నమోదు కోసం పనిచేసిన భీమిలి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, యువనేత గంటా రవితేజ అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మరిన్ని సభ్యత్వాలు చేయాలని వారిని కోరారు. లక్ష సభ్యత్వాలను నమోదు సందర్భంగా మిఠాయిలు పంచుకుని భీమిలి టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ వేడుకను జరుపుకొన్నారు.

# గ్యాస్ సిలిండర్‌లపై అదనపు ఛార్జీలు వసూలు చేస్తే.. కఠిన చర్యలు..

కింద చెల్లించాల్సిన ఆసలు బిల్లుకు అదనంగా కొన్ని గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్ లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపద్యములో గ్యాస్ పంపిణీదార్లు, గ్యాస్ ఏజన్సీ ల ప్రాంతీయ సెల్స్ అధికారులతో సమావేశం నిర్వహించి, లబ్ధిదారులనుంచి వచ్చిన ఫిర్యాదులు రుజువు అయిన యెడల సదరు గ్యాస్ ఏజెన్సీల పై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనదన్నారు. జిల్లాలో గల గ్యాస్ పంపిణీదార్లు తమ డెలివరీ బాయ్ లు ఖచ్చితంగా, సక్రమంగా గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అవకతవకలు జరుగకుండా, అదనంగా రుసుంలు వసూలు చేయకుండా నియంత్రించాలని ఆదేశించడమైనదని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి ఫిర్యాదు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పౌర సరఫరాలశాఖ క్షేత్ర సిబ్బందికి ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కావున లబ్ధిదారులు ఈ పథకం కింద ఏ ఒక్కరూ ఎటువంటి అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్ధిదారుల నుండి గ్యాస్ ఏజెన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినచో పౌర సరఫరాల విభాగపు టోల్ ఫ్రీ బరు 1967 కు లేదా ఆయిలు కంపెనీల ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటరు 1800 2333555 అనే నెంబర్లుకి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా కూడా ఫిర్యాదు చెయ్యవచ్చునని జాయింటు కలెక్టరు తెలిపారు.

# అర్జీలపై సకాలంలో చర్యలు చేపట్టాలి

చూపాలని, అర్జీదారుని అర్థమయ్యేవిధంగా సమస్య పరిష్కారం గూర్చి తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్న విషయాన్ని గ్రామస్థాయిలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పునరావృతం అయిన అర్జీలపై అధికారులదే బాధ్యత

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అధికంగా 165 రీ-ఓపెన్ అర్జీలు రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన కలెక్టర్**

జిల్లాలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా పర్యటనను, ఈనెల 18 మరియు 19 తేదీలలో సౌత్ జోన్-2 జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ లను నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించి విజయవంతం చేసిన జిల్లా అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు.

# పశు మాంసం రోల్స్‌తో కంటైనర్ పట్టివేత..!

రోల్స్ ను మండలంలోని వేంపాడు సమీపంలో సిఐకే. కుమార్ స్వామికి అందిన సమాచారం మేరకు ఎస్సై సన్నీ బాబు తన సిబ్బందితో పట్టుకున్నారు. వాహనాన్ని పరిశీలించగా 18 కేజీలు కలిగిన ఒక్కొక్క ప్యాకెట్ లో నాలుగు రోల్స్ చొప్పున ఉన్నట్లు వీఆర్వో పశు వైద్య శాఖాధికారి సమక్షంలో గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్సై సన్నిబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుమారు 40 లక్షలు విలువ కలిగిన ఈ పశు మాంసం ప్యాకెట్లుగా తయారుచేసి ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్యాకెట్లపై ఇస్లామిక్ పద్ధతి ప్రకారం చంపబడినట్లు రాయబడటమే కాకుండా ఆల్ఫా హే అనే బ్రాండ్ పైన ఈ ప్యాకెట్లు తయారుచేసి ఎగుమతి చేస్తున్నట్లు చెప్పారు. ఈ గేద మాంసం నిల్వ ఉండే మహాస్వామి ఆ ప్యాకెట్ పై రాయబడి ఉందని చెప్పారు. సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు.

# నిర్దిష్ట కాలవ్యవధిలో సమస్యలను పరిష్కరించాలి

విఎమ్ఆర్డిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇప్పటివరకు వచ్చిన వినతులను ఏ మేరకు పరిష్కారమయ్యాయి అన్నది మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ సమస్యలు సాధ్యమైనంత వరకు పరిష్కరయోగంగా ఉండాలని అప్పుడే సంస్థపై ఉన్న నమ్మకం మరింతగా పెరుగుతుందని, అదేవిధముగా నిర్దిష్ట కాల పరిమితి లోపు పిటిషనర్ కు సమాధానం ఇచ్చేవిధంగా ఉద్యోగులు బాధ్యత వహించాలని అన్నారు. మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆర్జీదారు పలుమార్లు సంస్థ చుట్టూ తిరగకుండా సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశించారు. అనవసర కాలయాపన చేయకుండా సత్వర పరిష్కార మార్గం చూడాలన్నారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో ఎట్టి పరిస్థితిల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో గతం లో కంటే ఎక్కువుగా అర్జీదారులు హాజరయ్యారు. సుమారు 21 మంది తమ యొక్క ఆర్జీలను సమర్పించారు. వీటిని పరిశీలించి ఆయా విభాగ అధికారులతో మాట్లాడి వెంటనే ఆయా సమస్య ని పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.

# 'రాజ్యాంగ' సవరణ ప్రజాస్వామ్య బలానికి సూచన

ఇతర రాష్ట్రాల నేతలకు చాటిచెప్పారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం గురించి స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించడం ప్రజాస్వామ్య బలానికి సూచన అని అన్నారు. ప్రతి సవరణ మన ప్రగతికి ఎదురైన అడ్డంకులను తొలగించడానికి, రాజ్యాంగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడిందని వివరించారు. శాసనసభల పని దినాలు తగ్గిపోతున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. 100కు పైగా సభ్యులున్న చట్టసభలు ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరపాలని ఆయన సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం కనీసం 75 రోజులు చర్చలు జరగడం అవసరమని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 50 శాతం మంది కొత్త సభ్యులుగా ఎన్నికయ్యారని, వారు యువ నాయకులు, తెలివితేటలతో కూడినవారని అన్నారు. అయితే, సభ నియమాలు, పద్ధతులు వారికి కొత్త కావడంతో, వారికి అవగాహన తరగతులు నిర్వహించడం ద్వారా సభా విధులు పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు.

# విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నేడు

**ఆనందపురం జనవరి 20, ప్రభాతవార్త**

తూర్పు విద్యుత్ పంపిణి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడునని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమస్యలను పరిష్కరించు కోవాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో సిజిఆర్ ఎఫ్ ఛైర్మన్ బి. సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్ . మసిల మణి, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ , స్వతంత్ర్య సభ్యులు ఎన్ . మురళీ కృష్ణ హాజరవుతారని వివరించారు.

# ఘనంగా తిప్పల ఏమిలి జ్వాల జన్మదిన వేడుకలు

**గాజువాక, జనవరి 20,ప్రభాతవార్త :**



గాజువాక నియోజకవర్గం వైసీపీ నూతన సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి సతీమణి,మాజీ కార్పొరేటర్ తిప్పల ఏమిలి జ్వాల జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డు లోని వైకాపా పార్టీ కార్యాలయంలో సోమవారం వైసీపీ పార్టీ సీనియర్ నాయకురాలు గంగులూరి రోజా రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ ఎమిలీ జ్వాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. చభవిష్యత్తులో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, 75వ వార్డు ఇంచార్జ్ గొందేశి శ్రీనివాసరెడ్డి (బుజ్జి ), 64వ వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, బొడ్డు గోవింద్, పిట్టారెడ్డి, పార్టీ సీనియర్ నాయకురాలు దుర్గమ్మ, శ్రీదేవి, నందికి తాతారావు, పిట్ట చంద్రయ్య, టేకేటి శ్రీనివాసరావు, వంగలపూడి శ్రీను, తదితరులు పాల్గొని ఏమిలి జ్వాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సింహాద్రినాథుని సేవలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



**సింహాచలం ప్రభాతవార్త జనవరి 20....**

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్వామి వారి దర్శించుకున్నారు.వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వి త్రినాథ రావు స్వాగతం పలికారు.కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షణ చేశారు. అనంతరం అంతరాలయం పూజల్లో పాల్గొన్నారు.పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వి త్రినాథ రావు ఆలయ సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనందకుమార్ , శేష వస్త్రం, జ్ఞాపిక ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గ వై.సీ.పీ.సమన్వయకర్త చిన్నశ్రీనును కలిసిన పద్మనాభం నాయకులు.

**పద్మనాభం, జనవరి 20, ప్రభాతవార్త:**



భీమిలి నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన వై.సీ.పీ.సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు( చిన్నశ్రీను) ను విజయనగరంలో తన నివాసంలో సోమవారం పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు,పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అనంతపద్మనాభస్వామి చిత్రపటం, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.భీమిలిలో పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని చిన్నశ్రీను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిబాబు,సన్యాసినాయుడు, పాపారావు, సత్యనారాయణ, ఈశ్వరరావు, బి.శ్రీను ,చైతన్య, అముజూరి అప్పారావు, సర్పంచ్ మురళీరాజు, అప్పలరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

# బంగారు లంకె బిందెల పేరుతో రూ.28 లక్షలకు టోకరా

## ఏడుగురి అరెస్ట్.. - రూ. 1.75 లక్షలు, కారు స్వాధీనం

**ఆనందపురం జనవరి 20, ప్రభాతవార్త**






లంకె బిందెలలో కిలోల కొద్దీ బంగారం ఉందని దాన్ని వెలికి తీసి అప్పగిస్తామని చెప్పి లక్షలాది రూపాయలకు టోకరా వేసిన దొంగ స్వామీజీలను, పలువురు వ్యక్తులను ఆనందపురం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.75 లక్షల నగదు, కారుతో పాటు మోసాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఏసిపి అప్పలరాజు ఆధ్వర్యంలో సీఐ చింతా వాసునాయుడు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది నవంబర్ లో ఆనందపురం మండలం గిడిజాల పంచాయితీ వేమ గొట్టిపాలేనికి చెందిన కొండ్రోతు తాతారావు అనే వ్యక్తి నగరంలోని కంచరపాలెం ధర్మా నగర్ కు చెందిన ఆరిపల్లి ప్రకాష్ అనే స్వామీజీని ఆనందపురంలో జ్యోతిషాలయం పెడదామని తీసుకొని రాగా ఒక ఇంటిని అద్దెకి తీసుకున్నారు. తర్వాత కంచరపాలెం బర్మా కాలనీకి చెందిన పైడిపాటి వెంకట్ భార్గవ్ అలియాస్ యోగేంద్ర స్వామి అలియాస్ యోగి అలియాస్ గురువు ను తాతారావు అదే ఇంటికి తీసుకొని వచ్చాడు. ఆనందపురం మండలంలోని బీపీ కళ్లాలకు చెందిన ఎడ్ల అప్పలరాజు, ఆనందపురానికి చెందిన పువ్వాడ సత్యనారాయణమూర్తి, వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డి అప్పలనాయుడు, తగరపువలస కు చెందిన సుదీర్ చౌదరి లను తాతారావు ఆ స్వామీజీలకు పరిచయం చేశాడు. తమ వద్ద కిలోలు కొద్దీ బంగారం గల లంకెల బిందెలు ఉన్నాయని నకిలీ స్వామిలు వారిని నమ్మించి అందుకు రూ.28 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో అత్యాశకు పోయి స్వామీజీ మాటలు నమ్మిన ఆ నలుగురు అడిగిన నగదు సమకూర్చి వారికి అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రకాష్ అనే స్వామీజీ లంకెలు బిందువులను వెలికి తీసే బాధ్యతను యోగేంద్ర స్వామికి అప్పగించారు. దీంతో గుడిలోవ దేవాలయానికి సమీపంలో బంగారంతో ఉన్న లంకెల బిందెలు భూమిలో పాతబడి ఉన్నాయని తొందరగా వెళ్లి వాటిని వెలికి తీసి తెచ్చుకోకపోతే మనకు దక్కవని ఆ నలుగురు బాధితులను స్వామీజీలు తొందరపెట్టారు. ఈ మేరకు యోగేంద్ర తో కలిసి ఆ నలుగురు వెళ్లి పూజలు చేసి లంకె బిందెలను భూములో నుంచి తీసి ఆనందపురం తెచ్చారు. దాన్ని ఒక నిర్మానుస ప్రాంతంలో ఉన్న భవనంలో దాచారు. అనంతరం ఆ నలుగురు బాధితులు కళ్ళు కప్పి గాజువాక బీసీ రోడ్డుకు చెందిన డేరింగ్లు కుచేల్ కుమార్, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం కడుము గ్రామానికి చెందిన కరకవలస వసంతరావు లు నకిలీ లంకెల బిందెలతో కారులో పరారయ్యారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు ఆనందపురం పోలీసులు ఆశ్రయించారు. ఈ మేరకు సీఐ వాసునాయుడు కేసు నమోదు చేయగా ఎస్సై శివ దర్యాప్తు చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.75 లక్షల నగదు, స్విఫ్ట్ కారు, నాలుగు నకిలీ లంకెల బిందెలు, ఏడు సెల్ ఫోన్లు, బంగారు పూత స్ప్రే చేసే యంత్రం, మిరియాల పొడి స్ప్రే, రోజు వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల నేర చరిత్ర**

యోగేంద్ర స్వామి పై కసింకోట, పెందుర్తి, శ్రీకాకుళం, కంచరపాలెం, పడమట, మల్కాపురం, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నాయి. కొండ్రోతు తాతారావు పై ఆనందపురం, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లోనూ, ధర్మ సింగ్ హేమంత్ కుమార్ పై పెందుర్తిలోనూ, భత్తుల భరత కుమార్ పై మల్కాపురంలోనూ, కరకవలస వసంతరావు పై ఎం ఆర్ పేట, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లోనూ కేసులు నమోదైనట్టు పోలీసులు వెల్లడించారు.

# గర్భాశయ కణితలపై జాగ్రత్త వహించాలి

## డాక్టర్ వసంత దాసరి



**విశాఖపట్నం , జనవరి 20, ప్రభాతవార్త**

మహిళల సమగ్ర ఆరోగ్యానికి గర్భాశయ కంతి ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనద్కెనా తరుచుగా దానిని నిర్లక్ష్యం చేస్తుంటారు. గర్భాశయ కణితి అనేది గర్భాశయానికి తక్కువ భాగం ఇది యెఅనిలోకి తెరుచుకుంటుంది. ముఖ్యంగా గర్భాశయ కణితి క్యాన్సర్ పై అవగాహన పెంపోందించడం ద్వారా ముందస్తు గుర్తింపు నిరోధం మెరుగైన ఫలితాలు సాధించవచ్చు ఆరోగ్యం కేవలం క్యాన్సర్ నివారణ మాత్రమే కాదు. సంక్రమణల నివారణ ప్రసవానంతర శ్రద్ధ కూడా అందులో భాగం గర్భాశయ కణిత క్యాన్సర్ ప్రపంచంలో అత్యంత నిరోధించగల క్యాన్సర్ లలో ఒకటి ముందుస్తు గుర్తింపు వ్యాక్సినేషన్ ద్వారా దానిని నివారించువచ్చు. హెచ్ పి వి వ్యాక్సిన్ హెచ్ పి వి వ్యాక్సిన్ ను 11%×%12 ఏళ్ల బాలురకు బాలికలకు ఇచ్చినప్పుడు అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. గర్భాశాయ క్యాన్సర్ ప్రారంభధశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు కానీ ఈ లక్షణాలను గమనించాల్సిన అవసరం ఉంది. అవగాహన పెంపుదల మహిళలందరికీ స్క్రీనింగ్ వ్యాక్సినేషన్ గురించి సమాచారాన్ని చేయడం అత్యవసరం ప్రత్యేకంగా పట్టణాలలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా గర్భాశయ క్యాన్యర్ ను తగ్గించవచ్చు మహిళలు తమ గర్భాశయ కణితి ఆరోగ్యాన్ని కాపాడుకునే హుక్క అవకాశాన్ని కాపాడుకునే హక్కు అవకాశాన్ని కలిగి ఉంటారు. ముందస్తు స్క్రీనింగ్ వ్యాక్సినేషన్ , ఆరోగ్యకరమైన జీవనశ్కెలితో మహిళలు మెరుగైన ఆరోగ్యం , నాణ్యమైన జీవనాన్ని పొందవచ్చు.

## కలెక్టరేట్ వద్ద అడ్డాకులతో గిరిజనులు ధర్నా



అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

రెల్లలపాలెం మామిడిపాలెం గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద గిరిజనులు అడ్డాకులను టోపీలుగా ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. చీడికాడ మండలం కోణం పంచాయితీ రెల్లలపాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రెల్లలపాలెం వరకు రోడ్డు నిర్మాణం చేయాలని వి.మాడుగుల మండలం శంకరం పంచాయతీ శివారు వారు మామిడిపాలెం గ్రామానికి ఉరక గెడ్డలో బ్రిడ్జి నిర్మాణం చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ చీడికాడ మండలంలో కోనాం పంచాయితీ శివారు రెల్లలపాలెం గ్రామం వి.మాడుగుల మండలంలో శంకరం పంచాయతీలో మామిడిపాలెం గ్రామస్థులు ఆరోగ్యం బాగో లేక పోతే డోలీ కట్టి మాడుగుల చీడికాడ దేవరపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామాలకు రోడ్డు బ్రిడ్జి సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు గర్బిని స్త్రీలు అంగన్వాడి సెంటర్‌కు వెళ్లే పిల్లలు స్కూల్‌కి వెళ్లే పిల్లలు గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎ గ్రామానికి డోలి మోతలు ఉండ కూడదని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని కాని గిరిజనులకు డోలి మోతలు తప్పడం లేదన్నారు. వెంటనే డోలి మోతలు ఆరి కట్టాలని, రోడ్డును వెంటనే మంజూరు చేయాలని గిరిజనులు కష్టాలు తీర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దాయిరి జగన్నాథం, సోమల సూర్యనారాయణ, దారపర్తి బాలరాజు, ఉందూరు ఈశ్వరరావు, సోమల అచ్చయ్యమ్మ, తారా దేముదమ్మ రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37 ఫిర్యాదులు

అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 37 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బీ డీఎస్పీ బి.అప్పారావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత పీఎం ఇంటర్న్ షిప్ పథకం వినియోగించుకోవాలి..



అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలుచేస్తున్న పీఎం ఇంటర్న్ షిప్ పథకం నవెరీదుకు మంగళవారం ఆఖరురోజని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం.జాహ్నవి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో పీఎం ఇంటర్న్ షిప్ పథకం పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంత ఎక్కువ మంది యువత ఈ పథకాన్ని వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు మాట్లాడుతూ ప్రతి ఇంటర్న్‌కు 12 మాసాల పాటు శిక్షణ ఇస్తూ, నెలవారీ సహాయం కింద రూ.4,500లు,పరిశ్రమల ద్వారా రూ.500లు, సంఘటనల కోసం రూ.6,000లు వన్-టైమ్ గ్రాంట్ మంజూరుచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే శిక్షణ కాలంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ వర్తిస్తుందని తెలిపారు. ఇంటర్న్ షిప్ అనంతరం ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21లోగా లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్,ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్ వంటి డిగ్రీలు పూర్తిచేసిన 21 నుంచి 24 సంవత్సరాలు వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9010793492 నెంబరుకు ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

## లెప్రసీ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్సిడిసి)-2025 పోస్టరును జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ విడుదల చేసారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రచార పోస్టరును విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జనవరి 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజులపాటు జరుగనున్న ఈ సర్వేలో సిహెచ్వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి కుటుంబ సభ్యుడిని పరీక్షించాలన్నారు. అనుమానిత కేసులను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పంపించాలని సూచించారు. అవసరమైన వారికి చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీగా విష్ణు స్వరూప్




అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రంలో జరిగిన డీఎస్పీ బదిలీ ల్లో భాగంగా, నూతనంగా డీఎస్పీ శిక్షణ పూర్తి చేసుకుని పరవాడ సబ్ డివిజన్ ఎస్డిపిఓగా నియమితులైన శ్రీ వి.విష్ణు స్వరూప్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వి.విష్ణు స్వరూప్ కైలాసగిరి పోలీస్ మైదానంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు. పరవాడ సబ్ డివిజన్ అధికారులతో పాటు సిబ్బంది బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీకి అభినందనలు తెలిపారు.

## నేడు ఉద్దండపురం ఆంజనేయ స్వామి తీర్థం..

### భారీగా తరలివస్తున్న భక్తులు... పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు!



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో వేంచేసి యున్న అభయాంజనేయ స్వామి వారి వార్షిక మహోత్సవం మంగళ వారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవ త్సరం సంక్రాంతి వెళ్లిన మొదటి మంగళవారం ఈ తీర్థం నిర్వహిస్తూ ఉండటం ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగళవారం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు దేశం నలుమూలల నుంచి ఏ గ్రామం నుంచి ఉన్న వారు ఈ పండగ నిర్వహించిన అనంతరం వారి ప్రాంతాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ఆ విధంగా ఈ పండగ నిర్వహిస్తారు ఈ పండగ చూసేందుకు నియోజక వర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఆలయ పరిసరాల్లోని ఏర్పాటు చేసిన భారీగా లైటింగ్, పూలతో అలంకరణ చేశారు. ఉదయం స్వామివారికి అర్చన చేసి అనంతరం దర్శనానికి అనుమతిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వస్తారని ఉద్దేశంతో సీఐకే కుమార స్వామి ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి కోలాటం, తప్పెటగుళ్ళు, సువారి ఆటలు పలు సాంస్కృతి కార్యక్ర మాలు నిర్వహిస్తారు. అనంతరం భారీగా జాతర నిర్వహిస్తారు. వచ్చిన భక్తులకు భారీ అన్నదాన సంత ర్పణ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

## వీసం రామకృష్ణను సత్కరించిన కొలుకులూరి

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను సోమవారం మండలంలోని నెల్లిపూడిలో జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఘనంగా సత్కరించారు. గురువు రామకృష్ణ లాంటి వ్యక్తి మాకు ఆదర్శమని సురేష్ వర్మ అన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో ఆయన ప్రోత్సాహం మరువలేనిది చెప్పారు. రామకృష్ణ తోపాటు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు (మణి రాజు), పొడగట్ల పాపారావు లను సత్కరించారు.

## గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం, జానకయ్యపేట గ్రామాల్లో సోమవారం పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిం చారు. పశువైద్యశాఖ ఎడి డాక్టర్ వీర్రాజు పాడి రైతులకు ఈ పశు ఆరోగ్య శిబిరాల గురించి వివరిం చారు. పశు వుల్లో సోకే సీజనల్ వ్యాధులు, ఇతర రోగాలకు సంబంధించి నేరుగా గ్రామాల్లో తమ సిబ్బంది, పశు వైద్యాధికారులు వైద్య సేవలందిస్తారని చెప్పారు. పాడిపశువుల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. పశు వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు.ఆ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఆలయంలో వేగవంతంగా గ్రానైట్ ఏర్పాటు పనులు

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గత కొన్ని రోజుల నుంచి గ్రానైట్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు రూ.30 లక్షల వ్యయంతో టీటీడీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ఆలయ గర్భగుడి చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేసే నాలుగు దిక్కులూ గ్రానైట్ పలకలను అమర్చుతున్నారు. ఆలయ ప్రాకారం (బేడామండపం కింద) చుట్టూ గ్రానైట్ పనులు పూర్తయ్యాయి. గతంలో ఆలయ గర్భగుడి చుట్టూ దాతల సహకారంతో టైల్స్ ఏర్పాటు చేశారు. ఎండలు ఎక్కువగా వున్న సమయంలో ప్రదక్షిణ చేసే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ఇప్పుడు ఆ టైల్స్ ను తొల గించి, వాటి స్థానంలో గ్రానైట్ అమర్చుతున్నారు. ప్రస్తుతం ఈ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి.

## ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు..



ఎలమంచిలి, జనవరి 20, ప్రభాతవార్త

విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన సందర్భంగా సోమ వారం పట్టణంలో ఆడారి వెంకట్ ఆధ్వర్యంలో స్థానిక డైరీ పార్లర్ వద్ద నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో అనాధ పిల్లలకు స్వీట్లు పళ్ళు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక నానాజీ, సుంకరగిరి, దాడి నాయుడు, కరెడ్ల మల్లిబాబు, వేగి వెంకటేష్, వెంకటేష్, ఆడారి రాధాకృష్ణ,డైరీ సూపర్వైజర్, పాల సొసైటీ కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు అప్పలనాయుడుకు సత్కారం..!

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



పిఆర్‌టియు ఎస్.రాయవరం వారు ఇటీవల నిర్వహించిన సంక్రాంతి సంబరాల ఆర్థిక విరాళ దాత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరం అగ్రహారం బయాలజీ ఉపాధ్యా యులు ఆర్.అప్పనాయుడుని ఎస్.రాయవరం బృందం ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు వీరభద్ర రావు మాట్లాడుతూ ఇటువంటి విశాల హృదయాలు కలిగిన దాతల వలన మాత్రమే పిఆర్‌టియు ఎస్.రాయ వరం ఎన్నో సేవా సహాయ కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నామని అప్పలనాయుడుని అభినందిం చారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అప్పలనాయుడు సేవలను కొనియాడారు. సన్మానం అనం తరం అప్పలనాయుడు మాట్లాడుతూ పిఆర్‌టియు ఎస్.రాయవరం మండలంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని లలితాంబ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..



గొలుగొండ, జనవరి 20, ప్రభాతవార్త

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పాడిని సంరక్షించుకోవాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రాంబాబు అన్నారు. జాతీయ పశు వైద్య పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ఈనెల 20 నుండి 31 వరకు నిర్వహిస్తారని తెలిపారు. చీడిగుమ్మలలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల్లో తలెత్తే అనేక రకాల వ్యాధులకు వైద్య శిబిరాల ద్వారా ఉచిత మందులు పంపిణీ, టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. రైతులంతా ఈ పశు వైద్య శిబిరాలకు తమ పాడిని తరలించుకొచ్చి సరైన వైద్యం అందే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కృష్ణా దేవి పేటలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ శిరీష రైతులకు అవగాహన కల్పించి అనంతరం వైద్య శిబిరంలో ఆవులు,గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. అలాగే గొర్రెలు మేకలకు టీకాలు వేశారు. గాలి కుంటి వ్యాధులు, నట్టల వ్యాధులు నివారణకు పశువైద్య శిబిరాలు ద్వారా గ్రామాల్లోని వైద్యం అందించడం జరుగుతుందని తెలియజేశారు. గొలుగొండ పశు వైద్యశాల పరిధిలో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 70 పశువులకు ఏకాలు వేశారు. ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి,వైస్ సర్పంచి కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొనగా శిబిరంలో 200 గొర్రెలు మేకలకు,20 పశు వులకు మరియు 50 కోళ్లకు నట్టల నివారణ మందులు అందజేశారు కార్యక్రమంలో కృష్ణదేవిపేట పశు వైద్యశాల పశు వైద్య సహాయకులు, ల్యాబ్ టెక్నీషియన్, రైతులు పాల్గొన్నారు.

## మజ్జి మీనా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి జనవరి 20, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో ఈనెల జనవరి 5న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మజ్జి మీనా అకాలంగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పరా మర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలి అని జరిగిన పరిస్థితులను వారి కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన సూచిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మజ్జి మీనా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూటమి నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఒక వేదికపై టిడిపి, ప్రతిపక్ష నాయకులు..!

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి గ్రామంలో పలు నిధులు ద్వారా ఏర్పాటు చేసిన రహదారులు, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణాలను సర్పంచ్ కొలుకులూరు సురేష్ వర్మ ఆధ్వర్యంలో సర్పంచ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు, వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ,వెలగ శ్రీనివాసరావు కట్టమూరి మోహనరావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినంపూడి బంగారు రాజు, పొడగట్ల పాపారావు ,ఎంపీటీసీ సభ్యులు తంగేళ్ల కృష్ణ ,వెలగా ఈశ్వరరావు, కురం దాసు నానాజీ లతోపాటు పలువురు ఒకే వేదికపై పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురం దాసు నూకరాజుతో పాటు పాల్గొన్న టిడిపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రారంభోత్సవం అనంతరం సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఘనంగా సత్కరించారు.

## దేవుడు మడి వీధిలో చోరీ..!

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన దేవుడు మడి వీధిలో ఉన్న ఒక ఇంటిలో చోరీ జరిగింది.! నక్కపల్లి ఎస్సై సన్నీ బాబుకి అందిన సమాచారం మేరకు గుద్దటి శ్రీదేవి అనే మహిళ ఇంటిలో ఈ చోరీ జరిగింది. సోమవారం అందిన ఫిర్యాదు మేరకు ఈనెల 15వ తేదీన విశాఖపట్నం -గాజువాక లో ఉన్న తన సోదరుడు ఇంటికి వెళ్లి పండగ అనంతరం ఇంటికి చేరుకొని తలుపులు తీసి చూడగా ఇల్లంతా అంత చిందరవందరగా ఉండడంతో ఆందోళన గురైన ఆమె పోలీసులు సంప్రదించింది ఆ మేరకు పరిశీలించగా రెండు తులాల బంగారం, పదివేలు నగదు చోరీకి గురైనట్లు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. సిఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు కేసు నమోదు చేశారు క్లూస్ టీం తోపాటు సీసీ కెమెరాలు పరిశీలన చేశారు.




## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సర్పంచ్ కొలుకులూరి

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలోని నెల్లిపూడి గ్రామంలో పలు నిధులు ద్వారా నిర్మించిన రహదారులు కమ్యూనిటీ భవనం రచ్చబండ అభివృద్ధి పనులను సర్పంచ్ కొడుకులు సురేష్ వర్మ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ఇరు పార్టీల నాయకులు సర్పంచ్ సురేష్ వర్మను అభినందించారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకి అప్పగించిన పోలీసులు

చోడవరం, జనవరి 20, ప్రభాతవార్త:



బీహార్ రాష్ట్రం నలంద జిల్లాకు కు చెందిన ఎండి తౌఫీక్ గత కొంత కాలంగా చోడవరం మండలం లో మతిస్థిమితం లేకుండా తిరుగు తున్నాడు. చోడవరం పోలీసులు ఇతడిని గమనించి చిరునామా వివరాలు అడిగి తెలుసుకుని బీహార్ లో కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులను చోడవరం పోలీస్ స్టేషన్కు రప్పించి వారికి మతిస్థిమితం లేని వ్యక్తిని అప్పగించారు.బీహార్ నుండి వచ్చిన కుటుంబ సభ్యులు చోడవరం పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బొడ్డేటి నాయుడుబాబుకు నివాళి అర్పించిన చింతకాయల రాజేశ్

నర్సీపట్నం, జనవరి 20,ప్రభాతవార్త



ఇటీవల తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లికి చెందిన టిడిపి నాయకుడు బడ్డేటి నాయుడుబాబు చిత్రపటానికి స్పీకర్ అయ్యన్న తనయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ సోమవారం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నాయుడు బాబుకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, రెడ్డి అప్పలనాయుడు, లాలం మురళీకృష్ణ, దశరథ్ తో పాటు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 25న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈనెల 25 శనివారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలిపారు. సోమవారం శ్రీ గౌరీ పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 22వ తారీఖు న బుధవారం ఆలయం వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కల్యాణం, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు భారీ సారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది సుమారు 37 భారీ స్టేజ్ ప్రోగ్రాములు, 10 నేల వేషాలు, కలకత్తా వారిచే భారీ విద్యుత్ అలంకరణ, మందుగుండు సీతారామయ్యగారిచే భారీ బాణ సంచా హంగామా, మళ్ల జగన్నాథ్ కల్యాణ మండపంలో గురువారం ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుందని, పండగ రోజు భక్తులు సహాయ సహకారాలతో ఉచిత ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు (చైర్మన్ ), కొణతాల శ్రీనివాసరావు (కార్యదర్శి), కొణతాల నూక మహాలక్ష్మినాయుడు (కోశాధికారి), కొణతాల ప్రసాద్ (ఉపాధ్యక్షులు), పి.వి.రమణ (కన్వీనర్), పి.వి. సత్యనారాయణ (ఉప కోశాధికారి), ఉత్సవ నిర్వాహకులు గండేపల్లి మురళి, కాంద్రేగుల విశ్వేశ్వరరావు, ఎల్లపు వాసు,మద్దాల రాజు, కొణతాల లోకేష్, బుద్ధ తేజ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో గుళ్ళు ఆట ఆడిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

అనకాపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



కశింకోట మండలంలోని తాళ్లపాలెం గ్రామ శివారులో గుళ్ళ ఆట ఆడిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు కట్టినట్టు సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. సోమవారం తమకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బంది తో కలసి గుళ్ళ ఆటలు ఆడుతున్న స్థావరం పై దాడి చేశారు. ఈ దాడుల్లో 6 గుళ్ళు, ఒక నెంబర్ పట్టా మరియు వారి వద్ద నుండి రూ.1550 నగదు స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణాలకు శంకుస్థాపనలు.!

నక్కపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



మండలంలోని నెల్లిపూడి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే రహదారుల నిర్మాణా లకు సర్పంచ్ కొలు కులూరి సురేష్ వర్మ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆధ్వర్యం లో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా సోమవారం శంకుస్థాపన కార్యక్రమం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు చిరునామా కూటమి ప్రభుత్వాన్ని అని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల టిడిపి నాయకులు కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు, కట్టమూరి మోహన్ రావు, తిరుమల రాజు రమాదేవి, గూడుపు సింహాద్రి, సూరకాసుల పెద్ద గోవిందు, సిరి శెట్టి సన్యాసిరావు, సత్యనారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి టీడీపి వితరణ



చింతూరు, జనవరి 20, ప్రభాతవార్త

చింతూరు మండలం ఏజి కొడేరు గ్రామానికి చెందిన కుంజా ముతమ్మ పురిల్లు బోగి పండుగ రోజు అగ్ని ప్రమాదంలో దగ్ధం ఐనది. రంపచోడవరం నియోజక వర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ ఆదేశాలు మేరకు చింతూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, బట్టలు, గిన్నెలు తదితర సామాగ్రి సోమవారం టీడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నరెడ్డి చేతులమీదుగా అందజేయటం జరిగింది. మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి పాటు తెలుగు యువత కార్యదర్శి శీలం తమ్మయ్య, పగా ప్రసంగీ, బుచ్చయ్య పాల్గొన్నారు.

## నులిపురుగు నివారణకు డి-వార్మింగ్ తప్పనిసారి పశుసంవర్ధక శాఖవైద్యాధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ రూరల్, జనవరి 20,ప్రభాతవార్త



నులిపురుగుల నివారణకు డి వార్మింగ్ తప్పకుండా పశువులకు వేయించాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కురిడి, అరకు గ్రామాల్లో వైద్య అధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రంలో పశువారికి శిబిరాలు నిర్వహించి నులి పురుగు నివారణ మందులను ప్రతి రైతు వారి వారి మేక, గొర్రె, పశువులకు వేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది దివ్య, సుబ్బారావు, సంజీవ్, మనోజ్, అప్పారావు, అనంతరావు, లోకేష్, ప్రకాష్, రత్నం, రమేష్, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ ద్వారానే పాడి పశు సంపద అభివృద్ది

వి.ఆర్.పురం,జనవరి 20, ప్రభాతవార్త



ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా నులి పురుగుల నివారణ (డి వార్మింగ్) చేపట్టటం ద్వారానే పాడి పశు సంపద అభివృద్ధి సాధ్యమని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని సూచించారు. సోమ వారం రేఖపల్లిలో ఆమె పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ పాడి, పశు సంపద పట్ల శ్రర్ధ పెట్టాలన్నారు. పశువర్ధక శాఖ సిబ్బంది, పశు యజమానులు పినబో యిన శ్రీను నీలపాల బ్రహ్మయ్య, సరిహద్దు.రాజు, మోడెం వెంకన్నబాబు, సోలా వరహాలరావు పాల్గొన్నారు.

## కిల్లోగుడ (పీహెచ్ సీ)లో నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

డుంబ్రిగుడ రూరల్, జనవరి 20, ప్రభాతవార్త



కిల్లోగూడ (పీహెచ్ సీ)లో సొవ్వ పంచాయితీ కమలబంధ గ్రామానికి చెందిన నిండు గర్భిణీ వంతల సువాని భర్త బాలకృష్ణ విషయంపై నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వైఎస్ఆర్సీపీ నాయకుడు బాకా సింహాచలం పొండోయి అశోక్, స్థానిక సాగర సెగ్మెంట్ ఎంపిటీసీ వంతల దేవదాసు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డుంబ్రిగుడ మండలంలో కిల్లోగుడ (పీహెచ్ సీ)లో మొన్న శనివారం రాత్రి నిండు గర్భిణీ నరకయాతన చూసిన పరిస్థితి అందరికీ తేలిసినప్పటికి ఈ విషయంపై పూర్తి స్థాయిలో ఆరా తీశారు. ఈ సందర్భంగా (పీహెచ్ సీ) వైద్య అధికారితో మాట్లాడుతూ గిరిజనులకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిండు గర్భిణీకీ పురిటి నొప్పులు వస్తే కనీసం మానవత్వం చూపించని వైద్య సిబ్బంది అవసరం లేదని పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహించిన పీహెచ్ సీ వైద్య సిబ్బందిపై డిఎంహెచ్ఓ ఆదేశాలు మేరకు సిబ్బంది విజయశాంతి, మల్లేశ్వరి, ధర్మ, నానాజీ,లకు ఆల్రెడీ షోకాజ్ నోటీసు జారీ చేశామని పాడేరు డివిజన్ (ఐటీడీఏ పివో) వీటిపై త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. స్థానిక ఎంపిటిసి దేవదాసు, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు బాక సింహాచలం, పి అశోక్ కుమార్, పాల్గొన్నారు.

## రోగులకు ఆప్యాయంగా ప్రేమతో చికిత్సలు అందించండి

### వైద్యులకు, సిబ్బందికి పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస జి.విశ్వేశ్వర రాజు

పాడేరు,జనవరి20, ప్రభాతవార్త



రోగులపట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని, వారికి ఆప్యాయంగా చికిత్సలు అందించాలని స్థానిక శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచించారు. సోమవారం జిల్లా సర్వజన ఆసుపత్రిలో వెల్నెస్ ఓపి కేంద్రాన్ని, ప్రివెంటివ్ ఆంకాలజీ కేంద్రాన్ని ఎంఎల్ఏ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే గిరిజనులు అమాయకులని, వారికి పలు సందేహాలు ఉంటాయని, వారితో ప్రేమగా మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందిస్తారన్న నమ్మకాన్ని కలగజేయాలనిఎమ్మెల్యే కోరారు. రిఫరల్ ఆసుపత్రికి పంపించే సందర్భంలో కూడా వారికి అవగాహన కల్పించి పంపించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, సమాజం ద్వారా మండలం, జిల్లా తద్వారా రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధ్యమని వివరించారు. ప్రతి మంగళ, గురువారాలలో కేన్సర్ అనుమానిత రోగులకు పరీక్షలు చేయించుకోవచ్చని, కేన్సర్ అనుమానితులను హోమీబాబా కేన్సర్ కేంద్రానికి రిఫర్ చేయడం జరుగుతుందని వివరించారు. డా.విశ్వమిత్ర పర్యవేక్షకులుగాలు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆయనను అభినందించారు. ఉప పర్యవేక్షకులు డా.టి.నరసింగ రావు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ఉప కలెక్టర్



పాడేరు,జనవరి20, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్‌గా బదిలీపై జిల్లాకు వచ్చిన వి.ఎస్. లోకేశ్వరరావు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. గతంలో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిగా పని చేసిన లోకేశ్వర రావు ఇటీవల జరిగిన బదిలీలలో జిల్లాకు కేటాయిం చబడిన విషయం విదితమే. ప్రస్తుతం విశాఖపట్నంలో జరుగు తున్న జోనల్ స్థాయి విద్యాశాఖ సమావేశం మరియు పాటశాల విద్య బలోపేతంపై జరుగుతున్న వర్క్ షాప్‌కు హాజరైన ఎస్టిసి అదే సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు.

## 20 రోజుల వ్యవధిలో ముగ్గురు నవజాత శిశువుల మృతి



చింతపల్లి జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని చౌడపల్లి పంచాయతీ వాముగడ్డ గ్రామంలో 20 రోజుల వ్యవధిలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందారు. ఈ విషయమై స్థానికులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ దృష్టికి తీసుకువెళ్లడంతో సోమవారం వైద్యాధికా రుల బృందం గ్రామాన్ని సందర్శించింది. వాము గడ్డ గ్రామంలో లోచల రాజేష్ హేమలతల మూడు నెలల ఆలోచిస్తూ పాలు తాగకుండా ఏడుస్తుండడంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి కేజీహెచ్ తరలించారు. కేజీహెచ్ లో శిశు చికిత్స పొందుతూ ఈనెల రెండవ తేదీన మరణించింది. పొత్తూరు రాజబాబు కృష్ణవేణిల మూడున్నర నెలల వయసు కలిగిన శిశువు పాలు తాగకుండా ఏడుస్తూ ఈనెల 16వ తేదీ న గ్రామంలోనే మరణించింది. అలాగే సాగిన రాజబాబు చెల్లయమ్మ మూడు నెలల మగ శిశువు ఏడుస్తూ పాలు తాగకపోవడంతో కుటుంబ సభ్యులు చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు వైద్యులు ప్రాథమిక చికిత్స నుంచి కేజీహెచ్ తరలించారు కేజీహెచ్ లో చికిత్స పొందుతూ ఈనెల 19వ తేదీన మరణించింది. గ్రామంలో వరసగా మూడు నెలల శిశువులు మరణించడంతో ఆందోళన చెందిన గిరిజనులు ఈ విషయాన్ని ఐటిడిఏ పిఒ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో పిఒ వెంటనే గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని డి ఎం హెచ్ ఓ జమాల్ భాషాను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి గ్రామాన్ని సందర్శించారు. గ్రామాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ శిశువుల మరణించిన కుటుంబ సభ్యులతో మరణం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ విలేకరులతో మాట్లాడుతూ ముగ్గురు శిశువులు తీవ్ర స్థాయిలో ఏడుస్తూ అస్వస్థత గురయ్యారు అన్నారు. శిశువుల మరణాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. శిశువులకు ఏఎన్ఎం అందించిన ఇమ్యునైజేషన్ రికార్డు శిశువులకు అందించిన చికిత్స సీట్లను పరిశీలిస్తున్నామన్నారు. గ్రామంలో గిరిజనులు తాగేందుకు ఉపయోగిస్తున్న చేతిపంపుల ఊట గడ్డ నుంచి నీళ్ల నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించామన్నారు. గ్రామంలో చిన్నపిల్లల వైద్య నిపుణులతో రెండు రోజులపాటు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పీడియాట్రిక్స్‌తో కూడా శిశు మరణాలపై అధ్యయనం చేయిస్తున్నాం అన్నారు. శిశు వుల మరణాలపై క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో శిశు మరణాలు సంభవించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వాము గడ్డ గ్రామాన్ని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దుర్గా పుష్పలత సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

## కుష్టు వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అందించండి..

పాడేరు,జనవరి20,ప్రభాతవార్త



కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో కుష్టు వ్యాధి నిర్మూలనా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనవరి 20 వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సమగ్రమైన సర్వే చేసి కుష్టు వ్యాధితో బాధపడే వారిని వ్యాధి లక్షణాలను గుర్తించి వైద్యం అందిం చాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉంటే ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జామాల్ భాషా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా వికలాంగ పెన్షనర్ల ధృవీకరణ..



పాడేరు,జనవరి20,ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా వికలాంగ పెన్షనర్ల వైకల్యంపై పకడ్బందీగా వికలాంగ ధృవీకరణ ప్రక్రియ చేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నుండి పాడేరు ప్రభుత్వ సర్వజన అసుపత్రి, అరకువ్యాలీ ఏరియా ఆసుపత్రి, రంపచోడవరం ఏరియా ఆసుపత్రులలో వికలాంగులకు వైద్యపరీక్షలు నిర్వహించి పున మూల్యాంకన చేయాలని సూచించారు. జిల్లాలో 8582 మంది వికలాంగులు ఉన్నారని చెప్పారు. ప్రతీ రోజు 70 వికలాంగులకు పరీక్షలు నిర్వహించి అంగవైకల్యాన్ని నమోదు చేయాలన్నారు. 8 వైద్య బృందాలను ఏర్పాటు చేసామన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా.విశ్వమిత్ర, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత దేవి పర్చువల్‌గా డిసిహెచ్ ఎస్.డా.కృష్ణారావు పాల్గొన్నారు.

## ప్రయాణంలో భద్రతలు పాటించండి : డిటిఓ లీలా ప్రసాద్

ముంచంగిపుట్టు, జనవరి 20, ప్రభాతవార్త



ప్రయాణ సమయంలో వాహనదారులు అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణాధికారి లీలా ప్రసాద్ సూచించారు. రహదారి భద్రతా మాసత్సవాల్లో భాగంగా సోమవారం ముంచంగి పుట్టు ప్రధాన కేంద్రంలో మోటార్ వాహనాల ఆపరేటార్లతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో డిటిఓ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం 1988 ప్రకారం అమలు చేయవలసిన నిబంధనలకు సంబందించి రహదారి భద్రత, హెల్మెట్ ధారణ, రహదారి నియమ నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించి మరియు గోల్డెన్ అవర్ గురించి, హిట్ అండ్ రన్ కేసులలో నష్టపరిహారం గురించి లీలా ప్రసాద్ అవగాహన కల్పించారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రవాణాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

హుకుంపేట, జనవరి 20, ప్రభాతవార్త



ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించే పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుకుంపేట పశు వైద్యాధికారి కే.చరణ్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి పంచాయతీ నందు పశు వైద్య శిబిరాలు నిర్వహించి రైతుల పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంగశీల పంచాయతీ బోడిగపుట్టు గ్రామంలో, బాకూరు పంచాయితీ వైబాకూరుగ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించి వీటి ద్వారా 348 ఆవులు, గేదెలు, 275 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని అదే కాక 32 పశువులకు ఈ కార్యక్రమం ద్వారా వైద్య చికిత్సలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు ప్రశాంత్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథక ఇళ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయండి..

రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ లక్ష్యం మార్చి నెలాఖరుకు పూర్తి కావాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ ప్రగతిపై సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పి.యం. జన్ మన్ పథకంలో 751 గృహాలు మంజూరు కాగా వాటిలో 452 గృహాలు మొదలు పెట్టి 34 పూర్తి చేయడం జరిగిందన్నారు. 2026 మార్చి నాటికి పూర్తి కావాలన్నారు. పి.యం.ఏ.వై గ్రామీణ పథకంలో 272 గృహాలకు 79 పూర్తి అయ్యాయని వెల్లడించారు. 2025 సం.మార్చి నెలాఖరుకు గృహాలు పూర్తి కావాలని అన్నారు. హౌసింగ్ ఏ. ఇ వెంకట్రాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్ ఛార్జి ఇ.ఓ.పి.అర్. డి.కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యాక్రమాన్ని అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

## రెండుగ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభం



రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలో సోమవారం పశు ఆరోగ్య వైద్య శిబిరాలు గడు ఓకుర్తి, బడదనాంపల్లి సచివాలయాలు వద్ద ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిం దని డా.తరుణ్ కుమార్ తెలిపారు. 79 తెల్లజాతి, 28 నల్లజాతి పశువులు, 101 మేకలు, గొర్రెలు, 120కోళ్లకు వైద్య సేవలు అందించినట్లు వెల్లడించారు. గడు ఓకుర్తి పంచాయతీ గడుఓకుర్తి గ్రామంలో సర్పంచ్.సవిరాల చంద్రుడు అధ్యక్షతన పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్.ఎస్.ఏ అనుసూరి లక్ష్మనరావు పర్యవేక్షణలో పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి సేవలను అందించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, వార్డు మెంబర్లు ఎర్రంశెట్టి వీరబాబు, కొమ్మనాపల్లి లక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మనరావు, సచివాలయాల పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బ రాజు. రమణ, చిన్నయ్య, వెంకటేష్. రవికుమార్, రైతులు పాల్గొన్నారు. బడదనాంపల్లి గ్రామపంచాయతీ బడదానంపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ అధ్యక్షతన రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా.తరుణ్ కుమార్ అద్వరంలో పశు ఆరోగ్యశిబిరాన్ని ప్రారంబించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదుర్గ, ఎంపీటీసీ సుంద్రు లోవలక్ష్మి, ఉపసర్పంచ్ సుబ్రమణ్యం, వైద్యాధికారి డా.తరుణ్ కుమార్, పీసా వైస్ చైర్మన్ సత్తిబాబు, పశుసంవర్ధక శాఖ సహాయకులు కిషోర్, ఏసుబాబు, వెంకటేష్, వెంకన్న, ప్రవీణ్, రాజు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు వైద్యం అందించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం..వివక్షత

పాడేరు, జనవరి 20, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో గిరిజనులకు వైద్యం అందించటంలో కూటమి ప్రభుత్వం వివక్షత చూపుతున్నారని దీంతో విద్యార్థులు,నవజాత శిశువులు వైద్యం సక్రమంగా అందక మృతి చేం దుతున్నారని పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వరరాజు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. సోమవారం స్థానిక మీడియా మిత్రులతో ఎమ్మెల్యే మాట్లాడారు. పిట్టల్లా అప్పుడే పుట్టిన బిడ్డలు,విద్యార్థులు వైద్యం అందక మృతి చేందుతున్నా వైద్య శాఖ, గిరిజన సంక్షేమ మంత్రులు,ముఖ్య మంత్రి పట్టించుకోకుండా వివక్షత గిరిజనులపై చూపుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. వారం రోజులు వ్యవధిలో చింతపల్లిబండలం వాముగెడ్డ కొత్తురులో ముగ్గురు నవ జాత శిశువులు మృతి చెందారని ఎమ్మెల్యే ఆరోపించారు విద్యనభ్యసుతున్న పిల్లలు చనిపోతున్నా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి వైద్యులను, సిబ్బందిని పంపించి గిరిజనులకు వైద్య సేవలుబంధించామని అయన గుర్తు చేసారు.గిరిజనులు ఆరోగ్యం వద్యం పట్ల ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసారని ఎప్పటికైనా గిరిజనులకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాడేరు, అరకు ఎమ్మెల్యేలుగా వైసిపి గెలిచిందని ఈ ప్రాంతాన్ని గాలికొదిలేసి వివక్షత చూపుతున్నారా అంటూ ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ప్రశ్నించారు.ఇటువంటి ఆలోచనలు ప్రక్కన పెట్టి ఈ ప్రాంత గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కులాలు, రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా వైసిపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. గిరిజనులు, విద్యార్థులు, గిరిజన బిడ్డల మరణాలు అరికట్టేలా ప్రభుత్వం ముందుకు వెళ్లాలని విశ్వేశ్వరరాజు డిమాండ్ చేశారు.అలాగే ప్రతి గిరిజన గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ప్రభుత్వం ఏర్పాటు చేసి గిరిజనుల ప్రాణాలు కాపాడాలని గిరిజనుల పట్ల వివక్షత మానుకోవాలని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పేర్కొన్నారు.




## ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగవంతం ..

కొయ్యూరు, జనవరి20 ప్రభాతవార్త



నీటి నిల్వల ద్వారా రానున్న వేసవికి తాగునీటి ఇబ్బంది తొలగించే క్రమంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాస్‌లు ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మం డల పరిధిలో ఉన్న విఆర్పిలు, పీల్డ్ అసిస్టెంట్లు, ఏపిఓలతో ఎంపీడీవో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం మండల పరిదిలో గ్రామాల వారీగా జరిపే వ్యవసాయ భూముల అభివృద్ధి, ఇతర గట్ల నిర్మాణం, ట్రెంచ్‌ల తవ్వకాలపై ఎంపీడీవో సమీక్షించారు. ఎవరైనా ఈ ఉపాధి పనుల నిర్మాణ పనుల పూర్తి చేసే క్రమంలో అశ్రద్ధ చేస్తే వారిపై తక్షణ చర్యలు తీసుకోవటం తప్పదని ఎంపీడీవో హెచ్చరించారు. అన్నీ గ్రామాల్లో ఆదేశిం చిన పనులను తక్షణమే ప్రారంభించాలని ఎంపీడీవో ప్రసాద్ ఆదేశించారు. ఏపిఓ పి.శ్రీనివాస్, ఇంజీ రింగింగ్ అసిస్టెంట్ వీర్రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్, పిల్డ్ అసిస్టెంట్లు, విఆర్పిలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగ పర్చుకోవాలి



కొయ్యూరు, జనవరి20, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాతీమ్మికంగా నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను అన్ని గ్రామాల్లో పాడిరైతులంతా సద్వినియోగ పర్చుకోవాలని మండల పశు వైద్యాధికారి కె. రాజేష్ అన్నారు. మండల పరిధిలో నున్న రావణ పల్లి, నల్లగొండ గ్రామాల్లో సోమవారం ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను స్థానిక సర్పంచ్ జంపా రాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 20 నుండీ 30 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, ప్రసన్న కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏహెచ్ ఏ శివకుమార్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి ఎగనామం పెడితే ప్రజా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి..

చింతపల్లి, జనవరి 20, ప్రభాతవార్త



మూడు నెలలకు ఒకసారి జరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకుం డా ఎగనామం పెడితే ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధులు ఎవరికి చెప్పాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కోరబు అనూష దేవి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యుత్ శాఖ పై జరిగిన చర్చలో ఈపిడిసిఎల్.ఏ.ఈ. ఈ.మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. ఎస్సీ ఎస్టి వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నా మన్నారు. ఈ పథకానికి అనర్హులైన ఎస్సీ ఎస్టీ వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లును వసూలు చేయడం జరుగుతుందన్నారు. లోతుగడ్డ సర్పంచ్ చింతర్లసునీల్ మాట్లాడుతూ గొచ్చేపల్లి గ్రామంలో చిట్టిబాబు అనే వ్యక్తి విద్యుత్ అగాధానికి గురై మృతి చెందాడని ఈపిడిసిఎల్ నుంచి పరిహారం చెల్లించాలన్నారు దీనికి ఏఈ. ఈస్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపించామని పరిహారం అందుతుందని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంపై జరిగిన చర్చలు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ గోకులాలు నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో 50 శాతం మంది అధికారులు హాజరు కాలేదు అన్నారు. అధికారులు సభకు హాజరు కాకుంటే సమస్యను ఎవరితో చెప్పుకోవాలని హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాసును ఆదేశించారు. వచ్చే సమావేశానికి అధికారులందరూ పూర్తిస్థాయిలో హాజరుకావాలని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ తదితరులు హాజరయ్యారు.

## 22న మండల మహిళా సమాఖ్య సమావేశం

రాజవొమ్మంగి, జనవరి 20, ప్రభాతవార్త

22 తేదీన రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఏ. పి.యం.రామాంజనేయులు తెలిపారు. గ్రామ సమాఖ్య లీడర్లు, సీసీలు తప్పనిసరిగా సమగ్ర సమాచారంతో హాజరుకావాలని తెలియజేస్తున్నారు.

## మాదకద్రవ్యాల నివారణలో భాగస్వామ్యం కండి

గూడెంకొత్తవీధి జనవరి 20 ప్రభాతవార్త



మాదకద్రవ్యాల నివారణలో ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు భాగస్వామ్యం కావాలని చింతపల్లి అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. సోమవారం జీకేవీది పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నూతన బాధ్యతలు చేపట్టి మొట్టమొదట జికేవిధి విచ్చేసిన ఏఎస్పీకి పోలీసులు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రజా ప్రతినిధులతో మీడియాతో మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు ఖండించాలన్నారు. సర్పంచులు కొర్ర సుభద్ర, కుందేరి రామకృష్ణ, బొబ్బిలి లక్ష్మీ,కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, బుజ్జిబాబు, వనపల రాజేష్, సిరిబల బుజ్జిబాబు, ఎంపీటీసీలు అంపురంగి బుజ్జిబాబు,పసుపులేటి నాగమణి, రాజులమ్మ, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, కూటమి నాయకులు తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, జిల్లా నాయకులు ముక్కలు రమేష్,సీనియర్ నాయకులు కొర్ర బలరాం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, ముళ్ళ వెంకటరమణ, ఆదివాసి పార్టీ అధ్యక్షులు మొట్టడం రాజుబాబు, తెదేపా సీనియర్ నాయకులు మామిడి బాలయ్య, మొట్టడం రామకృష్ణ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, విష్ణుమూర్తి, ఉప సర్పంచ్ రాంబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముల్లుమెట్టలో ఆటో బోల్తా - నలుగురికి గాయాలు

గూడెంకొత్తవీధి జనవరి 20, ప్రభాతవార్త



మండలంలో ముల్లుమెట్ట మలుపు వద్ద ఆటో బోల్తా పడి ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన సంఘ టన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిం చారు.గాయాలైన వారిలో ఇద్దరు చిన్న పిల్లలున్నారు. తాజంగి నుండి ఒరిస్సా బంధువుల ఇంటికి వెళుచుండగా ఆటో అదుపుతప్పి ప్రమాదం సంబంధించినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు.

## ఇండియా ఆదర్శ మహిళ అవార్డు -2025 అందుకున్న కృష్ణ కుమారి

అరకు, జనవరి20, ప్రభాతవార్త




ఈ నెల 19వ తేదీ (ఆదివారం) హైదరాబాద్ బిర్లా మందిర్, అడిటోరియం నందు సీనినటి కవిత, హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగ శారద ఏడ్యూకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సౌత్ ఇం డియా ఆదర్శ మహిళ అవార్డు -2025ను అందుకున్న మానవ హక్కుల -నేర నిరోధక సంఘం ఏపీ స్టేట్ మహిళ అధ్యక్షురాలు కె.కృష్ణ కుమారి. ఆదర్శ మహిళ అవార్డు అందుకున్న కృష్ణ కుమారి నీ పలువురు అభినందించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి, జనవరి 20 ప్రభాతవార్త



కంచిలి మండలం గొల్ల కంచిలి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు దొక్కర అప్పయ్య (76) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారి కుటుంబీకులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్, కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ లద్దుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, బోగాబెని సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ బొండాడ వైకుంఠరావు, పెద్దలు దొక్కర పురుషోత్తం, దొక్కర దాలయ్య, దొక్కర మోహనరావు, దొక్కర బోగయ్య, దుబ్బ అనీల్, వంకల దుర్యోధన, గ్రామపెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 25 వినతులు



సీతంపేట, జనవరి 20 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో 25 వినతులు వచ్చినట్లు ప్రాజెక్ట్ ఉద్యానవనం అధికారి వెంకట గణేష్ తెలిపారు. ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులలో సత్వర పరిష్కారం చేయడానికి సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి, డిడి అన్నదొర, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయపార్వతి, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా రెండు అంగన్వాడీ హెల్పర్ పోస్టులు మంజూరు

సీతంపేట, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో కొత్తగా రెండు అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు మంజూరు అయినట్లు సీతంపేట సీడీపీఓ పి.రంగలక్ష్మి సోమవారం తెలిపారు. దిగువ బుడగరాయి, రేగులగూడ గ్రామాల్లో మంజూరు అయిన హెల్పర్ పోస్టులకు సంబంధించి గిరిజన మహిళ అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు సంబంధిత సీడీపీఓ కార్యాలయానికి సాయంత్రం 5 గంటల్లోపు అందజేయాలన్నారు. స్థిరనివాసం కలిగి ఉండాలని వయస్సు 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల్లోపు కలిగి ఉండాలన్నారు. తదుపరి పూర్తి వివరాలకు సీడీపీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# ఏరియా ఆసుపత్రిలో 600మందికి వైద్యపరీక్షలు

సీతంపేట, జనవరి 20 ప్రభాతవార్త



స్థానిక ఏరియా ఆసుపత్రిలో వివిధ ప్రాంతాలలో జ్వర పడుతున్న 600 మంది వరకు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సంక్రాంతి పండగ ముగియడంతో సోమవారం వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున రోగులు వైద్యపరీక్షలకు రావడం జరిగిందని, వీరితో పాటు గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరికి ఎటువంటి అనారోగ్యం కలగకుండా గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రోగులు కూర్చోవడానికి అవసరమైన కుర్చీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్త పరీక్షలకు వచ్చిన రోగులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రిలో మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# బడ్స్ వైర్‌లెస్ 5ఏ ఎన్‌సీ ఆవిష్కరణ

టెక్కలి, జనవరి 20 ప్రభాతవార్త

రియల్‌మీ అనేది భారత యువతలో ఒక పేరుగాంచిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది ఈ రోజు వారి స్మార్ట్‌ఫోన్ మరియు ఎఐఓటి పోర్ట్‌ఫోలియోని ఎక్కడా చూడని ఉత్పత్తులలో ప్రవేశపెట్టింది. అత్యంత మెరుగైన రియల్‌మీ 14 ప్రో సిరీస్ 5జి మరియు రియల్‌మీ బడ్స్ వైర్‌లెస్ 5ని అందిస్తుంది. రియల్‌మీ 14 సిరీస్ 5జిలో రియల్‌మీ 14ప్రో 5జి మరియు రియల్‌మీ 14ప్రో+ 5జి అనే రెండు రకాలు అందుబాటులో ఉన్నాయి. రెండు ఫోన్‌లు ప్రఖ్యాత డానిష్ డిజైన్ స్టూడియో, వాలూర్ డిజైనర్‌ల సహకారంతో చాలా సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ఇది ప్రపంచంలోని మొట్టమొదటి చల్లని సెన్సిటివ్ రంగు, మారుతున్న స్మార్ట్‌ఫోన్‌ల ప్రారంభానికి గుర్తుగా ఉంది.

# పీజీఆర్‌ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

శ్రీకాకుళం, జనవరి 20 ప్రభాతవార్త



ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం (పిజిఆర్‌ఎస్)లో స్వీకరించే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, చట్ట ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి 58 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియపర్చి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వృద్ధులు, వికలాంగుల అర్జీదారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# అర్జీలు పెండింగ్‌లో ఉంచరాదు

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జనవరి 20 ప్రభాతవార్త



అర్జీలు పెండింగ్‌లో ఉంచరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేఅర్జీలపై సత్వర పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాస్థాయి కార్యాలయంలో ఒక అర్జీల మోనటరింగ్ అధికారిని, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను ఏర్పాటు చేసుకుని వచ్చే అర్జీలపై పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలపై మోనిటరింగ్ అధికారి రోజువారి సమీక్షిస్తుండాలని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఉన్న అధికారులు కూడా వారి కార్యాలయాల్లో జిల్లాస్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకుంటే అర్జీలు పరిష్కారానికి ఆలస్యం లేకుండా త్వరితగతిన డిస్పోజ్ చేయవచ్చని వెల్లడించారు. 91 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు, ఎపీ టౌన్‌షిప్, ఏపీ హౌసింగ్, ఏపీఈపీడీసీఎల్, పశుసంవర్ధకశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభావంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్కూల్ ఎడ్యుకేషన్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా శిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్, ఇంజ నీరింగ్, దేవాదాయశాఖ, మైన్స్ అండ్ జియాలజి తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జెడ్పీ సీఈఓ శ్రీధర్‌రాజు ఉండగా ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుళాయి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

హిరమండలం, జనవరి 20 ప్రభాతవార్త

చిన్న కోరాడవీధిలో కుళాయి నీటి సమస్యను ఐదు రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ సిహెచ్ వెంకట అప్పలనాయుడు అన్నారు. గత మూడు నెలలుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడిన చిన్న కోరాడ వీధి ప్రజలు తమకు తాగునీరు ఇవ్వాలని ఆదివారం నిరసన చేపట్టిన సంగతి తెల్సిందే. దీనిపై స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ అధికారులు ఈరోజు చిన్న కోరాడవీధిలో పర్యటించారు. జలజీవన్ మిషన్ కుళాయి పైపులైన్ పనులను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి తాగునీటి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పైపులైన్ సరిచేసి నూతన కుళాయిలు ద్వారా నీటి సరఫరా సరిగా అందించాలని జలజీవన్ మిషన్ కాంట్రాక్టర్ ఈశ్వరరావుకు సూచించారు. పంచాయతీ ఈఓ టి.హరికృష్ణ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి నీరు సరిగా రాకపోతే పాత కుళాయిలు ద్వారా నీరు అందిస్తామని ఈ సందర్భంగా ఈఓ తెలిపారు. వీరి వెంట ఏఈ సాగర్, నాయకులు ఉన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

సీతంపేట, జనవరి 20 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో ఈ నెల 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. మానాపురం, జామితోట, కుసుమి గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ద్వారా పశువులకు వైద్యం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేతో రైతు సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే కూన

## ఆనందపురంలో రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ

ఆముదాలవలస, జనవరి 20 ప్రభాతవార్త



గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలను తక్షణ పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలో రామచంద్రాపురం పంచాయతీ ఆనందపురం రెవెన్యూ గ్రామంలో సోమవారం రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని రైతుల సమస్యలకు ఈ కార్యక్రమంతో మేలు జరుగుతుందన్నారు. రైతులు తమ సమస్యలపై ధరఖాస్తులను అందజేయాలని సూచించారు. రైతులు అందజేసిన ఫిర్యాదుల ఆధారంగా కొన్ని భూమి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. గత ప్రభుత్వం నిర్వహించిన సర్వేల వలన రైతులకు తీవ్ర నష్టం కలిగిందని ఈ నష్టాలను సరి చేసేందుకు ప్రభుత్వం రైతులకు రీ సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. భూహక్కులు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేశామని తెలియజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రధాన రహదారిని కూడా అందుబాటులోకి తీసుకు వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాంబాబు, కాలింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సర్పంచ్ ప్రతినిధి చల్లా సింహాచలం, లక్ష్మణరావు, ఆర్ఐ పప్పల గోవిందరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జనవరి 20 ప్రభాతవార్త



ఆముదాలవలస మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నుంచి అభివృద్ధి పనులకు 1.85 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర డైరెక్టర్ పురపాలన ప్రొసిడింగ్స్ ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేయడంతో శానిటేషన్ మెరుగుపరిచేందుకు, గార్బేజ్ కాంపాక్టర్ వాహనం, కాంపాక్టర్ బిన్స్, ఇతర సామాగ్రి కొనుగోలు చేసేందుకు 54లక్షల రూపాయలు, కొత్తవలస పంపు హౌస్ జనరేటర్, భవనం, ప్రహరీ నిర్మాణం కోసం, అలమాజీపేట పంపు హౌస్ మరమ్మతుల కోసం సుమారు 27.21 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పాటు పట్టణంలో మోనింగివారివీధిలో తారురోడ్డు నిర్మాణం కోసం 40లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలో వార్డులో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించుటకు 63.42లక్షల రూపాయలు మంజూరు కాబడ్డాయని తెలిపారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం వలన మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాలింగ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

# డిప్యూటీ సీఎం పదవికి లోకేష్ అర్హుడు

ఆముదాలవలస, జనవరి 20 ప్రభాతవార్త



ఏపీ డిప్యూటీ సీఎం పదవికి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్ని విధాలుగా అర్హుడని సమర్థుడు అని క్రైస్తవ మైనార్టీ రాష్ట్ర టీడీపీ వైస్ ప్రెసిడెంట్ రాడా విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల జనాభాలో కోటి సభ్యత్వాలు చేయించిన ఘనత ఒక్క నారా లోకేష్‌కే సాధ్యమన్నారు. అలాగే రాష్ట్రంలో రెండుసార్లు మంత్రి పదవి చేపట్టిన ఘనత లోకేష్‌కే దక్కిందన్నారు. అన్ని విధాలుగా అర్హతలు ఉన్న లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. ఉపముఖ్యమంత్రి నారా లోకేష్‌కు ఇస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారని ఈ సందర్భంగా అన్నారు. అలాగే జిల్లాలో పెద్ద సామాజికవర్గమైన కూన రవికుమార్‌కు మంత్రి పదవి ఇస్తే జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని తరలించవద్దు

రాజాం, జనవరి 20 ప్రభాతవార్త



చాలా ఏళ్లుగా రాజాంలో విద్యుత్ రెవెన్యూ కార్యాలయం కొనసాగుతుండేది. సుమారుగా రాజాం నియోజకవర్గంలో రాజాం అర్బన్‌తో సహా నాలుగు మండలాలు సంతకవిటి, వంగర, రేగిడి ఆముదాలవలస, రాజాం రూరల్ ఉన్నాయి. ఈ మండలాలకు సంబంధించి విద్యుత్ బిల్లులను రాజాం విద్యుత్ కార్యాలయంలో చెల్లింవల్సి వచ్చేది. గతంలో రాజాం నియోజకవర్గం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కొనసాగేది. గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల విభజనతో రాజాం నియోజకవర్గం మాత్రం విజయనగరం జిల్లాలో విలీనం చేయబడింది. సుమారుగా రాజాంలో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయం 4 కోట్లు రూపాయలతో లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ విధంగా కొనసాగిస్తున్న కార్యాలయాన్ని ఒక్కసారిగా విజయనగరానికి తరలించడంతో స్థానికులకు వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని అవుతుందంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో కొవ్వూరు నియోజకవర్గంలో ఇందుకూరుపేటలో ఇలాంటి ఇబ్బంది కలిగితే వెంటనే స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి జోక్యంతో ఈ సమస్య పరిష్కారం కావచ్చింది. అలాగే రాజాం విద్యుత్ రెవెన్యూ కార్యాలయం వేరే చోటుకు తరలించకుండా ఇక్కడే కొనసాగించాలని స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రాజాం విద్యుత్ రెవెన్యూ కార్యాలయం కొనసాగించకపోతే స్థానిక కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానికులు తెగేసి చెబుతున్నారు.

# లక్ష్మీపురంలో ప్రత్యేక పశువైద్యశిబిరం

సంతబొమ్మాళి, జనవరి 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ప్రత్యేక ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు ఆరోగ్యం, గర్భకోశ వ్యాధి చికిత్సలు కార్యక్రమంలో భాగంగా 42 పశువులకు చూడు పరీక్షలు, 55 లేక దూడలకు నత్తల నివారణ మందులు, 18 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు అందించామని సంతబొమ్మాళి పశువైద్యాధికారి కె.అప్పలసూరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో టెక్కలి డివిజన్ పశుసంవర్ధక శాఖ సహాయక సంచాలకులు వి.విజయరాజు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ సత్యప్రకాష్, టెక్కలి అసిస్టెంట్ డైరెక్టర్ జి.రఘునాథ్ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డి అప్పన్న, కర్రి విష్ణుమూర్తి, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మిఅప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు అల్లు రమేష్, కోటబొమ్మాళి మండలం పశువైద్యాధికారి లకినేని కిరణ్‌కుమార్, సంతబొమ్మాళి మండలం పారా వెటర్నరీ సిబ్బంది, పశుసహాయకులు, అటెండర్స్ గోపాలమిత్రులు పాల్గొన్నారు.

# బాలకృష్ణాపురంలో భూవివాదం

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త



మండలం బాలకృష్ణాపురం గ్రామంలో భూవివాదం నెలకొంది. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి గ్రామానికి చెందిన ఓ మహిళ పేరుతో లేని భూమిని ఉన్నట్టుగా రికార్డులు తారుమారు చేసి అమ్మకానికి పాల్పడుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామస్తులంతా తహాశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా అక్కడే ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై శ్రీనివాసరావు బైండోవర్ కేసులు నమోదు చేసి సివిల్ తగాదా కావడంతో రెవెన్యూ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారని ఎస్సై చెప్పారు. ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి వేశారు.

శ్రీకాకుళం వార్త



# ఆసుపత్రి సేవలపై ఎమ్మెల్సీ రామారావు ఆరా

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఎమ్మెల్సీ నర్తు రామారావు అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆసుపత్రిని సందర్శించారు. సూపరింటెండెంట్ డాక్టర్ దేవేంద్రరెడ్డితో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. మరో ఇద్దరు వైద్యులు పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. కంటి చూపు కేంద్రం టెండర్ దశలో ఉందని చెప్పారు. రాత్రి వేళల్లో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం ముందు రోజు జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారు. సంఘటనా స్థలాన్ని కూడా పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, పిలక విజయభాస్కర్‌రెడ్డి, సుగ్గ ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్,ప్రత్తి అన్వేష్, చల్ల దేవరాజు, సాలిన గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# 200 ఒరిస్సా నాటుసారా ప్యాకెట్లుతో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, జనవరి 20 ప్రభాతవార్త



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 200 ఒరిస్సా నాటుసారా ప్యాకెట్లు తరలిస్తున్న హదియా మోహన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. అతనిపైకేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

# సీపీఎం సీనియర్ మరణం ఉద్యమానికి తీరని లోటు



కొత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త

సీపీఎం సీనియర్ నేత, సీఐటీయు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు విజికె మూర్తి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ అన్నారు. సోమవారం కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా సీపీఎం సీనియర్ నేత విజికెమూర్తి (74) గురువారం మృతి చెందారు. ఈ నెల 15న తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో శ్రీకాకుళం నగరంలోని స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ గురువారం మరణించారు. భార్య ప్రసూనాంబ 1993లో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. సీపీఎం పార్టీ, ప్రజాసంఘాల్లో అనేక బాధ్యతలను నిర్వర్తించారు. 1972లో ఆయన ఎల్‌ఐసీలో ఉద్యోగిగా చేరారు. 1992లో సీఐటీయు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షునిగా పని చేశారు. 1991లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. జ్యూట్, శాంపిస్టన్ కార్మికుల సుదీర్ఘ పోరాటంలో కీలకపాత్ర వహించారు. ఆయన మరణించే నాటికి గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. విజికె మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటుగా అభివర్ణించారు. అలాగే విజికేమూర్తి మృతి ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని తెలుపుతూ ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం విజికె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, సింహాచలం, కృష్ణ, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.



**జలుమూరు మండలంలోని చల్లవానిపేటలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలు ఎల్‌సిడిసి సర్వేను సోమవారం చేశారు. చల్లవానిపేట వైద్యాధికారి సిహెచ్ వంశీకృష్ణ ఈ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ చిన్న రాజులు, సిబ్బంది పాల్గొన్నారు. -ప్రభాతవార్త-జలుమూరు**

# పర్యావరణ పరిష్కారాల కోసం ఈవిటారా

గార, జనవరి 20 ప్రభాతవార్త

డీకార్బోనైజేషన్‌కి, అందరి కోసం ప్రయాణించే ఆనందానికి కట్టుబడటం ప్రదర్శిస్తూ మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్) నేడు తమ మొదటి బీఈవీఎస్‌యూవీ ఈవిటారా ఎలక్ట్రిక్ పర్యావరణ పరిష్కారాలతో పాటు భారత్ మొబిలిటి గ్లోబల్ ఎక్స్‌పో 2025ని ప్రారంభించింది. హార్ట్ టెక్ ఈ ప్లాట్‌ఫాంపై నిర్మితమైన ఈవిటారా గొప్ప సామర్థ్యాన్ని అమోఘమైన శ్రేణిని, సాటి లేని సౌకర్యం భద్రతతో అందిస్తుందని మారుతి రిప్రజెంటేటివ్ డైరెక్టర్ తోషి హిరో సుజుకీ చెప్పారు. ప్రీమియం నెక్స ఛానల్‌లో పరిచయం చేయబడటానికి సిద్ధంగా ఉన్న ఈవిటారా నెక్సా కీలకమైన విలువైన వినూత్నత, ఆధునికత మరియు ప్రీమియం కస్టమర్ అనుభవానికి చిహ్నంగా నిలిచిందన్నారు.

# రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రేగిడి, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశు వైద్యాధికారి ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. రోజుకు 2 గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాలలో పశువులకు, దూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం మరియు టీకాలు వేయడం, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు. సోమవారం అంబకండి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

**CHANGE OF SURNAME**

I, **V Bharathi** legally wedded spouse of No-2609378X, Rank-HAV Name: **SREERAMAMURTY VUNGATI**, UNIT :7 Madras C/o 56APO Resident of Village Mendapeta, Post Srikurmam, Gara Mandalam, Srikakulam District, Andhra Pradesh Pin No 532404. Have changed my name from **V BHARATHI** to **BORA BHARATHI** vide affidavit notary dated: 20.01.2025 for all purposes.

**APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
నందిగం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 9490157019, 9441435104

**బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం**

| నెం | రిజిస్ట్రేషన్ నెంబరు | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1. | AP39VD3852 | APE AUTO DX XLS OBD2A | 2023 | 2,40,000/- | 24,000/- |

ఋణగ్రహీత: కోల సత్యనారాయణ, తండ్రి: కోల భీమరావు లేటు, సింగుపురం, నందిగం మండలం-532201

1) వాహనం తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు: 9490157019.
2) ధరావత్తు సొమ్మును NEFT ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నందిగం బ్రాంచ్ అకౌంట్ నెం.95243011215, IFSC Code: APGV0001121 కు చెల్లించవలెను.
3) వేలం జరుగు ప్రదేశం: నందిగం బ్రాంచ్, వేలం తేది: 03.02.2025, మధ్యాహ్నం 12.00 గంటలకు
4) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
5) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో విక్రయించబడును.
6) వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

తేది: 21-01-2025 సం/- బ్రాంచ్ మేనేజర్

# నేడు టీడీపీ జిల్లా సర్వ సభ్య సమావేశం

విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి



ఈనెల 21వ తేదీ మంగళవారం జిల్లా కేంద్రంలో విజయనగరం జిల్లా టీడీపీ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కనున్న మెసానిక్ టెంపుల్‌లో ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని పార్టీ నాయకులంతా ఈ సమావేశానికి హాజరు కావాలని నాగార్జున ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ముఖ్య నేతలతో అదితి భేటీ

విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం నియోజకవర్గంలోని కూటమికి చెందిన ముఖ్య నాయకులతో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 21వ తేదీన జరగనున్న జిల్లా టీడీపీ సర్వ సభ్య సమావేశం గురించి వివరించడంతో పాటు ఈనెల 23వ తేదీన మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించాల్సిన సేవా కార్యక్రమాల గురించి ఆమె నాయకులతో చర్చించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని సూచిస్తూ దీనికి అనుగుణంగా సమన్వయం చేసుకోవాలని కోరారు.

# నేతలను అభినందించిన అదితి

విజయనగరం, జనవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం సభ్యత్వ నమోదులో భాగంగా విజయనగరం నియోజకవర్గానికి చెందిన ఆరుగురు ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. జొన్నవలసకు చెందిన పూసపాటి రాజేష్ వర్మ, విజయనగరానికి చెందిన ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, అవనాపు విజయ్ తదితరులు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వీరిని అభినందించారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

కురుపాం, జనవరి 20 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం పశు రైతులకు అండగా నిలిచేందుకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలో కురుపాం గ్రామంలో ప్రతిష్ఠాత్మక ప్రవేశ పెట్టిన వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణమూర్తి, తెలుగుదేశం నాయకులు కర్రిశ్రీను, రామకృష్ణ, మిన్న, సాయి, విజయ్ పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ ఆశీర్వాదం, అధిక సంఖ్యలో పశు, గొర్రెలు రైతులు, పశు సంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పశు బీమా పథకంతో పాడి రైతులకు రక్షణ

చీపురుపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :



పశుబీమా పథకం ద్వారా రైతుల పాడి పరిశ్రమకు రక్షణ లభిస్తుందని చీపురుపల్లి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శారద అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెల 20 నుంచి 31 వరకు గ్రామాల వారీగా నిర్వహించనున్న పశువైద్య ఆరోగ్య శిబిరాలలో భాగంగా సోమవారం నాడు చీపురుపల్లి మండల గొల్లల ములగాం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోకులం, బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలు, రాయితీలు ఇన్సుట్ సబ్సిడీ, సంచార పశువైద్య ఆరోగ్యశాఖ వాహనాలపైన రైతులకు వివరించారు. జరిగిందన్నారు. గొల్లలములగాం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశంపార్టీ నాయకులు జి.సత్య నారాయణ, పశువైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా ఈ పంట నమోదు

గరివిడి, జనవరి 20 ప్రభాతవార్త



మండలంలో ఈ పంట నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందని మండల వ్యవసాయ అధికారి వి.శైలజ తెలిపారు. రబీ పంటలకు సంబందించి ఈ పంట నమోదు కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది నిమగ్నమయ్యారన్నారు. మొక్కజొన్న, పెసలు, మినుములు, వేరుశెనగ, ఉలవలు తదితర పంటలకు సంబందించి వ్యవసాయ సహాయకులు ఈ పంటలో నమోదు చేపట్టారని ఆమె తెలిపారు. ఈ పంటపై రైతులకు పూర్తి అవగాహన ఉన్నప్పటికీ రైతులు ఈ పంటలో నమోదు చేసుకోలేని రైతులు నమోదు చేసుకోవాలని రైతాంగానికి ఆమె సూచించారు. ఈ పంటలో నమోదైతేనే పంట పరిహారం అందుతుందని ఆమె స్పష్టం చేశారు.

# త్వరితగతిన సిసి రోడ్డు నిర్మాణం

వేపాడ, జనవరి 20 ప్రభాతవార్త



నీలకంఠరాజపురం గ్రామం ఎస్.సి, ఎస్.టి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఎస్.సి, ఎస్.టి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్టు మాజీ ఎంపిటిసి, స్థానిక దేశం నేత వేచలపు జగ్గిబాబు తెలిపారు. ఈ మేరకు పనులు ప్రారంభమై చక చకా సాగిపోతుండటంతో రహదారి సౌకర్యం కలిగిందని ఎస్.సి, ఎస్.టి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సోంపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం

రామభద్రపురం, జనవరి 20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ హిరణ్య తెలిపారు. ఈ ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా నట్టల నివారణ , వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాలతో పాటు పశువుల రోగాల నివారణపై పశు పోషకకులకు అవగాహన కల్పించడం వంటివి ఉంటాయని తెలిపారు. సమగ్ర బహూర్థక పశుగ్రాసం పెంపకం, పశు బీమా పథకం, లింగ నిర్ధారణ పరీఓలు, పశు సంపద అభివృద్ధికి ఔత్సాహిక రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఔత్సాహికులు, పశు పోషకకులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలు శ్రద్ధగా వింటున్న మంత్రి సంధ్యారాణి

సాలూరు, జనవరి 20 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కరించటమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని మంత్రి సంద్యారాణి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం పట్టణ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో మంత్రి స్వయంగా ప్రజా పరిష్కార వేదిక నిర్వహించారు. అందులో భాగంగా గత ప్రభుత్వంలో ప్రజల ఏ సమస్యలు పరిష్కరించకపోవడంతో వారి సమస్యలు ప్రజా పరిష్కార వేదికలో వెళుతున్నాయని మంత్రి తెలిపారు. అంతేకాకుండా అర్జీలు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పెన్షన్ల మంజూరు ఇళ్ల స్థలాల కేటాయంపులు, భూమి సమస్యలు తదితర అంశాలు ప్రజలు సమర్పించారు. వీటిలో కొందరు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవ్వడంతో అర్జీదారులు ఆనందంతో సంద్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిగిలిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత శాఖాధికారులకు మంత్రి ఆదేశించారు. జిల్లా అధికారులు అన్ని శాఖలకు సంబందించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బొబ్బిలి డిఎస్పీగా జి.భవ్య బాధ్యతులు స్వీకరణ

## సైబర్‌నేరగాళ్ళుపైప్రజలను అప్రమత్తం చేస్తామం

బొబ్బిలి, జనవరి 20 ప్రభాతవార్త



బొబ్బిలి సబ్‌డివిజనల్ డిఎస్పీగా జి.భవ్య సోమవారం భాధ్యతులు స్వీకరిం చారు. ఇక్కడ పనిచేసిన డిఎస్పీ శ్రీనివాసరావుకు నర్సీపట్నం బదిలీకావడంతో అమె ఇక్కడకు మొదటి ప్రయత్నంలో ఇక్కడ జాయిన్‌అయ్యారు. సైబర్ నేరగాళ్ళుపై విస్తృతస్థాయిలో ప్రజలలోఅవగాహన కల్పించివారి బారినుంచి తప్పించే విధంగా చర్యలుతీసుకొం టామని అన్నారు.మహిళలపట్ల జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేయందుకు చర్యలుతీసుకొంటామని అన్నారు.బాలికలకు ఎటువంటి అబద్రబావంకలుగకుండా గట్టి చర్యలు తీసుకొంటామని అన్నారు.ఈప్రాంత ప్రజలు సున్నిత మనస్థ్వంకలిగినివారుగా తెలుసు కొన్నా మని అన్నారు. బదిలీపై వెళ్ళుచున్న శ్రీనివాసరావు ఆమేకు స్వాగతం పలికారు.అమే కుటుంబ నేపద్యం విలేకర్లకు వివరించారు.అమెఅనంతపురంజిల్లా రాయచోటిప్రాంతానికి చెందినామె సత్యసాయి ట్రస్టులో మొదటిసంవత్సరం నుంచి ఇంటర్‌మీడియట్‌వరకు విద్యాభ్యాసంగా వించారు.అనంతరం ఆనంతపురం జేఎన్‌టియూ కళాశాలో బిటెక్(ఈసిఈ)చేసి రైల్వేలో సెక్షన్ కంట్రోల్‌ఆధికారి, యూనియన్ బ్యాంకుగాలో పిఓగా చేసారు. పోలీస్‌శాఖకు ఎంపికకాబడ్డారు.అమె భర్త కేతిరెడ్డి సాయి సందీప్ ఆటోమెబైల్‌లోలో ఇంజ నీరుగు బెంగులూరులో పనిచేస్తున్నారు.,అమెకుమారుడు శరన్‌తేజ, తండ్రి వెంకటరామిరెడ్డి, టీచర్, తల్లి హెల్త్ డిపార్టుమెంట్, అమె చెల్లెలుప్రవలిక హైకోర్టు న్యావ్యాదిగా పనిచేస్తున్నారు. తమ్ముడు ఎంబిఎస్ పైనల్‌ఆయిర్ చదవుచున్నారు.ఆమేను నగరంలోపలువురు సాదరస్వాగతం పలికారు.

# పంట కాలువల పూడికతీత పనులు

మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త



వెంగళరాయసాగర్ కాలువ పూడికతీత పనులు కోన గ్రామం వద్ద గల 18 ఎల్ కాలువపై సోమవారం జలవనరులశాఖాధి కారులు వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు చైర్మన్ మత్స గోదావరి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ పూడిక తీత పనులవలన కోన గోపాలపురం, తూరుమామిడి రైతులకు రాబోవు ఖరీఫ్ సీజన్‌కు సక్రమంగా సాగునీరు అందుతుందని ఇరిగేషన్‌శాఖ ఏఈ శ్రీనివాసరావు చెప్పడం జరిగింది. ఈ పూడికతీత గంలో ఎప్పుడూ జరగలేదని ఇది చూసి రైతులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూరుమామిడి సర్పంచ్ రెడ్డి కృష్ణంనాయుడు, కోనసీటి వినియోగదారుల టి.సి సభ్యుడు చాకేటి సత్యనారాయణ పాల్గొన్నారు.





# పశువైద్య శిబిరం ప్రారంభం

భోగాపురం, జనవరి 20 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా భోగాపురం మండల రావాడ గ్రామంలో సోమవారం ఆరోగ్య శిబిరాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పశువులపై దృష్టి సారించడం చూస్తున్నామన్నారు. గోకులం షెడ్లు నిర్మాణాలు, ప్రస్తుత ఆరోగ్య శిబిరాలు చేపట్టడం వాటి ద్వారా పశువులకు వాటి నివాసాల వద్దకే సంచార పశు ఆరోగ్య సేవా కేంద్రాల వాహనాలను ప్రారంభించడం గత వైసిపి ప్రభుత్వంలో నిలిపివేసిన పశు బీమా పథకాన్ని ప్రభుత్వం పున: ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ దామోదరరావు, బోగాపురం ఏడి మహాపాత్రో, పోలిపల్లి వి.ఎ.ఎస్ డాక్టర్ వై.కమల కుమార్, సర్పంచ్ అప్పరుభుక్త పైడినాయుడు, టీడీపీ నాయకులు అవనాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యవలసలో దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్న వెల్నెస్

మెరకముడిదాం, జనవరి 20 ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయలు వెచ్చించి సచివాలయ ప్రాంగణంలో ఆర్.బి.కెలు వెల్నెస్ సెంటర్లు, సచివాలయ భవనాలకు మంజూరు చేసింది. చాలావరకు మండలంలో సచివాలయ ప్రాంగణంలో ఉన్న భవనాలు పూర్తయి ప్రారంభోత్సవాలు కూడా జరిగి ఆయా కార్యాలయాల్లో సిబ్బంది కూడా పని చేస్తూ ఉన్నారు. మండలంలో రామయ్యవలసలు మాత్రం ఆర్.బి.కె సెంటర్ పునాదుల్లో ఉంటే, వెల్నెస్ సెంటర్ శ్లాబ్ లెవెల్‌లో ఉంది. దీంతో రామయ్యవలస గ్రామ ప్రజలకు సచివాలయ సేవలు అందక నానా అవస్థలు పడుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి రామయ్యవలస సచివాలయ ప్రాంగణంలో ఉన్న భవనాలను పూర్తి చేయాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



# మూడిళ్లలో చోరీ

చీపురుపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని లెక్చరర్స్ కాలనీలో రెండు ఇళ్లల్లోనూ, కోట దుర్గవీధిలో ఒక ఇంటిలో వరుస దొంగతనాలు జరిగాయి. చీపురుపల్లి ఎ.ఎస్.ఐ ఎల్.దామోదరరావు సమాచారం మేరకు పండుగ శెలవులకు ఇళ్లకు తాళాలు వేసి బయట వారికి క్యాంపులకు వెళ్ళిన లెక్చరర్స్ కాలనీలోని రామకృష్ణారెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు చొరబడ్డారు. ఇంటిలోని ఏమి దొరకపోవడంతో వస్తువులు చిందర వందర చేసి వెళ్ళిపోయారు. అదేవిధంగా కోట్ల దుర్గాదేవి వీధిలో ఆరవింద్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బొత్స శ్రీహరి ఇంట్లో ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించారు. చుట్టుపక్కల వారు అప్రమత్తం కావడంతో దొంగలు పారిపోయినట్లు వివరించారు. ఇదిలా ఉండగ లెక్చరర్స్ కాలనీలోని పెద్ది మహేశ్వరరావు ఇంట్లో ప్రవేశించి ఒక కేజి వెండి, ఏడు గ్రాముల బంగారం చోరికీ గురైనట్లు బాదితులు వివరించారన్నారు. ఈ మేరకు క్లూస్ బృందాన్ని రప్పించి పరిశీలిలన జరిపించి కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి పురుగులకు ప్రాణమయ్యేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకుల్లో భద్రపరచాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. వరుస చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని రాత్రి వేళ గస్తీ మరింత పెంచుతున్నామని ఈ సందర్భంగా ఎ.ఐ వివరించారు.

# వారపు సంతలో సంకల్ప కార్యక్రమం

కురుపాం, జనవరి 20 ప్రభాతవార్త



సంకల్పం కార్యక్రమం భాగంగా చట్టాలపై గిరిజనులకు నీలకంఠరాజపురం పోలీసులు అవగాహన కల్పించారు. సోమవారం నీలకంఠాపురం వారపు సంతలో పలు గిరిసీమల నుంచి వచ్చిన గిరిజనులకు ఎస్.ఐ నీలకంఠం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత ప్రజల రోడ్డు ప్రమాదాలకు గరవుతున్నారని రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనసరిగా ధరించాలని వాహనాలకు సంబందించిన లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైం వంటి నేరాలకు ఎక్కువగా బలి అవుతున్నారని దీని ఎదుర్కొనేందుకు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు పలు అంశాలపై చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లలవలసలో అదుపులోనే డయేరియా

## గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు -ఇంటింటికీ వెళ్లి వ్యాధిగ్రస్తుల గుర్తింపు : డి.ఎం.హెచ్.ఓ. డా.జీవనరాణి

బొండపల్లి, జనవరి 20, ప్రభాతవార్త

బొండపల్లి మండలం బిల్లలవలస గ్రామంలో డయేరియా అదుపులోనే వుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి చెప్పారు. గ్రామ ప్రజల్లో భయాందోళనలు పోగొట్టేందుకు గ్రామంలోనే వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, 24 గంటలూ పనిచేసేలా యీ శిబిరంలో ఇద్దరు వైద్యులు వైద్య సిబ్బందిని నియమించామన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డయేరియా లక్షణాలు వున్న వారిని వైద్య సిబ్బంది గుర్తిస్తున్నారని చెప్పారు. గ్రామంలో రేపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేశామని, గ్రామంలో ప్రతి ఇంటిలో పాట్ క్లోరినేషన్‌తో పాటు తాగునీటి వనరుల క్లోరినేషన్ కూడా చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు సోమవారం బిల్లలవలస గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పలువురు గ్రామస్థులతో మాట్లాడి డయేరియా చికిత్సకు అన్ని చర్యలు చేపట్టామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన ముగ్గురు మాత్రమే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారికి కూడా ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. గ్రామంలో ఈనెల 17వ తేదీ రాత్రి నుంచి కొందరిలో డయేరియా లక్షణాలు కనిపించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారని చెప్పారు. గ్రామంలో ప్రస్తుతం కొత్తగా డయేరియా కేసులు ఏవీ నమోదు కాలేదన్నారు.

## బొండపల్లి మండలం బిల్లలవలసలో డయేరియా కేసులు నమోదు అయిన ఘటనపై

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరా

విజయనగరం, జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి

వెంటనే జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌తో ఫోన్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గ్రామం మొత్తం క్లోరినేషన్ చేయించే విధంగా శ్రద్ధ తీసుకోవాలని, డయేరియా ప్రబలడానికి కారణాలు తెలుసుకుని గ్రామంలో ఇకపై డయేరియా విస్తరించకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# పోలమాంబ జాతర రూటు మ్యాప్ సిద్ధం

మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త



శంబర పోలమాంబ జాతరకు సంబందించిన రూట్‌మ్యాప్‌ను పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ ఆదేశాలు మేరకు జాతరకు సంబందించిన మ్యాప్‌లు సిద్ధం చేయడం జరిగిందని తహశీల్దార్ షేక్ ఇబ్రహీం అన్నారు. జాతరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న 90 సెంట్లు ప్రభుత్వ భూమిని ద్విచక్ర వాహనాలకు కేటాయించామని, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో బస్సుల కోసం కేటాయించమని, సాలూరు నుంచి వచ్చే వాహనదారుల కోసం నాలుగు ఎకరాల 70 సెంట్లు ప్రభుత్వ భూమిని కేటాయించమని ఆయన అన్నారు. జాతర సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే రూట్ మ్యాప్ రెడీ చేశామని ఆయన అన్నారు.

# కోడి పందాలపై పోలీసులు దాడి ..ఏడుగురు అరెస్టు

వేపాడ, జనవరి 20 ప్రభాతవార్త



వేపాడ మండల అరిగిపాలెం గ్రామంలో సోమవారం జరుగుతున్న కోడిపందాల శిబిరంపై వల్లంపూడి పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వయక్తలను అరెస్టు చేసి 10,680 రూపాయలు నగదు, నాలుగు కోడిపుంజులు, ఏడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది వాహనాలను స్వాదీనం చేసుకున్నట్లు వల్లంపూడి ఎస్.ఐ బి.దేవి తెలిపారు.

# కన్నంపేటలో పశువైద్య శిబిరం

మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త



మండలంలోని కన్నంపేటల, పాపయ్యవలస గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బి.సావిత్రి ప్రారంభించారు. పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో మండలంలో సోమవారం నుంచి ఈ నెల 31 వరకు మండలంలో ఉన్న పశువైద్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి షెడ్యూల్ ప్రకారం ఈ శిబిరాలు అన్ని పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్ డాక్టర్ కె.పొలందొర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 200 పశువులకు టీకాలు, 35 దూడలుకి నులిపురుగులు నివారణ మందులు, 42 పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి చికిత్స 50 గొర్రెలు, మేకలకు నులిపురుగులు నివారణ మందులు అందజేయడం జరిగింది.

# పెదకాదలో ఉచిత పశువైద్య శిబిరం

దత్తిరాజేరు, జనవరి 20 ప్రభాతవార్త



మూగజీవులకు వ్యాధుల నివారణ కోసం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పశు వైద్యాధికారి దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం పెదకాదలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజపతినగరం ఏడి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎటువంటి వ్యాధులు ఉన్న శిబిరానికి తీసుకొచ్చి వైద్యులతో చికిత్స చేయించుకోవచ్చున్నారు. పశువులకు నట్టల నివారణ మందులు వేయడం గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా మందులు ఇవ్వడం జరురుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ వైస్ ఎంపిపి పెద్దింటి మోహన్, సామిరెడ్డి ఈశ్వరరావు, కుమార్‌నాయుడు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో బోరుబావి ఏర్పాటు

మక్కువ, జనవరి 20 ప్రభాతవార్త



శంబర గ్రామానికి చెందిన ఎస్.తిరుపతిరావు పోలమాంబ అమ్మవారి వనంగుడి వద్ద యాత్రికుల సౌకర్యార్థం తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. సాగునీటి సౌకరయం ఉన్నప్పటికీ అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్న నేపథ్యంలో తన డబ్బులతో బోరుబావిని ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి పోటీలకు కొట్టక్కి విద్యార్థిని ఎంపిక

రామభద్రపురం, జనవరి 20 ప్రభాతవార్త



జాతీయస్థాయి అండర్ -19 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండంలోని కొట్టక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రంగుల మౌనిక ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బొత్స రత్న కిశోర్ తెలిపారు. మహారాష్ట్రంలోని ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆంధ్రాకు చెందిన 16 మంది జట్టులో విజయనగరం జిల్లా నుంచి ఈ బాలిక ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మౌనికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రావాడ బాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు కాళ్ల సురేష్, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# వెల్నెస్ కేంద్రాలు తనిఖీ

పార్వతీపురం, జనవరి 20 ప్రభాతవార్త



హెల్త్ వెల్నెస్ కేంద్రాఉల, లెప్రసీ సర్వేల తనిఖీలు వైద్యఆరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు సోమవారం ఎం.ఆర్. నగర, చినబొండపల్లి గ్రామాల్లో నిర్వహించారు. కుష్టువ్యాధి లక్షణాలు గురిత ంచడం కోసం సర్వే చేపడుతున్న తీరు, ఏ మేరకు పూర్తి చేశారు వివరాలు పరిశీలించారు. అనుమానిత లక్షణాలో ఎవరైనా గుర్తించారా అని ఆరా తీసి సర్వే పూర్తి చేసిన ఇంటికి మార్కింగ్ విధానాన్ని గమనించారు. ప్రతి ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు అందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలన్నారు. లక్షణాలను త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే అంగనవైక్యం రాకుండా నివారించవచ్చని సూచించారు. కుష్టువ్యాధిని గుర్తించే లక్షణాల కరపత్రాలు ప్రజలకు అందజేసి అవగాహన కల్పించాలన్నారు. అక్కడ స్థానికులతో డాక్టర్ జగన్మోమన్‌రెడ్డి మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. సూపర్‌వైజర్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు సిహెచ్‌డబ్ల్యూలు పాల్గొన్నారు.

# నాటు సారాతో ఓ వ్యక్తి అరెస్టు

గజపతినగరం, జనవరి 20 ప్రభాతవార్త

గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మెంటాడ మండలం వనిజ గ్రామంలో సిఐ జె.జనార్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తి రెండు లీటర్ల నాటు సారాయితో పట్టుబడ్డాడు. సిఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాకా పెంటయ్య అనే వ్యక్తి నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఆయనను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కె.కొండలరావు,పి.నరేంద్రకుమార్, హెచ్‌సిలు బాషా, లోకాభి పాల్గొన్నారు. నాటు సారాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవని సిఐ జనార్ధనరావు హెచ్చరించారు.

# 24న 'హత్య' విడుదల

మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హత్య'. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామ చంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జనవరి 24న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ, మధ' చిత్రానికి చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. కరోనా వల్ల ఆ సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసుకోలేకపోయాను. ప్రశాంత్ వల్ల ఈ హత్య చిత్రం ఈ



స్థాయికి వచ్చింది. పెట్టే ప్రతీ పైసాకి బాధ్యత వహించాలని చాలా జాగ్రత్తగా సినిమాను తీశాం. లాభసాటి ప్రాజెక్టుగా హత్యను మల్చాలని అనుకున్నాను. హత్య షూటింగ్ టైంలో మేం చాలా కష్టాల్ని ఎదుర్కొన్నాం. మధ మూవీని చాలా మందికి చూపించి రిలీజ్ చేయమని అడిగాను. కానీ ఇప్పుడు మాత్రం ఎవ్వరినీ అడగలేదు. మా ట్రైలర్ వచ్చాక డిస్ట్రిబ్యూటర్లే వచ్చి మా సినిమాను అడిగారు. మేం సినిమా చూశాం. మాకు నమ్మకం పెరిగింది. ఈ సినిమా పట్ల నేను చాలా గర్వంగా ఉన్నాను. మా టీం కూడా ఈ సినిమాను చూసి ఫుల్ హ్యాపీగా ఉంది. మేం తప్పులు చేస్తూనే ఫిల్మ్ మేకింగ్‌ను నేర్చుకున్నాం. రవి అద్భుతంగా నటించారు. ఆయన పాత్రకు అందరూ కనెక్ట్ అవుతారు. సుధ పాత్రలో ధన్య అందరినీ ఆకట్టుకుంటుంది. ఎంతో ప్రిపేర్ అయి సెట్స్‌కు వస్తుంది. సలీమ కారెక్టర్‌లో పూజ మెప్పిస్తుంది. నేను ఓ మహిళా దర్శకురాలిగా మరిన్ని ఉమెన్ సెంట్రిక్ కథలు, కారెక్టర్‌లను రాయాలని అనుకుంటున్నాను. మా కెమెరామెన్ అభి సింక్‌లో పని చేస్తాడు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్‌తో నాకు చాలా ఏళ్ల నుంచి పరిచయం ఉంది. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. అనిల్ ఎడిటింగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. ధన్యా బాలకృష్ణ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన విద్యకు థాంక్స్. చిన్నప్పటి నుంచి నాకు విజయశాంతి, మాలాశ్రీలా యాక్షన్ చిత్రాలు చేయాలనిఉండేది. ఇప్పటికి ఆ కల నెరవేరింది. ఈ చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. మా చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా సినిమాను అందరూ చూడండి. నచ్చితే అందరికీ చెప్పండి' అని అన్నారు. పూజా రామచంద్రన్ మాట్లాడుతూ, 'మళ్లీ తెలుగు పరిశ్రమకు రావడం ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు ఎంతో ప్రేమ లభిస్తుంటుంది. స్వామి రారా నుంచి నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన శ్రీవిద్యకు థాంక్స్. ధన్యతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. డీఓపీ అభి, డైరెక్టర్ విద్య ద్వయం అద్భుతంగా పని చేసింది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, 'మా డైరెక్టర్ శ్రీవిద్యకు థాంక్స్. మా సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమాకు నేను ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశాను. నాకు ఆ అవకాశం ఇచ్చిన దర్శకురాలికి థాంక్స్.

# 'సంక్రాంతికి వస్తున్నాం' చేయడం హాపీగా ఉంది..

ప్రతి సంవత్సరం ఒక పండగ వాతావరణంతో మొదలౌతోంది. నా కెరీర్‌లో బీజీయస్ట్ ఇయర్ 2025. ప్రపంచమంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీ లో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు నవరసరాయ డా. నరేష్ విజయ్ కృష్ణ జనవరి 20 ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులతో ముచ్చటించారు.




ప్రతి సంవత్సరం ఒక పండగ వాతా వరణంతో మొదలౌతోంది. గత పదేళ్ళుగా యాక్టర్‌గా మళ్ళీ మెట్టుమెట్టు ఎదుగుతూ వస్తున్నాను. వరుస విజయాలు వస్తున్నాయి. మొన్న బాహుబాలి, నిన్న పుష్ప2, నేడు సంక్రాంతికి వస్తున్నాం..ఇలా ప్రపంచమంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీలో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సంవత్సరం విడుదలైన గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం .. ఇలా అన్నీ తెలుగు సినిమాలు వంద కోట్లు దాటడం మన సక్సెస్. ప్రత్యేకంగా సంక్రాంతి వస్తున్నాం విజయం చాలా సంతోషాన్ని ఇచ్చింది. అనిల్ రావిపూడి నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన డైరెక్షన్‌లో దిల్ రాజు నిర్మాణం లో చేసిన సంక్రాంతి వస్తున్నాం మూడు వందల కోట్లు దాటుతుం దని విన్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. ఇందులో చేసిన చీఫ్ మినిస్టర్ క్యారెక్టర్ ప్రేక్షకులందరినీ ఆకట్టుకోవడం ఆనందంగా వుంది. ఈ ఏడాది బిగ్ సక్సెస్‌తో స్టార్ట్ అయ్యాను. ఈ సక్సెస్ అందరికీ కొనసాగాలని కోరుకుంటున్నాను. నా కెరీర్‌లో బిజీయస్ట్ ఇయర్ 2025. తొమ్మిది సినిమాలు ఏకకాలంలో షూటింగ్‌లో వున్నాయి. అన్నీ అద్భుతమైన సినిమాలు. ఇందులో రెండు లీడ్ రోల్స్ చేస్తున్నాను. గత ఏడాది వచ్చిన వీరంజనేయులు విహారయాత్ర ఓటీటీలో నాకు కొత్త మార్కెట్‌ని తెచ్చి పెట్టింది. శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ హిలేరియస్ ఫిల్మ్ చేస్తున్నాం. అలాగే నారా రోహిత్‌తో సుందర కాండ, ఇంద్రగంటి సారంగ పాణి జాతకం, రవితేజతో ఓ సినిమా చేస్తున్నాను. మారుతి రైటింగ్స్‌లో బ్యూటీ అనే సినిమాలో లీడ్ రోల్ చేస్తున్నాను. చాలా సినిమాలు మీముందుకు రాబోతున్నాయి. ప్రతిపాత్ర విభిన్నంగా వుంటుంది. సీనియర్ డైరెక్టర్స్‌తో పాటు యంగ్ డైరెక్టర్స్ నా కోసం ప్రత్యేకంగా పాత్రలు రాయడం ఆనందంగా వుంది. దాదాపు ఏడు సినిమాలు యువ దర్శకుల దర్శకత్వంలోనే చేస్తున్నాను. సినీ పరిశ్రమలో సక్సెస్ ఫుల్‌గా 52 పూర్తి చేసుకోవడం ఆనందంగా వుంది.

# వరుణ్ తేజ్ 15వ మూవీ అనౌన్స్‌మెంట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టిన రోజును జరుపుకుంటు న్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్ 15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యూమరస్ అండ్ అడ్వెంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ విటి15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది. దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది. పోస్టర్ కొరియన్ టెక్స్‌తో సీక్రెట్‌ని మరింత పెంచుతుంది. ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వెంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యూమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండోకొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది.



ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన కంచె సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక సిబ్బందికి సంబంధించిన వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# 'ప్రేమంటే' గ్రాండ్ లాంచ్

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్లపై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ ప్రేమంటే అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, థ్రిల్‌యూ ప్రాప్తిరస్తు అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభ మైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. సునీల్ నారంగ్, భరత్ నారంగ్, అభిషేక్ నామా, సుధాకర్ రెడ్డి, రామ్ మోహన్ రావు, జనార్దన్ రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీధర్ మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. సునీల్, భరత్ నారంగ్ మార్గ దర్శకత్వంలో జాన్వి నారంగ్ కంటెంట్‌బేస్డ్ సినిమా ప్రపంచంలోకి తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఆమె మొదటి ప్రాజెక్ట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే ఒకఉత్తేజకరమైన ఎంటర్‌టైనర్. ఇండస్ట్రీ పవర్‌హౌస్ రానా దగ్గుబాటి సపోర్ట్ పొందడం ఆమెకు లక్, అతని నిర్మాణ అనుభవం, అసాధారణమైన స్క్రిప్ట్ చాయిస్ ఈ చిత్రానికి గొప్ప వాల్యూని జోడిస్తున్నాయి. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్. నటీనటులు: ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల.



# తమిళ్‌లో 'హాంగ్ కాంగ్ వారియర్స్'

హాంగ్ కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసిన సంచలన చిత్రం హాంగ్ కాంగ్ వారియర్స్. లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హంగ్, రిచీ లీడ్ రోల్స్ నటించిన ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌కి సోయ్ చీయాంగ్ దర్శకత్వం వహించారు. కిన్ యీ ఔ, తైలీ చాన్, లి జున్ రైటర్స్. హాంగ్ కాంగ్‌లో సంచలన విజయం సాధించిన ఈచిత్రం జనవరి 24, 2025నతెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుంది.హాంగ్ కాంగ్ వారియర్స్‌ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్‌లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విఎన్ఆర్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది. లీడ్ యాక్టర్స్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది.



నటీనటులు: లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హంగ్, రిచీ, రైటర్స్: కిన్‌యీ ఔ, తైలీ చాన్, విఎన్ఆర్, దర్శకత్వం: సోయ్ చీయాంగ్ తెలుగు, తమిళ్ రిలీజ్: విఎన్ఆర్ సినిమా పీఆర్వో: వంశీ శేఖర్.





# ఎమోషన్స్ మూవీ 'గాంధీ తాత చెట్టు'

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు పద్మావతి మల్లాదితో జరిపిన ఇంటర్వ్యూ ఇది. **మీ నేపథ్యం?** నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. నేను చదివే స్కూల్‌కు మా అమ్మే ప్రిన్సిపాల్. స్కూల్‌తో పాటు ఇంట్లోనే తన్నులు తినేదాన్ని. పీజీ పూర్తిచేసిన తరువాత చంద్రశేఖర్ యేలేటి దగ్గర రచన విభాగంలో పనిచేశాను. రాధేశ్యామ్‌కు కూడా రచయితగా పనిచేశాను. ఆ సమయంలోనే మహానటి సినిమాకు రైటర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. చూసి చూడగానే సినిమాకు డైలాగ్స్ రాశాను. అమ్ము అనే సినిమాకు కూడా పనిచేశాను. బృంద అనే వెబ్ సీరిస్‌కు రచయితగా వర్క్ చేశాను. **గాంధీ తాత చెట్టు చిత్ర కథ మీలో ఎలా చిగురించింది?** నా స్నేహితుడు చెట్టుకు, మనిషికి లవ్‌స్టోరీ రాస్తే బాగుంటుంది అనడంతో నాకు ఆ ఐడియా బాగా నచ్చింది. నాకు కూడా స్వతహాగా పచ్చదనం, చెట్లు అంటే చాలా ఇష్టం. ఈ లైన్‌కు నేను బాగా కనెక్ట్ అయ్యాను. మొక్కల గురించి తదుపరి తరం వాళ్లకు చెప్పాలనే సంకల్పంతో ఈ కథ రాసుకున్నాను. ఒక అమ్మాయి అహింసవాదంతో ఊరిని, చెట్టును ఎలా కాపాడింది? అనేది కథ ఇది. పూర్తి సందేశంతోపాటు కమర్షియాలిటి ఉన్న సినిమా. తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇది కేవలం అవార్డ్ సినిమా కాదు. అందరికి నచ్చే కమర్షయాలిటీస్, ఎమోషన్స్ ఉన్న సినిమా. **సినిమా చిత్రీకరణ ఎక్కడ చేశారు?** మొదట నా కథ నేపథ్యానికి తగిన వరల్డ్ క్రియేట్ చేద్దామని నిజామాబాద్‌కు వెళ్లాను. నిజామాబాద్ ఫ్రెండ్ ఫామ్‌లో నా కథకు కావాల్సిన చెట్టు దొరికింది. చెరుకు తోట ఉన్న ఊరు రంగంపేట అనే ఊరిలో చిత్రీకరణ కూడా చేశాం. నా కథ 1947లో గాంధీగారు చనిపోయినప్పుడు తాత నాటిన చెట్టుతో ప్రారంభమవుతుంది. **పీరియాడికల్ నేపథ్యం ఎందుకు సెలక్ట్ చేసుకున్నారు?** నేను కథ రాసుకున్నప్పుడే నేను పదవ తరగతి చదువుతున్న టైమ్‌లో కథ నడుస్తున్న నేపథ్యాన్ని ఎంచుకున్నాను. ఈ సినిమా చిత్రీకరణ చాలా నేచురల్‌గా జరిగింది. ఈ చిత్రీకరణ జరుగుతున్న రెండో రోజే తబితా సుకుమార్ సమర్పణలో చేద్దామని ఆమె డిసైడ్ చేసుకున్నారు.




# ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ మృతి

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు విజయ రంగరాజు అలియాస్ రాజ్ కుమార్ కన్నుమూశారు. చెన్నైలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో విజయ రంగ రాజు గుండెపోటుతో మరణించారు. వారం క్రితం హైదరాబాద్‌లో ఒక సినిమా షూటింగ్‌లో విజయ రంగరాజు గాయపడ్డారు. ట్రీట్మెంట్ కోసం ఆయన చెన్నై వెళ్లి అక్కడే హాస్పిటల్‌లో గుండెపోటుతో మరణించారు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు. ఎక్కువగా విలన్, సహాయ పాత్రలు పోషించారు. ఆయన అశోక చక్రవర్తి, స్టేట్ రౌడీ భైరవ ద్వీపం వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. ఐతే, యజ్ఞం సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. యజ్ఞం చిత్రంలో హీరోగా గోపీచంద్ నటించగా విలన్ పాత్రలో విజయ రంగరాజు నటించాడు. తమిళ, మలయాళ చిత్రాల్లో కూడా ఆయన నటించారు. అలాగే, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ లో కూడా ఈయనకు ప్రవేశం ఉంది. మా విజయ రంగరాజు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.



# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ పోస్టర్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమా భారీ ఎత్తున రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లో మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ వస్తోంది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లు, రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సోమ వారం శివుడిగా నటించిన అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. శివుడిగా అక్షయ్ కుమార్ పాత్ర ఎలా ఉండబోతోందో ఈ పోస్టర్‌తో చూపించారు. శివ తాండవం చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌లో కనిపిస్తోంది. ఇలాంటి ఓ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, శివుని ఆశీస్సులతో ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 25న రాబోతోన్నా మంటూ అక్షయ్ కుమార్ తన సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమా కు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



21-1pg10.qxd:21-1pg10.qxd 1/1/02 6:07 AM Page 1



# టీమిండియా ఎంపికలో వార్




## జట్టు సెలెక్షన్‌లో ఆధిపత్య పోరు

### గంభీర్, రోహిత్ మధ్య తారస్థాయికి విభేదాలు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ జట్టును ఇటీవల ప్రకటించింది. అయితే ఈ టీమిండియా ఎంపిక వెనుక పెద్ద వార్ నడిచిన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రధానంగా భారత్ జట్టు ఎంపిక విషయంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ఒకరిపై ఒకరు ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేయడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు తారాస్థాయికి చేరుకున్నాయని క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటన నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య మంచి సమన్వయం లేకపోగా, విబేధాలు మరింత తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పుడు మరోసారి రోహిత్, గంభీర్ మధ్య గొడవ వార్తలు తెరపైకి వస్తున్నాయి. శనివారం ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ కోసం జట్టు భారత జట్టును ప్రకటించారు. అయితే ఇద్దరు ఆటగాళ్లకు సంబంధించి కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ముంబైలో సుదీర్ఘ సమావేశం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన జట్టులో యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమించింది. అయితే, గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడానికి గౌతమ్ గంభీర్ అనుకూలంగా లేడని దీనిపై గుర్రుగా ఉన్నట్లు వెల్లడైంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను వన్డే వైస్ కెప్టెన్‌గా నియమించాలని పట్టు పట్టినట్లు తెలుస్తోంది. కానీ అతనికి కెప్టెన్ రోహిత్, సెలెక్టర్ల సపోర్ట్ దొరకలేదు. రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశం తర్వాత రోహిత్, అగార్కర్ ఎవరికి వారే చివరకు తమకు నచ్చినట్లుగానే వ్యవహరించడం విశేషం. దీనిపై ఇరువురి మధ్య వార్ జరిగిన తదుపరి చివరకు శుభ్‌మాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం జరిగింది. గతేడాది జరిగిన టి20 ప్రపంచ కప్‌లో హార్దిక్ పాండ్యా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రోహిత్ ఈ ఫార్మాట్ నుంచి రిటైర్ అయినప్పుడు, కెప్టెన్సీని హార్దికు అప్పగిస్తారని అనిపించింది. కానీ అది జరగలేదు. ముంబైకి చెందిన సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టి20 కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గంభీర్ కూడా సామ్సన్‌ను జట్టులో ఉంచాలని అనుకుని గట్టి ప్రయత్నం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సంజు సామ్సన్‌ను వికెట్ కీపర్‌గా ఎంపిక చేయాలని ప్రధాన కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు. కానీ రోహిత్, అగార్కర్ ఎంపిక రిషబ్ పంత్ అని, అందుకే సంజును విస్మరించి అతనిని పక్కన పెట్టడం జరిగింది. గత సంవత్సరం సంజు సామ్సన్ ఓపెనర్‌గా ఆడుతూ, భారతదేశం తరపున వరుసగా రెండు సెంచరీలు సాధించడం ద్వారా సంచలనం సృష్టించాడు. తరువాత అతను మాట్లాడుతూ కోచ్ గంభీర్ తనకు చాలా సహాయం చేశాడని, అతనిపై నమ్మకం పెట్టుకున్నారని చెబుతున్నారు. అంతకుముందు, టి20 ప్రపంచ కప్‌లో సామ్సన్ కూడా జట్టులో భాగమయ్యాడు. కానీ అతనికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు.



## వరల్డ్ ఆర్చరీలో సురేఖకు రజతం

**న్యూఢిల్లీ:** నిమ్ ఆర్చరీ టోర్నీలో భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ పతకాల వేట కొనసాగుతోంది. ఇండోర్ ప్రపంచ సిరీస్‌లో భాగంగా ఫ్రాన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సురేఖ రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సురేఖ రెండో స్థానంలో నిలిచింది. హోరా హోరీగా సాగిన ఫైనల్ పోరులో ఆమె ఒక్క పాయింట్ తేడాతో ఓటమిపాలైంది. తుది పోరులో సురేఖ 146-147 తేడాతో కొలంబియాకు చెందిన అలెగ్జాండ్రా ఉస్క్వియానో చేతిలో పోరాడి పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ సురేఖ తడపడింది. 28-30, 29-30తో తొలి రెండు సెట్లలో వెనుకబడింది. మూడో సెట్లో 30-29తో మళ్లీ పుంజుకున్నప్పటికీ మరల నాలుగో సెట్లో 29-30తో నిలవడం దెబ్బతీసింది. చివరి సెట్‌కు ముందు ఓవరాల్‌గా 116-119తో నిలిచిన సురేఖ ఆఖరి సెట్లో 30-28తో రెండు పాయింట్లు ఎక్కువగానే సాధించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఒక్క పాయింట్ తేడాతో ప్రపంచ 14వ ర్యాంకర్ అలెజాండ్రా టైటిల్‌ను సొంతం చేసుకుంది. దీంతో సురేఖ రెండో స్థానంతో సరిపెట్టుకుని రజత పతకాన్ని కైవసం చేసుకుంది.

### మహిళల తొలి వన్డేలో..

## వెస్టిండీస్ సూపర్ విక్టరీ




**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టుతో జరిగిన తొలి వన్డేలో వెస్టిండీస్ సూపర్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో పర్యాటక బంగ్లాదేశ్ జట్టు ఓటమిపాలైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్‌షిప్-2025లో భాగంగా బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో ఇరు జట్లు మూడు వన్డేలు, మూడు టి20లు ఆడనున్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా సెయింట్ కిట్స్‌లో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య వెస్టిండీస్, పర్యాటక బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. విండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టి తమ జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో షర్మిన్ అక్తర్ (42), ముర్షిదా ఖాతూన్ (40), శోభన మోస్తరీ (35), షోమా అక్తర్ (29) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఫర్జానా హక్ (10), కెప్టెన్ నిగర్ సుల్తానా (14), రబెయా ఖాన్ (1), నహిదా అక్తర్ (9), సుల్తానా ఖాతూన్ (2) విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో డియాండ్రా డొట్టిన్ 3 వికెట్లతో చెలరేగగా, ఆలియా అలెన్, హేలీ మాథ్యూస్ తలో 2, అఫీఫ్లెచర్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం బరిలోకిదిగిన వెస్టిండీస్ 31.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ సెంచరీతో (93 బంతుల్లో 104 పరుగులతో నాటౌట్, 16 ఫోర్లు) విండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. క్యియానా జోసఫ్ (79 బంతుల్లో 70 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించింది. మాథ్యూస్, జోసఫ్ తొలి వికెట్‌కు రికార్డు స్థాయిలో 163 పరుగులు జోడించారు. వన్‌డౌన్‌లో వచ్చిన షెర్మైన్ క్యాంప్‌బెల్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. క్వియానా జోసఫ్ వికెట్ రిబేయా ఖాన్‌కు దక్కింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఈ నెల 21వ తేదీన జరగనుంది.





## టాటా స్టీల్ మాస్టర్స్ చెస్‌లో గుకేశ్, అర్జున్ డ్రా

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ గుకేశ్, అర్జున్ రెండో రౌండ్‌లో డ్రా చేసుకున్నాడు. స్లొవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో నెదర్లాండ్స్‌లోని విజ్క్ ఆన్ జీలో జరిగిన పోరులో గుకేశ్ పాయింట్ పంచుకున్నాడు. అలాగే ఇరిగేసి అర్జున్ రెండో రౌండ్‌ను డ్రాగా ముగించాడు. నెదర్లాండ్స్‌కు చెందిన అనీశ్ గిరితో జరిగిన గేమ్‌లో అర్జున్ పాయింట్ సంపాదించాడు. కాగా తొలి రౌండ్‌లో ఇరిగేసి అర్జున్ నిలువరించి అతనిపై పెంటేల హారికృష్ణ గెలిచాడు. ఇక ఆరంభంలో జరిగిన రౌండ్లో నెగ్గిన గుకేశ్ వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో జరిగిన రెండో రౌండ్‌ను డ్రా చేసుకున్నారు.

### మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..

## నైజీరియా సంచలన విజయం




### న్యూజిలాండ్‌పై 2 పరుగుల స్వల్ప తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్ క్రికెట్‌లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్ జట్టును పసికూన నైజీరియా ఓడించింది. మహిళల అండర్ 19 వరల్డ్‌కప్-2025లో భాగంగా సోమవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్ నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా మహిళల జట్టు 13 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 13 ఓవర్లు ఆడి 6 వికెట్లు నష్టానికి 63 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. అయితే చివరి 6 బంతుల్లో కివీస్ విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ బంతి అందుకుంది. ఆఖరి ఓవర్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు చరిత్రాత్మక విజయం అందించింది. కాగా, అండర్ 19 టీ20 వరల్డ్‌కప్ హిస్టరీలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం.

# వాణిజ్యం

## భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి

**న్యూఢిల్లీ, జనవరి 20:** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించిన ఒక సర్వే భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వివరాలను వెల్లడించింది. సర్వే నివేదిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక వాతావరణం ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా ఉందని 75% కంపెనీలు భావిస్తున్నాయి. భౌగోళిక- రాజకీయ అనిశ్చితులు, అంతరాయం కలిగించిన సరఫరాల ద్వారా ఎదురయ్యే సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశంలో పెట్టుబడుల పట్ల ఈ సానుకూల సెంటిమెంట్ అలాగే ఉంది. సర్వేలో పాల్గొన్న 70శాతం కంపెనీలు 2026లో పెట్టుబడులు పెట్టనున్నాయని, అందుకే రాబోయే కొద్ది త్రైమాసికాల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు, ఉపాధి, వేతన ధోరణులలో వృద్ధిని అంచనా వేయడానికి సిఐఐ పరిశ్రమ సర్వేను ప్రారంభించింది.



ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన కూడా ఇటీవలి విధాన చర్చలలో కేంద్రంగా ఉంది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని దాదాపు 97శాతం సంస్థలు భావిస్తున్నాయని సర్వే ప్రాథమిక ఫలితాలు చూపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న 79శాతం కంపెనీలు గత మూడేళ్లలో తమ శ్రామిక శక్తిని పెంచుకున్నట్లు తెలిపాయి. 2025-25 ఆర్థిక సంవత్సరంలో ఆశించిన ఉపాధివృద్ధికి సంబంధించిన ప్రశ్నపై, దాదాపు 97శాతం కంపెనీలు ఉపాధిని పెంచుతాయని భావిస్తున్నట్లు సూచించాయి. 42 నుంచి 46శాతం సంస్థలు ఉపాధిలో 10నుంచి 20శాతం పెరుగుదలను సూచించాయి. 31శాతం నుంచి 36శాతం మంది ఉద్యోగాలు 10శాతం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సిఐఐ యొక్క సర్వే నివేదిక ప్రకారం వచ్చేయేడాది తయారీ, సేవా రంగాలలో ప్రత్యక్ష ఉపాధి వృద్ధి 15 నుంచి 22శాతం ఉండవచ్చు. అయితే పరోక్ష ఉపాధి వృద్ధి 14శాతంఉండవచ్చు. సీనియర్ మేనేజ్‌మెంట్ పోస్టుల భర్తీలో సవాళ్లను కూడా సర్వే వెల్లడించింది. సీనియర్ మేనేజ్‌మెంట్ స్థానాలనుభర్తీ చేయడానికి ఒకటి నుంచి 6 నెలల మధ్య సమయం పడుతుందని సర్వే చేసిన చాలాసంస్థలు నివేదించాయి. రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులకు ఖాళీలను భర్తీ చేయడానికి తక్కువ సమయం అవసరం.

## అదానీ కేసులో వాదనలకు న్యాయ సంస్థలు రెడీ

**ముంబై, జనవరి 20:** అదానీగ్రూప్ ఇటీవల అమెరికాలో తనపై వచ్చిన ఆరోపణలను న్యాయబద్ధంగా ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. ఈమేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ కమిషన్, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ దాఖలు చేసిన సివిల్, క్రిమినల్ కేసులను నిర్వహించడానికి కిర్క్‌లాండ్ అండ్ ఎల్లిస్, క్విన్ ఇమ్మాన్యుయేల్ ఉర్కహార్ట్ అండ్ సుల్లివాన్ ఎల్ఎల్‌పి అనే న్యాయసంస్థలను అదానీగ్రూప్ నియమించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 250 మిలియన్ డాలర్లకుపైగా లంచాలు చెల్లించిందన్న ఆరోపణలున్నాయి. దాంతో అమెరికాలోని పెట్టుబడిదారులు కూడా ఎజిఆర్ఎల్‌లో ఇన్వెస్ట్ చేయడంతో కంపెనీపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి అమెరికాలోని ఎస్ఇసి, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ప్రాథమిక దర్యాప్తు జరిపి సివిల్, క్రిమినల్ కేసులు పెట్టింది. వాటిని ఎదుర్కొనేందుకు అదానీ గ్రూప్ తాజాగా రెండు సంస్థలను నియమించింది. ఇవి కంపెనీపై వచ్చిన ఆరోపణలపై న్యాయబద్ధంగా అక్కడి కోర్టుల్లో సమాధానం చెప్పనున్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇసిఐ) నుంచి కాంట్రాక్టులు పొందడానికి ఎజిఇఎల్‌కు అనైతికంగా సాయపడడానికి భారత అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, ఇతర ఎగ్జిక్యూటివ్‌లపై 2024 నవంబరు 21న అమెరికా అధికారులు అభియోగాలు మోపారు. ఈ ఆరోపణలు ఉన్నప్పటికీ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వినీత్ ఎస్ జైన్‌లపై యుఎస్ ఫారిన్ కరప్షన్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘనలకు సంబంధించి అభియోగాలు మోపలేదని ఎజిఇఎల్ నొక్కి చెప్పింది. షికాగోలో ప్రధాన కార్యాలయం ఉన్న కిర్క్‌లాండ్‌అండ్‌ఎల్లిస్ అధికంగా వాణిజ్య వివాదాలు, మేధో సంపత్తి వ్యాజ్యాలు, వైట్-కాలర్ కేసుల్లో ప్రత్యేకత కలిగి ఉంది.




## లంచం ఆరోపణలపై మోతీలాల్ ఓస్వాల్ స్పందన

**ముంబై, జనవరి 20:** మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కల్యాణ్ జ్యుయెలర్స్‌లో పెట్టుబడులకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా లంచం ఆరోపణలు ఎదుర్కొంటుంది. వీటిపై కంపెనీ స్పందించింది. ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఇవి నిరాధారమైనవని, దురుద్దేశపూరితమైనవని, పరువు నష్టం కలిగించేవిగా పేర్కొంది. కల్యాణ్ జ్యుయెలర్స్‌లో గణనీయమైన పెట్టుబడులు పెట్టడానికి ఎంఒఎఎంసి అధికారులు లంచం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పుకార్లు కల్యాణ్ జ్యుయెలర్స్ షేరు గణనీయంగా పతనం కావడానికి కారణమైంది. ఇది గత రెండు వారాల్లో సుమారు 37శాతం క్షీణించింది. ఈ తరుణంలో కంపెనీ స్పందించింది. ఈ ఆరోపణలను ఖండిస్తూ మోతీలాల్‌ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. స్వార్థ ప్రయోజనాలున్న వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పింది. ఇటీవల వచ్చిన లంచం ఆరోపణలు కూడా ఇందులో భాగమేనని స్పష్టం చేసింది. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. సమగ్రతకు, అత్యున్నత ప్రమాణాలు నిర్వహించడానికి కంపెనీ నిబద్ధతతో ఉంటుందని పేర్కొంది. ఈ నిరాధార ఆరోపణల వల్ల దశాబ్దాలుగా సంస్థ, నాయకత్వం నిర్మించుకున్న మంచి పేరును చెడగొట్టడానికి స్వార్థ ప్రయోజనాలు ఉన్న వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తెలిపింది. విశ్వసనీయ, అధికారికంగా ధ్రువీకరించిన సమాచార వనరులపైనే ఆధారపడాలని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాటాదారులందరినీ కోరింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో బెంచ్‌మార్క్ సూచీలు రాణించాయి. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్ల మేర సెన్సెక్స్ లాభపడగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 76,978.53 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,584.84- 77,318.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 545.11 పాయింట్ల లాభంతో 77,073.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.55 పాయింట్ల లాభంతో 23,344.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం లో రూపాయి విలువ రూ.86.55 వద్ద నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జొమాటో, అదానీ పోర్ట్స్, టిసిఎస్, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 80 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2760 డాలర్ల వద్ద కొనసాగింది.



## లక్ష్మీ డెంటల్ 23% ప్రీమియంతో లిస్టింగ్

**ముంబై, జనవరి 20:** సోమవారం లక్ష్మీ డెంటల్ లిమిటెడ్ ఐపిఒ షేర్ మార్కెట్‌లో మంచి ఎంట్రీ ఇచ్చింది. 27 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన తర్వాత లక్ష్మీ డెంటల్ దాని ఐపిఒ ధర రూ. 428 మించి 33 శాతం పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లక్ష్మీ డెంటల్ షేర్లు దాదాపు 27 శాతం ప్రీమియంతో ఒక్కో షేరుకు రూ.542 చొప్పున ట్రేడవుతున్నాయి. బిఎస్ఇలో ఈ స్టాక్ ఐపిఒ ధర కంటే 23.36 శాతం పెరుగుదలను సూచిస్తూ రూ.528 వద్ద ప్రారంభమైంది. లక్ష్మి డెంటల్ షేర్లు లిస్టింగ్ అయిన గంటలో మరో 6 శాతం లాభపడ్డాయి. షేర్లు ఒక్కో షేరుకు రూ. 428 ఐపీఓ ధర నుంచి 32.64 శాతం పెరిగి రూ.567.70 వద్ద ట్రేడవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆ సమయంలో షేరు గరిష్ఠంగా రూ.584ను తాకింది. పబ్లిక్ ఆఫర్ కోసం బిడ్ వేయడానికి పెట్టుబడి దారులు మొగ్గు చూపడంతో లక్ష్మీ డెంటల్ ఐపిఒ 3రోజుల వేలం ప్రక్రియ ద్వారా బలమైన సబ్‌స్క్రిప్షన్ చూసింది. ఈ ఐపీఓకు మొత్తంగా 114 బిడ్లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు మంచి ఆసక్తిని కనబరిచారు ఇంకా వీరికి కేటాయించిన షేర్ల కంటే 75 రెట్లు ఎక్కువ బిడ్ వేశారు. సంస్థాగత పార్టిసిపెంట్లలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ వారి వాటా కంటే 110 రెట్లు ఎక్కువ ధరకు బిడ్ చేశారు. అధిక నికర విలువ కలిగిన నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ రెండు గ్రూపులను అధిగమించారు, వీరికి కేటాయించిన షేర్ల కంటే దాదాపు 148 రెట్లు బిడ్ వేశారు. గ్రే మార్కెట్‌లో అద్భుతమైన స్పందన ఈ ఐపిఒ పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన పొందింది. అలాగే 114.42 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. లిస్టింగ్ ముందు ఈఐపిఒ గ్రే మార్కెట్‌లో ట్రెండ్ అయ్యింది. అయితే లిస్టింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఆదివారం దాని గ్రే మార్కెట్ ప్రీమియం రూ.145. అంటే, గ్రే మార్కెట్ ప్రకారం 33.88శాతం ప్రీమియంతో రూ.573 వద్ద లిస్ట్ చేసి ఉండవచ్చు. అయితే, లిస్టింగ్ జిఎంపి కంటే కొంచెం తక్కువ ప్రీమియంతో జరిగింది. కంపెనీ లోన్స్ తిరిగి చెల్లించడానికి ఐపిఒ నుండి వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని ఉప యోగిస్తుంది. కొత్త మెషినరీ కొనుగోలుకు కూడా కంపెనీ కొంత మొత్తాన్ని వెచ్చిస్తుంది. అంతేకాకుండా, కంపెనీ దాని అనుబంధ కంపెనీలో కూడా పెట్టుబడి పెట్టనుంది. మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించబడుతుంది.




## 'నో సిగ్నల్' ప్రసక్తే లేదు..

**ముంబై, జనవరి 20:** దేశంలో మొబైల్ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సిగ్నల్ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల ఏదో ఒక నెట్‌వర్క్ సిగ్నల్ మాత్రమే వస్తుంది. వేరే నెట్‌వర్క్ సిమ్‌కార్డు వాడితే ఆ ఫోన్ మూగబోయినట్లే. ఒకపై మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ సిమ్ కార్డులు వినియోగదారులు డిజిటల్ భారత్ నిధి కింద ఏర్పాటైన టవర్ల ద్వారా 4జి సేవలను పొందొచ్చు. దేశంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు టెలికం సేవలు అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ భారత్ నిధి కార్యక్రమాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇంతకుముందు యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్‌గా దీన్ని వ్యవహరించేవారు. దీన్నే డిజిటల్ భారత్ నిధిగా మార్పు చేశారు. ఇలా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు, ఆయా టెలికం సర్వీసు ప్రొవైడరుకు చెందిన వినియోగదారులకే సేవలించేవి. ఈ నేపథ్యంలో టెలికం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా ప్రారంభించారు. డిబిఎన్ నిధులతో ఏర్పాటైన మౌలిక సదుపాయాలను పంచుకోవడానికి బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల వేర్వేరు నెట్‌వర్క్‌కు వేర్వేరు టవర్ల అవసరం లేకుండా, ఒకే టవర్ ద్వారా ఆయా టెలికం సంస్థల వినియోగదారులు 4జి సేవలను పొందొచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు దాదాపు 27 వేల టవర్లు ఉన్నాయని, 35,400 మారుమూల గ్రామాలు దీనివల్ల లబ్ధి పొందనున్నాయని చెప్పారు. కేవలం డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్ల వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.